ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 25, పేజీలు : 10+4 వెల : 6.50

అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం, ఇద్దరు మృతి 2లో

స్థానిక కోటాలో ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం

## ఇక 'కట్'లు లేని విద్యుత్

### రాష్ట్రవ్యాప్తంగా 100 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం

తాజాగా 1.06లక్షల వ్యవసాయ కనెక్షన్లు

2.18లక్షల పైగా పేదల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు

సమీక్షలో ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ,ఫిబ్రవరి24.ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో కరెంటు కోతలు లేకుండా ముందస్తు కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్తు డిమాండ్‌ను అనుసరించి ఎండకాలంలో వినియోగదారులకు ప్రయోజనం కల్పించే దిశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మాణం పూర్తవు తున్నట్లు తెలిపారు. మార్చినెలాఖరు నాటికి ఇవి వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికి కొత్తగా రైతులకు వ్యవసాయానికి విద్యుత్తు అవసరాలకోసం 1.06లక్షల కనెక్షన్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి అధికారులందించిన వివరాల మేరకు అందించామన్నారు. మార్చినెలాఖరు నాటికి మరో 20వేల వ్యవసాయవిద్యుత్తు కనెక్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు రంగంపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. వేసవిలో విద్యుత్తు డిమాండ్, రైతులకు విద్యుత్తు కనెక్షన్లు, నాణ్యమైన విద్యుత్తు అందించడం తదితరంశాలపై ఈ సమావేశంలో సీఎం జగన్ క్షుణంగా సమీక్షించారు. ఫిబ్రవరి(ఈనెల) రెండవవారం నుంచే విద్యుత్తు డిమాండ్ పెరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. మార్చి, ఏప్రిల్ నెలలో సగటున రోజుకు 240 మిలియన్ యూనిట్లు, ఏప్రిల్‌లో 250 మిలియన్ యూనిట్లు ఉంటుందని అంచనా వేసామన్నారు. ఇప్పటికే పవర్ ఎక్స్‌చెంజ్‌లో ముందస్తుగా విద్యుత్తును బుక్ చేసుకున్నామని అధికారులకు సీఎం జగన్‌కు వివరించగా ఇది మంచి నిర్ణమని ఆయన అన్నారు. అయితే ఇందుకు అనుగుణంగా కార్యాచరణ విఫలంకాకూడదని సీఎం ≫2

## కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం



శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేసారు. రాజ్‌భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. రాజ్యాంగబద్దంగా లభించిన విధుల నిర్వహణను అంకితభావంతో నిర్వహిస్తామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసిన వెంటనే ఆయనకు సీఎం జగన్ పుష్పగుచ్ఛాన్ని అందించి, అభినందించారు. గవర్నర్ ఆయనకు ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వరుసగా పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. అంతకు ముందు కార్యక్రమ ఆరంభంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియామకాన్ని వెల్లడిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చదివి ఆయనతో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారని వెల్లడించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రమంత్రులందరిని సీఎం జగన్ వరుసగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పరిచయం చేయించారు. తరువాత వారందరితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ గ్రూప్‌ఫోటో దిగారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర డిగ్నిటరీస్‌తోజరిగిన హైటీలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్ తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్షనేత చంద్రబాబు, శాస నమండలి ఛైర్మన్ మోషేన్ రాజు తదితరులు హాజరయ్యారు. గతంలో సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అయోధ్య, త్రిపుల్ తలాక్ తీర్పుల్లో కీలకంగా ≫2

## విద్యుత్ ఉద్యోగుల పిఆర్సీపై ఇన్‌హౌస్ కమిటీ

గత ఏప్రిల్ నుంచి అమలుకు మంత్రి పెద్దిరెడ్డి హామీ



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు సిబ్బందికి వేతన సవరణ కమిషన్(పీ ఆర్సీ) ఇన్‌హౌస్ కమిటీ ఏర్పాటు చేయడానికి ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంగీకరించారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యకార్యచరణ సమితి(జెఏసీ) నాయకులు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. విద్యుత్తు ఉద్యోగుల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. రెండు ప్రధాన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని కోరామన్నారు. పీఆర్సీ అధ్యయనానికి గతంలో ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వంఏర్పాటు చేసింది. జీతాల పెంపు 45శాతం ఉండాలని విద్యుత్తు జేఏసీ తరపున కమిటీకి వినతి పత్రాన్నిచ్చినట్లు జెఏసీ నాయకులు వివరిం చారు. 2018 పీఆర్సీలో జీతాల పెంపు 25శాతంగా ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి పీఆర్సీ వర్తింపచేస్తామని మంత్రి తమకు హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వివరించారు. కాంట్రాక్టు వర్కర్లు రెగ్యులరైజేషన్ ≫2



శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

## వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

కుట్ర బట్టబయలు చేసిన సిబిఐ: ఏలూరులో మాజీ సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త-ఏలూరు:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యను సిబిఐ బట్టబయలు చేసి వైకాపా కుట్రలకు పుల్‌స్టాప్ పెట్టిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించడానికి ఏలూరులో సమావేశం నాంది పలుకుతుందని చెప్పారు. శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళ ప్రాంతం పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన జోన్-2 సమీక్షా సమావేశానికి చంద్రబాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ≫2

## అందరూ పోలీసు బాధితులే!

అధికారంలోకి వస్తే ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు: లోకేష్



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి పాలనలో ఆటోడ్రైవర్లు, పోలీసులు కూడా బాధితులేనని, వారికి ఇవ్వాల్సిన సరెండర్‌లీవులు, మెడికల్ బిల్లులు ఇవ్వడంలేదని తెలుగుదేశంపార్టీ యువ నేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఎద్దేవాచేశారు. ఆటోడ్రైవర్లకు సొంత ఆటోలులేవని వాహనమిత్ర ఇవ్వడం లేదని, ఇదో రకం మోసమని విరుచుకుపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు జగన్‌పాలనలో అత్యధికమని, దీంతో ఆటోడ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని, చాలీచాలనివాటికి చలాన్ల పేరుతో ట్రాఫిక్‌పోలీసులు ఆటోడ్రైవర్లను వేధిస్తున్నారని లోకేష్ విమర్శించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోపే ఆటో డ్రైవర్ల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీ ≫2





శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని శారదాశక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

≫ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, ఆస్థి అన్నారు. గత 40 ఏళ్ళుగా టిడిపి పార్టీ జెండా మోసి పార్టీని గెలిపించింది కార్యకర్తలు మాత్రమేనని చెప్పారు. కార్యకర్తలు అనుకుంటే పార్టీ గెలుస్తుందని ఆ శక్తి మీకు మాత్రమే వుందన్నారు. అయితే కొన్ని కారణాల వల్ల తాను దృష్టి పెట్టకపోతున్న సమయంలో, కార్యకర్తలు శ్రద్ధ పెట్టలేకపోతున్న సమయంలో పార్టీ ఓడిపోతుందని, లేదంటే టిడిపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. సిఎం వైఎస్. జగన్మోహనరెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని చెప్పారని అయితే అది హత్యేనని సిబిఐ నిజాలు వెలుగులోకి తీసుకువస్తుందని విమర్శించారు. అయితే సిబిఐ దర్యాప్తులో గూగుల్ టేక్ ఔట్‌లో వివేకా హత్య జరిగిన ఆ రాత్రి అవినాష్ రెడ్డి ఇంట్లో ఎవరెవరు వున్నారో గుర్తించిందని చెప్పారు. వివేకాను హత్యచేసి 2 లీటర్ల రక్తం ఎక్కడపడితే అక్కడ పడి వున్నాగాని గుండెపోటు వల్ల రక్తంకక్కుకుని మృతి చెందారని వివేకా హత్యను గుండెపోటుగా మార్చారని విమర్శించారు. వివేకా మృతితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా సిఎం జగన్ సానుభూతి సంపాదించారని విమర్శించారు. తండ్రి వివేక మృతిని జీర్ణించుకోలేని కుమార్తె సునిత ఎట్టి పరిస్థితుల్లో పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టడంతో పాటు తన తండ్రి మృతిపై విచారణ జరగాలని పట్టుబట్టి సుప్రీంకోర్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సిబిఐ విచారణ జరిగేందుకు కృషిచేసిన కారణంగా వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. ఒక ప్రక్క వివేకా హత్యపై సిబిఐ విచారణ జరుగుతుంటే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సిబిఐ విచారణ తప్పని చెబుతున్నారని విమర్శించారు. గూగుల్ టేక్‌ఔట్‌లో వివేకా హత్యకు ముందు అందరూ కలవడం, ఎవరెవరు ఎప్పుడు కలిశారు, అవినాష్ రెడ్డిఇంట్లో సమావేశం కావడం, ఫోన్ నెంబర్లు వచ్చాయని, హత్య అనంతరం లోటస్‌పాండ్‌కు ఫోన్ చేయడం అంతా సిబిఐ దర్యాప్తులో తేటతెల్లం అయ్యిందన్నారు. వివేకా హత్యకు రూ.40 కోట్లు సుపారి ఇచ్చారని ఆరోపించారు. షర్మిళకు ఎంపి ఇవ్వమని చెప్పినందుకే వివేక హత్యకు కుట్ర చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా 100శాతం గెలిచేది టిడిపి పార్టీయేనన్నారు. వైకాపా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిగా విఫలమైందని, ఒంగోలులో టిడిపి నిర్వహించిన మహానాడుకు ఎన్ని ఆటంకాలు కలిగించినా విజయవంతమైందన్నారు. ఇటీవల అనపర్తి వెళ్ళకుండా రోడ్డుకు అడ్డుగా వాహనాలు నిలుపుదల చేసి అనేక ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ కార్యకర్తల మనో సంకల్పంతో అనపర్తిలో భారీ సభనిర్వహించామని, ఆ సభ అందరిలో స్ఫూర్తి రగిలిం చిందని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వుండి ముందుకు సాగాలని అందుకోసం తెలుగుదేశం పార్టీని తమ సంపూర్ణ మద్దతు ఇస్తే రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తామన్నారు. టిడిపి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కందుకూరు తొక్కిసలాటను అడ్డం పెట్టుకుని జీఓ 1 తీసుకువచ్చారన్నారు. అదే విధంగా విజయవంతమైన జగ్గంపేట, పెద్దాపురం సభల్లో వచ్చిన స్పందన చూసి అనపర్తి సభను అడ్డుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం కోసం పోరాడే తమపై కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పేదల కోసం అమలు చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడపోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి అవుతుందని, ఇందుకు వైకాపా నేతలే వెన్నుదన్నుగా వుంటున్నారని విమర్శించారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు చిరునామాగా టిడిపి పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కాగా సుమారు 2.30 గంటల పాటు నిర్విరామంగా చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో టిడిపినాయకులు నిమ్మకాయల చినరా జప్ప, అయ్యన్నపాత్రుడు, కెఎస్.జవహర్, నిమ్మల రామానాయుడు, సీతారామలక్ష్మి, గన్ని వీరాంజనేయులు, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, ఘంటా మురళి, కొక్కిరగడ్డ జయరాజు, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:24/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 365462
2nd Prize Rs.7000/- 63971
3rd Prize Rs.3500/-
15900 34986 55231 60013 61801
79459 86181 90613 94493 96708
4th Prize Rs.200/-
1522 2029 2927 4622 5083 5396 6753
7521 8043 8607
5th Prize Rs.100/-
0316 0865 1933 3212 3398 4038 5569
5639 7027 7305
6th Prize Rs.50/-
0279 1624 2868 4353 5361 7489 8940
0347 1646 2907 4392 5499 7552 9012
0596 1715 3133 4396 5507 7571 9103
0630 1753 3181 4540 5513 7634 9234
0713 1765 3214 4566 5899 8089 9258
0716 1804 3246 4751 6056 8156 9370
0908 1993 3386 4800 6557 8241 9606
0982 2078 3552 4837 6646 8334 9681
1041 2133 3561 4900 6774 8498 9835
1127 2294 3715 4930 6925 8548 9998
1280 2357 4030 4960 7055 8628
1292 2395 4288 4981 7062 8638
1349 2399 4324 5028 7169 8842
1442 2476 4325 5121 7209 8898
1474 2747 4333 5172 7485 8939

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 782543
2nd Prize Rs.7000/- 48545
3rd Prize Rs.3500/-
03137 18441 38075 39131 49910
60624 66026 83795 95441 97689
4th Prize Rs.200/-
0241 0476 1052 1449 2356 3962 5835
6788 7759 8718
5th Prize Rs.100/-
1527 1794 2241 2294 3537 3621 5326
5752 6497 9217
6th Prize Rs.50/-
0035 1568 2682 3824 5615 7276 9251
0083 1632 2731 3966 6179 7645 9386
0124 1683 2934 3992 6256 7695 9403
0568 1711 2986 4289 6352 7885 9416
0623 1712 3055 4542 6534 7895 9661
0927 1731 3114 4739 6554 8014 9736
0996 2303 3120 4755 6642 8190 9760
1001 2349 3182 4792 6661 8318 9817
1036 2371 3312 4820 6704 8401 9845
1078 2406 3340 4927 6800 8552 9913
1081 2410 3428 5051 6821 8793
1151 2532 3511 5080 6924 8894
1167 2544 3591 5171 6950 8990
1354 2545 3695 5464 7025 9025
1368 2612 3728 5564 7193 9173

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:24/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 457139
2nd Prize Rs.7000/- 82810
3rd Prize Rs.3500/-
07348 16988 25736 27971 42237
49668 67590 73911 77774 85225
4th Prize Rs.200/-
1847 2531 3036 3449 3743 4541 5932
8943 9142 9826
5th Prize Rs.100/-
0754 1035 1265 1299 4129 4929 5949
7195 8695 8732
6th Prize Rs.50/-
0034 1396 3705 5623 7169 8322 8999
0051 1635 3730 5797 7212 8425 9017
0179 1724 3765 5978 7411 8453 9156
0319 1816 4114 6006 7435 8486 9225
0445 2059 4254 6077 7448 8496 9355
0451 2087 4494 6083 7459 8557 9573
0480 2089 4499 6165 7506 8636 9691
0612 2128 4575 6277 7754 8652 9815
0717 2172 4648 6350 7759 8702 9926
0764 2435 4673 6369 7867 8746 9989
0929 2515 4994 6478 7944 8753
1094 2705 5176 6639 7977 8758
1112 2716 5184 6794 8044 8845
1138 3416 5361 7076 8110 8866
1385 3583 5405 7112 8303 8870

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 236381
2nd Prize Rs.7000/- 56169
3rd Prize Rs.3500/-
17283 29350 39129 56750 59279
80704 82732 85429 88026 93200
4th Prize Rs.200/-
2126 2353 2951 5611 5779 5974 6501
7064 7697 8291
5th Prize Rs.100/-
2358 2409 3784 4055 7286 8094 8881
9820 9905 9927
6th Prize Rs.50/-
0177 1449 2551 5075 6710 7989 9361
0201 1458 2905 5166 6924 8009 9419
0363 1541 3264 5176 7024 8131 9493
0370 1573 3357 5197 7094 8237 9531
0409 1721 3629 5526 7154 8271 9590
0578 1823 3630 5560 7185 8272 9607
0600 1862 4195 5794 7233 8279 9752
0621 2084 4221 5824 7322 8453 9883
0741 2142 4247 5993 7348 8584 9888
0761 2269 4306 6142 7431 8716 9940
0973 2321 4365 6277 7747 8786
0994 2345 4382 6409 7753 8813
1166 2441 4711 6460 7786 8902
1362 2505 4878 6479 7828 8966
1399 2506 4931 6701 7956 8976

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:24/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 419728
2nd Prize Rs.7000/- 00246
3rd Prize Rs.3500/-
02147 22665 28887 40860 45513
69484 70866 73821 80342 86689
4th Prize Rs.200/-
1945 2395 3280 4354 4942 6756 7109
7360 7705 8777
5th Prize Rs.100/-
0277 0507 0812 1656 1698 3411 4683
6197 7744 9834
6th Prize Rs.50/-
0056 1279 3058 5234 6598 7893 8859
0060 1384 3119 5518 6810 7984 9086
0091 1707 3123 5542 6820 8025 9158
0165 1783 3240 5557 6933 8032 9235
0234 1786 3327 5577 6966 8176 9295
0298 1822 3755 5658 6968 8180 9338
0389 1854 4345 5671 6982 8304 9474
0436 2069 4492 5720 7076 8321 9601
0541 2104 4745 5935 7117 8454 9850
0614 2435 5026 6001 7396 8591 9991
0844 2476 5041 6035 7399 8592
0855 2488 5137 6268 7455 8661
1137 2892 5191 6339 7586 8726
1235 2900 5214 6366 7613 8779
1271 3010 5227 6426 7754 8849

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 521374
2nd Prize Rs.7000/- 71384
3rd Prize Rs.3500/-
11214 19567 28773 43188 62925
71297 80350 84813 88494 98021
4th Prize Rs.200/-
0250 0254 2728 2894 2989 4568 4910
5758 6879 7114
5th Prize Rs.100/-
0748 1271 2168 3194 3322 3952 5494
6337 9191 9557
6th Prize Rs.50/-
0120 1646 3530 4487 5432 7398 8988
0225 2031 3537 4521 5658 7678 9002
0332 2038 3712 4563 5775 7873 9022
0439 2045 3756 4582 5977 7973 9260
0477 2355 3933 4650 6084 8063 9280
0491 2533 4030 4750 6321 8092 9477
0572 2540 4064 4757 6545 8104 9670
0725 2586 4213 4786 6551 8246 9715
0830 2654 4250 4822 6734 8368 9830
0837 2698 4271 4832 6836 8479 9948
0860 2801 4296 4853 7244 8524
0873 3046 4358 5088 7317 8530
1079 3059 4387 5205 7353 8591
1235 3107 4391 5283 7363 8963
1236 3330 4416 5343 7387 8986

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:24/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 678607
2nd Prize Rs.7000/- 70110
3rd Prize Rs.3500/-
00512 26243 28199 30145 30914
32621 70563 75953 82621 91931
4th Prize Rs.200/-
1899 2768 2940 3863 4331 6425 6868
8829 8910 9927
5th Prize Rs.100/-
1260 2004 2483 3178 4034 4672 5424
6730 7857 8399
6th Prize Rs.50/-
0101 1596 3242 4526 6004 7562 9373
0112 2003 3381 4558 6047 7701 9523
0243 2060 3506 4660 6094 7756 9544
0549 2151 3786 4723 6311 7949 9581
0666 2271 3844 4764 6826 8057 9686
0718 2368 3856 4783 6893 8078 9718
0805 2387 3917 4943 6897 8390 9738
0944 2571 3993 4970 7025 8448 9787
0957 2598 4024 5103 7039 8781 9817
1069 2670 4063 5365 7105 9112 9848
1073 2819 4263 5466 7239 9219
1108 3063 4405 5478 7245 9286
1131 3076 4496 5590 7466 9289
1405 3135 4521 5812 7492 9311
1407 3230 4524 5867 7499 9365

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 541114
2nd Prize Rs.7000/- 20000
3rd Prize Rs.3500/-
03395 20906 27291 38700 63658
64128 65044 68088 79636 88921
4th Prize Rs.200/-
1492 3006 3498 4801 5072 6365 6667
7490 7718 8742
5th Prize Rs.100/-
0085 0281 0289 0961 2431 2938 5595
5975 6232 6834
6th Prize Rs.50/-
0068 1653 2799 4209 5573 6822 8778
0078 1740 3018 4327 5705 7232 8812
0408 1756 3052 4406 5757 7238 8861
0434 1835 3065 4462 5806 7270 8953
0458 1952 3118 4491 5917 7324 9093
0517 2031 3219 4842 5944 7359 9309
0749 2118 3470 4979 6030 7459 9391
0803 2134 3574 4988 6036 7834 9463
0862 2189 3625 5012 6121 8092 9661
1175 2279 3685 5054 6125 8118 9994
1343 2358 3722 5091 6143 8221
1367 2490 3820 5206 6318 8468
1444 2553 4006 5311 6358 8544
1604 2713 4053 5377 6441 8618
1649 2785 4130 5539 6627 8680

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:24/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 423701
2nd Prize Rs.7000/- 77945
3rd Prize Rs.3500/-
16842 30893 44365 49694 58396
61685 63352 64498 82903 94032
4th Prize Rs.200/-
0041 0940 1389 3011 3126 3772 3850
5563 7946 8211
5th Prize Rs.100/-
0514 1630 1766 2491 2750 2977 3176
5182 5622 5828
6th Prize Rs.50/-
0119 1295 3029 4531 6112 7579 8821
0145 1354 3055 4675 6193 7657 8829
0192 1408 3139 4838 6372 7792 8897
0201 1659 3164 5089 6393 7831 9040
0260 1704 3174 5132 6470 7859 9412
0268 1892 3217 5157 6530 7969 9419
0279 2187 3376 5174 6547 8034 9643
0372 2250 3421 5233 6622 8282 9745
0374 2276 3425 5469 6651 8481 9871
0650 2567 3651 5583 6665 8495 9965
0875 2797 3857 5773 6982 8512
0891 2851 4161 5829 6992 8592
1117 2874 4176 5830 7139 8596
1244 2884 4316 5914 7191 8804
1251 2934 4330 5990 7219 8814

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 147139
2nd Prize Rs.7000/- 67742
3rd Prize Rs.3500/-
00574 01764 23718 73293 74576
74610 79942 85997 93976 99910
4th Prize Rs.200/-
0359 0722 0774 1176 3350 5174 6164
7485 8461 9792
5th Prize Rs.100/-
1663 2728 2870 3434 3603 6063 6694
7702 9158 9466
6th Prize Rs.50/-
0005 1215 3256 4904 6185 7433 8883
0037 1307 3408 4906 6221 7460 8960
0089 1414 3479 4947 6360 7648 9011
0098 1416 3497 5045 6473 7684 9226
0119 1421 3548 5219 6695 7900 9372
0128 1682 3556 5227 6699 8072 9376
0275 2334 4063 5240 6803 8176 9527
0555 2337 4095 5348 6842 8209 9676
0587 2403 4141 5538 6967 8224 9677
0650 2448 4312 5682 6988 8317 9687
0667 2453 4506 5694 7010 8633
0745 2534 4517 5725 7020 8712
0904 2769 4678 5866 7101 8726
1073 2856 4717 5888 7344 8819
1091 3047 4763 6073 7351 8851

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:24/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 913720
2nd Prize Rs.7000/- 46847
3rd Prize Rs.3500/-
13446 24233 35331 35729 46156
57768 68349 79424 81809 92501
4th Prize Rs.200/-
1085 1179 2061 2076 2107 3253 3459
6671 8210 8441
5th Prize Rs.100/-
1404 2815 4010 4625 4697 6117 8596
8685 9607 9701
6th Prize Rs.50/-
0069 1304 2483 4325 6155 7902 9083
0241 1364 2487 4374 6208 8020 9114
0255 1366 2548 4503 6416 8116 9178
0333 1411 2559 4520 6475 8123 9223
0342 1495 2705 4623 6580 8124 9304
0522 1507 2897 4978 6585 8126 9451
0642 1719 2931 5100 6796 8186 9509
0702 1845 3644 5453 6798 8276 9522
0797 1870 3806 5497 7051 8354 9866
0825 1972 3841 5611 7054 8723 9997
0875 1978 3901 5760 7508 8779
0931 2009 4068 5820 7692 8784
1206 2123 4069 5838 7806 9067
1264 2175 4071 5877 7852 9076
1286 2261 4193 5996 7879 9079

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 523445
2nd Prize Rs.7000/- 34963
3rd Prize Rs.3500/-
12741 23160 23775 34355 45857
56439 67306 78545 89289 91253
4th Prize Rs.200/-
0694 0892 2627 3918 3929 4265 4433
6387 9315 9544
5th Prize Rs.100/-
0885 1066 1491 2871 3203 4483 4841
5512 5685 6716
6th Prize Rs.50/-
0001 1321 3273 4641 5792 7318 8688
0009 1421 3741 4735 5849 7351 8826
0351 1523 3763 4890 6028 7423 8921
0404 1691 3788 4901 6282 7653 9205
0462 1734 3828 4955 6306 7711 9247
0517 2253 3874 4972 6345 7737 9361
0570 2374 3989 5040 6531 7750 9504
0571 2423 4017 5326 6723 7902 9546
0690 2539 4054 5334 6787 8000 9734
1043 2609 4280 5378 6840 8124 9739
1089 2667 4327 5422 6875 8224
1090 2708 4328 5470 6985 8410
1185 2994 4456 5551 6998 8413
1194 3181 4500 5701 7014 8446
1288 3231 4538 5746 7193 8605

# ఇక 'కట్'లు లేని విద్యుత్

≫ జగన్ అధికారులకు ఆదేశించారు. వేసవిలో విద్యుత్తు కొరత ఉండకూడదన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగా తీవ్ర రుణభారంతో, బకాయిల్లో నిండిన డిస్కంలను గట్టెంచే మార్గాలపై ప్రస్తుతం ప్రధానంగా ఆలోచన చేయాల్సివుందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తక్కువ ధరకు అమ్మితేమంటూ ఎవరైనా ముందుకు వస్తే ,వారితో ఒప్పందాలు కుదుర్చుకోవాలన్నారు.దీని వలన డిస్కంలపై భారం తగ్గుతుందన్నారు.రాష్ట్రం వెలుపల విద్యుత్తు అమ్మకాల కోసం ఇన్వెస్ట్మెంట్ కోసం ఎక్స్‌పోర్ట్స్ పాలసీని రూపొందించాలన్నారు.గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న అధికధరలు మాదిరిగా కాకుండా రివర్సులో ఖరీదుకు ఎవ్వరు అమ్మినా విద్యుత్తును కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్తును అమ్మేందుకు ముందుకు వస్తున్న సంస్థలను ప్రోత్సహించాలన్నారు.విద్యుత్తురంగంలో అవినీతి పోటు చేసుకుంటుందనే ఆరోపణాలును ఆయా అధికార వర్గాలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యుత్తు రంగానికి సంబంధించిన ప్రతి విషయంలోను పారదర్శకత అవసరమన్నారు.ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.డిస్కమ్‌లకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో అధికార యంత్రాంగం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు.విద్యుత్తు వినియోగదారులపై ఏ మాత్రం భారంలేకుండా ప్రణాళిక లను రూపొందించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్రంలో ఎపి జెన్కో సంస్థకు అనుబంధంగా ఈ కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పగటిపూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.10వేల కోట్లు భారం పడుతున్నట్లు జగన్ వివరించారు.ఏటా వ్యవసాయ అవసరాల నిమిత్తం ఉపయోగంలో వున్న పంపుసెట్లకు తోడుగా సుమారు 50వేల పంపు సెట్లు ఏర్పాటు అవుతున్నట్లు అధికారులు సమాచారం ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు.దీని వలన ఏటా వ్యవసాయ అవసరాల కోసమే 45వేల మిలియను యూనిట్లు విద్యుత్తు డిమాండ్ ఉంటుందన్నారు.ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇంకా ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయన్నారు. అందుకు అనుగుణంగా రాబోయే రోజుల్లో రైతాంగ అవసరాలకు,ఆక్వారైతులకు నిరంతరం రాయితీపై నాణ్యమైన విద్యుత్తును అందించాల్సిన అవసరముందన్నారు.ఈ పరిస్థితులకు ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రభుత్వం ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఏర్పాటుల్లో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టును నెలకొల్పుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న 10వేల మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంటుపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్లాంటు సామర్థ్యాన్ని కాలక్రమంలో విస్తరించడానికి వీలుగా ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయరంగానికి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు పగటిపూట పెరుగుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని ముఖ్యమంత్రి జగన్ మార్గదర్శనం చేసారు.సమావేశంలో ట్రాన్స్‌కో,జెన్కో అధికార రిప్రతులపై అధికారులు ముఖ్యమంత్రి పలు అంశాలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పెట్టుకునే వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లపై కీలక నిర్ణయాన్ని సీఎం జగన్ తీసుకున్నారు.ఏ నెలలో దరఖాస్తు చేసుకుంటే అదే నెలలో విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేయాలన్నారు.పేదలందరికీ ఇళ్ళు పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న వారికి వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని వెల్లడి చేసారు.ఇళ్ళు పూర్తవుతున్న కొద్దీ,వాటికి కనెక్షనులు శరవేగంగా ఇస్తున్నామన్నారు.ఈ సమీక్షా సమావేశానికి విద్యుత్తు.అటవీ పర్యావరణ,మైన్స్ అండ్ జియాలజీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ట్రాన్స్‌కో జెఎండీలు పృధ్వీ తేజ్,మల్లారెడ్డి, సీపీడీసీఎల్ సీఎండీ పద్మాజనార్దనరెడ్డి, ఎన్ఆర్ ఈడీసీఏపీ ఎండీ ఎస్.రమణారెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఇన్‌హౌస్ కమిటీ

≫ సమస్యను కుడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళా మన్నారు.ఈ అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ పరిశీలనలో ఉందన్నారు.దీనిపై నివేదిక వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వెల్లడించారు.



శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందిస్తున్న సీఎం జగన్

# కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం

≫ వ్యవహరించారు.ఆయన స్వస్థలం కర్ణాటక రాష్ట్రం.10983లో లా డిగ్రీని తీసుకున్న అనంతరం ఆయన న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు.2003 నుంచి 2017 వరకు కర్ణాటక హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా,న్యాయమూర్తిగా పనిచేసారు.2017లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతిని పొందారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవి విరమణ చేసిన కొంత కాలం తరువాత ఆయనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ గవర్నర్‌గా నియమించారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సీ పార్లమెంటరీపార్టీ నేత, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛంను ఇచ్చి శాలువాతోను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం

## టిడిపి అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో :** స్థానిక సంస్థల కోటాలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా హిందూపురం మాజీ ఎంపి దివంగత సానిపల్లి గంగాధర్‌సతీమణి సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం అయ్యారు. మంగమ్మ ఏకగ్రీవం కావడం పట్ల వైసీపీలో, ముఖ్యంగా పెనుకొండ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతోంది. టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన వేలూరి రంగయ్య నామినేషన్ శుక్రవారం స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడంతో మంగమ్మ ఏకగ్రీవం అయింది. వివరాల్లోకి వెళితే.. బిసిల్లో బలమైన సామాజిక వర్గం వాల్మీకి బోయ కులానికి చెందిన మంగమ్మను ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలుజిల్లాలో వాల్మీకులు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు. భవిష్యత్తులో వాల్మీకివర్గాన్ని తమవైపుఏకు తిప్పుకునేందుకు వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం ముందుచూపుతో మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఎంపికైౖ మంగమ్మ భర్త దివంగత ఎంపి సానిపల్లి గంగాధర్ పెనుకొండ నియోజకవర్గంలోని గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షునిగా రాజకీయ అరంగేట్రం చేశారు. 1989లో జరిగిన



హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.గంగాధర్ పోటీచేసి టిడిపి అభ్యర్థి ఎస్.రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. అనంతరం పార్లమెంట్ రద్దు కావడంతో 1991లో తిరిగి అదే రామచంద్రరెడ్డిపై మరో మారు విజయం సాధించారు. 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కె.రామచంద్రారెడ్డి చేతుల్లో గంగాధర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1998లో కె.రామచంద్రరెడ్డిపై మరోమారు విజయం సాధించి 2వేల వరకు ఎంపిగా కొనసాగారు, 2006లో అనారోగ్యంతో గంగాధర్ కన్ను మూశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ ఎంపి గంగాధర్ భార్య మం గమ్మ, వారి కుటుంబం ఆ పార్టీలో చురుకుగా పని చేస్తున్నారు. 2012 నుంచి 2014వరకు వైసిపి పెనుకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంగమ్మ పనిచేసి పార్టీకి సేవలు అందించింది.ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సానిపల్లి మం గమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం, ఎన్నికలో మంగమ్మ ఏకగ్రీవం కావటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల తోపాటు వాల్మీకుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# అందరూ పోలీసు బాధితులే!

≫ ఇచ్చారు. ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసి, సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసానిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతి నియోజకవర్గంలోని తిరుపతి నగరంలో ఓ ఆస్పత్రి సమీపంలో లోకేష్ విడిది చేశారు. ఈ ప్రాంగణంలో ఉదయం వెయ్యిమంది యువతతో ,ఆటోడ్రైవర్లతో ఉత్సాహంగా యువనేత సెల్ఫీలు దిగారు. అనంతరం భారీ గా తరలివచ్చిన ఆటోడ్రైవర్లతో ముఖాముఖిలో లోకేష్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు విన్న తాను మీ సంక్షేమం బాధ్యత తాను తీసుకుంటానని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తానన్నారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో హాజరైన ఆటోడ్రైవర్లు రోజువారీగా తమకెదురవుతున్న అన్ని సమస్యలు, ఇబ్బందులను లోకేష్‌కు వివరించారు. తిరుపతిలో 100మంది మహిళ ఆటోడ్రైవర్లుఉన్నామని, మహిళ ఆటోడ్రైవర్లకు ప్రత్యేక ఆటోస్టాండ్‌లేదని, అనేక ఇబ్బం దులు పడుతున్నామన్నారు.ఉన్నతచదువులు చదివి ఉద్యోగాలురాక ఆటోలు నడుపుకుంటున్నామని పలువురు కన్నీటిపర్యంతమాయ్యరు. లైఫ్‌ట్యాక్స్,గ్రీన్‌ట్యాక్స్, ఇన్సూరెన్స్‌అన్నీ వైసిపి ప్రభుత్వం పెంచేసిందని,కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వాహనమిత్ర కట్‌చేశారని లోకేష్ దృష్టికి ఆటోడ్రైవర్లు సమస్యలు తీసుకెళ్ళారు.

**మాట ఇచ్చాడంటే నిలుపుకున్న లోకేష్:** యువగళం పాదయాత్రలో భాగంగా వారం రోజుల క్రిందట నగరి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో కొందరు తెలుగుమహిళలు చీర,గాజులు పండ్లు తీసుకుని మంత్రి ఆర్కె రోజాకు అందించడానికి ఆటోలో ఆమె ఇంటికెళ్ళారు. తెలుగుమహిళలు వెళ్ళిన సందర్భంలో హమీద్ బాషా అనే ఆటోని పోలీసులు సీజ్‌చేశారు. నగరికి చెందిన ఇతను ఆటోపోవడంతో జీవనోపాధి కోల్పోయానని లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ రోజే ఇతనిని ఓదార్చిన యువనేత కొత్త ఆటో కొనిస్తానని,జీవనం సాగించుకోమని ఆత్మస్థైర్యం ఇచ్చారు. చెప్పిన మాటతో శుక్రవారం ఉదయం తిరుపతిలో ఆటోడ్రైవర్ల ముఖాముఖిలో హమీద్‌బాషాకు కొత్త ఆటోను,ఆటో తాళాలను అందజేశాడు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

## పెనుగొల్లు ధర్మవరం వద్ద ఘోర ప్రమాదం

## ఇద్దరు ప్రయాణీకులు మృతి, 26మందికి గాయాలు

**నక్కపల్లి /ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ధర్మవరం వద్ద శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొద్ది క్షణాల్లో కొంతమంది వారి గ్రామాలకు బస్సు దిగి వెళ్లిపోతారనుకున్న సమయంలో కనురెప్పపాటులో ప్రమాదం చోటు చేసుకుని జాతీయ రహదారంతా ఆర్తనాదాలతో నిండిపోయింది. ధర్మవరం జాతీయ రహదారిపై ఆర్టీసీ (పల్లె వెలుగు బస్సు)ను వెనుక నుంచి అదుపు తప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఇరువురు ప్రయాణీకులు మృతి చెందగా, 26 మంది గాయపడ్డారు. వారిలో పదిమందికి తీవ్రగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. అనకాపల్లి నుంచి పాయకరావుపేటకు వచ్చే ఏపీ 31 ఏజెడ్ 535 నెంబరు గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో ఎస్.రాయవరం మండలం గుడివాడ పోలవరం గ్రామానికి చెందిన డ్రైవర్ ఇ.రమణి, కండక్టర్ కె.లక్ష్మి (అనకాపల్లికి) చెందిన వీరిరువురు 48మంది ప్రయాణీకులతో బయలు దేరారు. ఆ బస్సులో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం గ్రామానికి చెందిన కొఠాని నాగమణి, వెదుళ్ల మంగ, అనకాపల్లికి చెందిన రామోజీ రాజులమ్మ, ఆనంద్, విశాఖపట్నంకి చెందిన ఎం.సత్యనారాయణ, ఎస్.రాయవరం మండలం పెదగుమ్మలూరుకి చెందిన యేజర్ల నారాయణ (60), నక్కపల్లి మండలం వెదుళ్లపాలెంకి చెందిన గొల్లపల్లి నాగరత్నం, బస్సు ప్రక్కనే రోడ్డు ప్రక్కనే ఉన్న ఆటో డ్రైవర్ ధర్మవరంకి చెందిన గొర్ల కృష్ణ, తుని మండలం సూరవరంకి చెందిన పి.రాజాబాబు, విశాఖపట్నంకి చెందిన పి.శేషు, యలమంచిలికి చెందిన కె.నాగరత్నం, వెంకటాపురం గ్రామానికి చెందిన మళ్ల నాగరాజు, విజయనగరం జిల్లా పూసపాటి రేగకు చెందిన హెటిరో ఉద్యోగి నరేష్, యలమంచలి టీకాలపాలెంకు చెందిన బండి అప్పారావు, అప్పలనర్స, విశాఖపట్నం ఇసుకతోటకు దగ్గరలో అంబేద్కర్ బొమ్మ ప్రాంతానికి చెందిన పెయింటర్ మడపల్ల పరసయ్య, పశ్చిమగోదావరి జిల్లా చలాబీ నాగరాజులు ఆయాయా ప్రాంతాల్లో దిగేందుకు అనకాపల్లి యలమంచిలి ప్రాంతాల్లో ఎక్కారు. ఈ పల్లె వెలుగు బస్సు ధర్మవరం వద్దకు వచ్చే సరికి బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణీకులను దింపేందుకు డ్రైవర్ రమణ రోడ్డు క్రింది భాగంలో నిలిపివేశారు. ఆ సమయంలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపు వచ్చే లారీ ఒక్కసారిగా అదుపు తప్పి బస్సు వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. అంతే డ్రైవర్ రమణ ప్రమాదాన్ని గమనించి ప్రయాణీకులను కాపాడే ప్రయత్నంలో చాకచక్యంగా వ్యవహరించి బస్సు బోల్తా కొట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. బలంగా బస్సును ఢీకొట్టడంతో వెనుకనే కూర్చున్నవారు, కిటికీల వైపు కూర్చున్న వారు, మధ్యలో నిలిచి ఉన్నవారు ఒకరిపై ఒకరు పడిపోవడం, బస్సు రాడ్లకు హఠాత్తుగా తగలడంతో తలకు, కాళ్లకు, శరీర భాగాలకు బలమైన గాయాలయ్యాయి.

## వారం - వర్జ్యం

**25-2-2023 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
షష్ఠి తె.04-42; అశ్విని ఉ.07-59
వర్జ్యం సా.05-39 ల 07-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధన లాభాలుంటాయి. పనులు సకాలంలో పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులధికం. సమస్యలుంటాయి.

**కర్కాటకం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**సింహం:** సంతోషంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కలహాలకు అవకాశం.

**తుల:** మానసిక శ్రమకు లోనవుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన సమస్యలు పరిష్కారం.

**కుంభం:** బ్యాంకు రుణాలు లభిస్తాయి. సమస్యలుంటాయి.

**మీనం:** రుణాలు వసూలవుతాయి. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వైకుంఠం కాంప్లెక్స్‌లలో భక్తుల బాధలు తెలిసేదెలా?

## కంపార్టుమెంట్‌లలో గంటల తరబడి నిరీక్షణతో అసహనం

## ఉచిత టెలిఫోన్‌లకు మంగళం!






**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశంలోనేగాక విదేశాల్లో ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు తమకు ఏదైనా చిన్న కష్టం వచ్చినా ఆపదకలిగిన వెంటనే శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కుకుంటారు. ఆ మొక్కులు తీర్చుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, పలురకాలుగా తిరుమలకు వస్తున్న భక్తులకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో గంటల తరబడి నిరీక్షణతో ఉన్న ఫళంగా ఏదేని అనారోగ్యానికి గురైనా, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే బయటకు సమాచారం తెలిపేందుకు కూడా వీలులేని విధంగా కంపార్టుమెంట్లు తాళాలు వేసేస్తారు. ఉదయం వేళ కంపార్టుమెంట్‌లోనికి చేరుకున్న భక్తులను ఆరేడు గంటలకుపైగానే, వారాంతం, రద్దీ రోజుల్లో దాదాపు పది గంటలపైగా కూడా కూర్చోబెట్టేస్తుంటారు. భక్తులు అసహనం చెందినా పట్టించుకునే వారే ఉండరనే ఆవేదన అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. సాధారణ సర్వదర్శనం కోసం వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ లోనికి ప్రవేశించిన భక్తులు దాదాపు ఐదారుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెలుపలకు వచ్చేలా ఉండాలి. అయితే ఇక్కడ కంపార్టుమెంట్లలో ఉండే భక్తులకు ఎప్పుడు దర్శనంఅవుతుందో, ఎప్పుడు ఆలయం వెలుపలకు వస్తారనేది కూడా తెలియనీయడం లేదు. పైగా ఈ లోపు తమ బంధువులకు క్షేమసమాచారం తెలియజేయడానికి ఎటువంటి సమాచార వ్యవస్థ ఉండదు. దీంతో తమ వారు ఎక్కడ ఉన్నారు, ఎప్పుడు వస్తారనే సంబంధిత భక్తుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంటోంది. పైగా భక్తులకు చెందిన చరవాణిలు (సెల్ ఫోన్)లు వంటి వస్తువులు వైకుంఠమ్‌లోకి నిషేధం. ఈ సమయంలో కొందరు భక్తులు వృద్ధులు, చంటి పిల్లలకు ఏదేని అత్యవసరమైనా కనీసం సమాచారం తెలియజేయడానికి అవకాశం లేదు. కొన్ని సందర్భాల్లో భక్తులు అనారోగ్యం పాలై చికిత్స అందుకోలేని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుండెనొప్పి తదితర సమస్యలు వచ్చినా వెంటనే బయటకు రాలేని పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని పదిసంవత్సరాల క్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు హయాంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో నిరీక్షించే భక్తులు దర్శనం సమయం తెలియక తమ కుటుంబసభ్యులతో మాట్లాడుకోవడానికి వీలుగా ఉచిత టెలిఫోన్(ల్యాండ్‌లైన్)ఏర్పాటు చేశారు.

**ఉచిత ఫోన్‌లకు మంగళం:** కంపార్టుమెంట్లలో ఏర్పాటు చేసిన ఉచిత టెలిఫోన్‌ల వినియోగం తొలుత భక్తులకు ఎంతో ఊరటకలిగించింది. సరాసరిరోజుకు 80వేల మందిపైగా భక్తులు ఏడుకొండలవాడిని దర్శించుకొం టుండగా ఇందులో 40వేలమంది భక్తులు సామాన్యభక్తులే ఉండటం విశేషం. వీరంతా ఆరేడు గంటలు నుంచి పన్నెండు గంటల వరకు కూడా కంపార్టుమెంట్లలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. 2019వరకు కూడా ఉచిత టెలిఫోన్‌లు అందుబాటులో ఉండేవి. కరోనా వ్యాప్తి తరువాత వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1,2 కంపార్టుమెంట్లలో ఉచిత టెలిఫోన్‌లు తొలగించేశారు. ఇప్పుడు ఈ టెలిఫోన్‌లు లేకపోవడంతో కంపార్టుమెంట్లలో నిరీక్షించే వేలాదిమంది భక్తులు సమాచారం తెలుసు కునేందుకు,బయటకు తెలిపే అవకాశం లేకపోతోంది. ఈ ఉచిత టెలిఫోన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. సౌకర్యాలు కల్పనలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.



# యోగశాస్త్ర విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## వెలుగులోలేని తాళపత్రాలు స్కానింగ్ వేగవంతంచేయాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** యోగశాస్త్రాన్ని, అందులో దాగివున్న విజ్ఞానాన్ని పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులకు ఆదేశించారు. యోగా వల్ల కలిగే ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఇప్పటికీ వెలుగులోకి రాని తాళపత్రాలను స్కానింగ్ చేసే ప్రక్రియను ఎస్వీ వేదవిశ్వ విద్యాలయం వేగవంతం చేయాలన్నారు. టిటిడిలో రికార్డుల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీతో కలసి ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తాళపత్రాల డిజిటైజ్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ ప్లాంట్ భవనాలు, యంత్రాలఏర్పాటు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీబిసి యూట్యూబ్‌లో ఆరోగ్యం, ఆహారం, విజ్ఞానం, జ్ఞానానికి సంబంధించిన అంశాలపై నిపుణులచేత ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేయాలన్నారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో స్మైల్‌ట్రైన్, కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఇఒ ఆదేశించారు. శ్రవణం ప్రాజెక్టును ఇకపై బర్డ్ ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# నన్ను ఎమ్మెల్సీగా గుర్తించడంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్ర కీలకం: మంగమ్మ

## రాజకీయంగా గుర్తించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెల్లి మంగమ్మ



నాకున్న ఇబ్బందుల వల్ల పూర్తి స్థాయిలో తిరగలేకపోయా, మళ్లీ ఈ రోజు మా కుటుంబాన్ని గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన తనసవాలా మంది అక్కా.. మీరు ఎందుకు బయటకు రాలేదని అడిగేవారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ద్వారా మళ్లీ నేను బయటకు వచ్చాను. ప్రకాష్‌రెడ్డి ఈ రోజు నన్ను ప్రజా సేవ చేసేందుకు రాజకీయంగా ముందుకు తీసుకొచ్చారు అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెల్లి మంగమ్మ తెలిపారు. శుక్రవారం అనంతపురంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అండగా నిలవాలంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సూచించగా ఆయన నేనుంటానంటూ భరోసా ఇచ్చారు. హన్‌రెడ్డికి ధన్యవాదాలు. నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని మంగమ్మ తెలిపారు.

**దేశమంతా కీర్తింపబడుతున్న సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి : ఎమ్మెల్సీ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకరులకి తెలిపారు. ఈ రోజు దేశమంతా ఆయనని కీర్తింపబడుతున్నారు. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా లేని విధంగా ఎమ్మెల్సీల్లో దాదాపు 65 శాతం, మంత్రివర్గంలో 80 శాతానికి పైగా, స్థానిక సంస్థల్లో 70 శాతానికి పైగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు కల్పిస్తూ చట్టసభల్లో వచ్చే అవకాశం కల్పించారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ క్లాసెస్ అంటూ నిరూపించారని ఎమ్మెల్యే తెలిపారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలను బిసిలకు కేటాయించారు. అనంతపురం జిల్లా స్థానికసంస్థల అభ్యర్థిగా సానెవారి మంగమ్మకు అవకాశం కల్పించారు. జిల్లాలో రక్షక రాజ్యం సాగుతున్న కాలాల్లోనూ అనేక మంది సీనియర్ నాయకులు ఊళ్లు వదిలి వెళ్లడం, మరి కొందరు జైళ్లలో ఉండిన సందర్భంలోనూ పార్టీ బలహీన పడకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపిన వ్యక్తి దివంగత ఎంపి గంగాధర్, ఆయన సేవలను గుర్తించి 2012-14 వరకు మంగమ్మను పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైఎసి ఆర్‌సిపి కోఆర్డినేటర్‌గా నియమించారు ఎమ్మెల్సీ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. వాల్మీకి కులానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ రోజు మళ్లీ ఎమ్మెల్సీగా ఆమెకు అవకాశం కల్పించారు. ఇంతటి అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన జిల్లా మంత్రి ఉషాశ్రీచరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఇతర ఎమ్మె ల్యేలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పాల్గొన్నారు.

# మార్చి 3నుంచి తిరుమలేశుని తెప్పోత్సవాలు

## ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజులపాటు వేడుకగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామివారి పుష్కరిణిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి. ఐదు రోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ శుక్రవారం సాయంత్రం శ్రీసీతలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవరోజు మార్చి 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామి మూడుచుట్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవరోజు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు మార్చి 7వతేదీ మంగళవారం ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకార సేవ, మార్చి 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ,7వతేదీ ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేసింది.



నామినేషన్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు ఎం.హారిజవహర్‌లాల్

# ముగిసిన ఎమ్మెల్సీ స్క్రూటినీ కార్యక్రమం

## 16 నామినేషన్ల తిరస్కరణ


**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్కృటినీ కార్యక్రమం ముగిసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం ఉదయం నామినేషన్ల స్కృటినీ కార్యక్రమాన్ని చేపట్టారు. కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ ప్రకాష్ ఐఎఎస్ (స్థానిక సంస్థల నియోజకవర్గం), డా.పోలా భాస్కర్ (పట్టభద్రుల నియోజకవర్గం)లు హాజరయ్యారు. అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఒకరి నామినేషన్ ఆమోదించి మరొకరి నామినేషన్ తిరస్కరించడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో 63అభ్యర్థులకుగాను 51 నామినేషన్లను ఆమోదం పొందాయని, 12నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 17మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా, 14నామినేషన్లు ఆమోదం పొందాయని మూడునామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమాన్ని కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల ఉపాధ్యాయుల నియో జకవర్గ శాసనమండలిఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, అనంతపురం ఆర్డిఓ మధుసూధన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగురాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

## యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక పాసింజర్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఉభయ తెలుగు రాష్ట్రా మీదుగా తిరిగే పలు రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ అదనపు సమశీతోష్ణపు సదుపాయం గల బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుకు జులై 6 వరకు, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 3 వరకు, వీటితోపాటు యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12629కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 4 వరకు, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 07 వరకు అదనంగా మరో ఎసి2 టైర్ బోగీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పాట్నా-బెంగుళూరు-పాట్నాల మధ్య తిరిగే నెంబర్ 22353/54 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు కూడా అదనంగా మరో రెండు ఎసి3 టైర్ బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

**యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక రైళ్లు :** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని, యవశ్వంతపూర్-హిందూపురం- యశ్వంతపూర్‌ల మధ్య ప్రతి రోజూ తిరిగే నెంబర్ 06517/18 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను వచ్చే మే 21 వరకు నడపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 06517 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజూ ఉదయం 5:45 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 6:03/05, దొడ్డబళ్లాపూర్ 06:19/20, గౌరిబిదనూరు 06:53/55, హిందూపురం 7:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మిందూపురం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 06518 డైలీ అన్ రిజర్ వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు హిందూపురం నుంచి ప్రతిరోజూ సాయంత్రం 4:00 గంటలకు బయల్దేరి, గౌరిబిదనూరు 04:23/25, దొడ్డబళ్లాపూర్ 04:55/57, యలహంక 5:13/15 గంటలకు చేరుకుంటుంది. ఈ అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను మే 21 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.



# ఎన్నికల పరిశీలకులుగా హారి జవహర్‌లాల్

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** .స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ పత్రాలపరిశీలన కార్యక్ర మానికి ఎన్నికలపరిశీలకులు (ఉపాధ్యాయుల నియోజకవర్గం) హరిజవహర్‌లాల్ శుక్రవారం హాజరయ్యారు. సీనియర్ ఐఎఎస్ అధికారి హరిజవహర్‌లాల్ ఆహ్వానం పలికిన వారిలో జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఆర్డిఓ మధుసూదన్ తదితరులున్నారు. హరిజవహర్‌లాల్ రాయలసీమజిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఆయన అనంతపురం జిల్లాలో ఆర్‌డిఓ తదితర పోస్టుల్లో పని చేశారు. శ్రీశైలం దేవస్థానం ఈఓగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ నోరు తెరవాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతున్నారు

## పోలవరానికి నిధులివ్వకుండా అప్పర్ భద్రకు నిధులు కేటాయించడం దారుణం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ




శుక్రవారం కర్నూలులో పోరుబాట గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ

**కర్నూలు బ్యూరో,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** తన చిన్నాయన హత్యపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సొంత బాబాయ్ అయినటువంటి వివేక హత్య జరిగి 3సం॥ల9నెలలైనా జగన్ ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఎందుకు ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వివేకానందరెడ్డిని చంపింది ఎవరని పులివెందులలో ఎవరిని అడిగినా చెబుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరుతెరచి వాస్తవాలను ప్రజలకు తెలియజేసి క్షమాపణ కోరాలని రామకృష్ణ అన్నారు. కర్నూలులోని ఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మహా ధర్నా గోడపత్రికలను రామకృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలని కోరుతూ విజయవాడలో మార్చి 2న మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక సంస్థలు,ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతుందని విమర్శించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లు,పట్టణ ప్రాంతాలలో 2సెంట్ల స్థలం పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశామని అయితే జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన సెంటున్నర స్థలంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంకు అందించే మొత్తం సరిపోక పేదలు అప్పుల పాలవుతున్నారని కాబట్టి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షలు కేటాయించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో కేవలం ఐదు ఇండ్లు మాత్రమే పూర్తి చేసినట్లు ఇటీవల కేంద్రప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిందన్నారు. ఇసుక,ఇనుము,సిమెంటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కనుక అవన్నీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళగిరిలో తప్ప ఎక్కడ కూడా టిడ్కో గృహాలు పంపిణీ చేయలేదన్నారు. కర్నూలు పట్టణంలోనే సుమారు 10వేల టిడ్కో గృహాలు ఉన్నాయని ఇలా రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల టిడ్కో గృహాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై అనేక మార్లు ఒత్తిడి చేసినా,ఆందోళనలు చేసినా దిగిరాకపోవడంతో మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్,ఉపాధ్యాయ,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యాలు చేస్తూ ఇతరులు ఎవరూ నామినేషన్లు వేయకుండ అడ్డుకుంటుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తుందన్నారు. అనంతపురంలో టిడిపి అభ్యర్థి మారువేషంలో వెళ్లి నామినేషన్ వేసే పరిస్థితి నెలకొనడం దుర్మార్గమన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభుత్వం దిగజారి పని చేస్తుందని,ఆర్జేడి,డిఈఓ లా ద్వారా గిఫ్ట్‌లు పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆర్ జెడి ప్రతాప్‌రెడ్డి దిగజారి పనిచేస్తున్నారని,వైస్ చాన్స్‌లర్ ప్రసాద్‌రెడ్డి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ మందు పార్టీలను ఇస్తూ ఓటర్లను ఆకర్షించేపనిలో ఉన్నారని వీరు విద్యావంతులా..బజారు మనుషులా అని రామకృష్ణ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలు ఉండాలని తాను ఒక్కడినే ఉండాలని జగన్‌మోహన్‌రెడ్డి అనుకోవడం అవివేకమన్నారు. ప్రజాస్వామ్యంకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా మాడి మసైపోతారని హెచ్చరించారు.జాతీయ ప్రాజెక్టు పోలవరం 2020డిసెంబరుకు పూర్తి చేస్తామని అప్పటి జలవనరులశాఖ మంత్రి చెబితే నేటి జలవనరులశాఖ మంత్రిమాత్రం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేమనడం హాస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం పోలవరంకు నిధులు ఇవ్వకుండ కర్ణాటకలో ఉన్న అప్పర్‌భద్రకునిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీ నేతల అరాచకాలు

## అభ్యర్థులను బలపరిచారని కడప, కర్నూల్లో ఏడుగురిని పోలీసులు కిడ్నాప్ చేయడం దుర్మార్గం: అచ్చెన్నాయుడు




**మంగళగిరి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీ అడ్డదారులు తొక్కుతొందని, పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారు. పోటీలో ఉన్న స్థానిక సంస్థల అభ్యర్థులపై బెదిరింపులకు పాల్పడటం వైసీపీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చె న్నాయుడు విమర్శించారు. అభ్యర్థులను బలపరిచిన వారిని పోలీసులే మాయం చేయడం ఒక్క జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవ చేశారు.ఎమ్మెల్సీ అభ్యర్థు లను బలపరిచినందుకు కడపలో ముగ్గురు,డోన్‌లో నలుగుర్ని కిడ్నాప్ చేసి వేదిం పులకు గురిచేస్తున్నారన్నారు.కర్నూలుజిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీని వాస్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన బోన్ చెరువుపల్లి ఎంపిటీసీ ఆలా శేఖర్, బేతంచర్ల కౌన్సిలర్లు పూజారి రామాంజనేయులు,నంధ్యాల మధు, గోపాల్‌లను పోలీసులు వేధించడం అప్రజాస్వామికం అన్నారు.గురువారం అర్ధరాత్రి వారిని స్టేష న్‌కు తీసుకెళ్ళి ఇంతవరకు వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కిడ్నాప్‌కు పాల్పడ్డ వైసీపీ నేతలు, వారికి సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కిం జరపు అచ్చెన్నాయుడు కోరారు.

# సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఏ ఏడాదికా ఏడాది కొత్త దనంతో కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ధార్మిక కార్యక్రమాలతో పాటు మన సంప్రదాయ, సంస్కృతిని తెలియజేయు కళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి ఏటా కనీసం 200 మంది కళాకారులకు తమ ప్రతిభా పాటవాలను తెలియజేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఈ ఏడాది కూడా ఎన్నో సంప్రదాయ కళలకు,కళాకారులకు గుర్తింపు ఇచ్చారు. రోజు రోజుకు పాశ్చాత్యమోజుల మన యువత మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారు. ఈ తరుణంలో మన సంప్రదాయ కళలకు అవకాశం కల్పిస్తున్నారు. యువతలో ధార్మికతను పెంపొందించుటకు, ఆధ్యాత్మిక చింతనను కల్పించుటకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో ఈ ఏడాది ఈ వేదిక మీద ప్రముఖులైన ప్రవచనకర్తల ప్రసంగాలను ఏర్పాటు చేసారు. పుణ్యక్షేత్రం ప్రాశస్త్యంను పండిత పామరులకు తెలిసే విధంగా ఇక్కడ ప్రవచన కర్తల తమ ప్రసంగాలను అందించారు. భగవద్గీత గాన ప్రవచన ప్రచారకర్త బ్రహ్మశ్రీ ఎల్‌వి గంగాధర్ శాస్త్రి, బ్రహ్మశ్రీ మేడసాని ప్రవచనాలు, శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి, గుంటూరు నంబూద్రి ఆశ్రమం పీఠాధిపతి చంద్రకాళిమాతచే ప్రవచనాలు, సహస్ర అవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే అనుగ్రహ భాషణం, స్వరూపానందగిరి స్వామి ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే యువ కళాకారులకు కూడా వేదిక మీద అవకాశం కల్పించారు. సినీసంగీత కళాకారులు యువ కళాకా రులకు భక్తి రంజని పేరుతో ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక భరత నాట్యంలో ప్రవేశం చేసే చిన్నారి కళాకారులకు ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక రంగస్థలకళాకారులకు ప్రతి రోజూ రెండు నాటకాలకు అవకాశం కల్పించి కనుమరుగౌతున్న రంగస్థల కళకు ఊతం ఇవ్వటమే కాకుండా కళాకారులకు ప్రోత్సాహాన్ని నిచ్చారు.

# వాయులింగేశ్వరుని దర్శనంతో సర్వం ప్రశాంతమయం: శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కోర్కెలను తీర్చుతున్నాడని ఇలాంటి దివ్యక్షేత్రం దేశంలో మరొకటి లేదని శ్రీ శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి స్వరూపానందగిరి స్వామి అన్నారు. ఇక్కడి దివ్యక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో ఏర్పాటుచేసిన ధార్మిక కార్యక్రమంలో భాగంగా ప్రదానవక్తగా స్వరూపానందగిరి స్వామి వచ్చారు. దక్షిణ కైలాంగా ప్రఖ్యాతిచెందిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపితేనే మోక్షమని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు భక్తితో మొకరిల్లి ఎవరు ఏమి కోరినా ప్రసాదించే దేవుడు. ఈ దివ్యక్షేత్రంలో ప్రతీది ఒక ప్రత్యేకమే అన్నారు.

# నా కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నా: ఎంపి మాగుంట స్పష్టీకరణ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఢిల్లీ లిక్కర్ వ్యాపార లావాదేవీలకు సం బంధించి తన కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నానని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు.స్థానికంగా తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పెదనాన్నకు చెడ్డపేరు తీసుకురానని తన కుమారుడు చెప్పాడని, మాగుంట కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎటువంటి వ్యాఖ్యలు చేయలేనని,భగవంతుని అనుగ్రహంతో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఏడు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నామని, పది రాష్ట్రాలలో తమ వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయని, సుబ్బరామన్న స్ఫూర్తితో ప్రజాసేవలో ఉన్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే సాగుతామన్నారు. రాష్ట్రంలో కూడా ఏ తప్పుచేయలేదన్నారు. నా కుమారుడు రాఘవరెడ్డిని కోర్టులో కలిసినప్పుడు, నాన్న పెదనాన్న సుబ్బరామిరెడ్డి పేరు ఎప్పుడూ అప్రతిష్టపాలు చేయనని, మీకు తలవంపులు వచ్చే పనికూడా చేయనని నాకుమారుడు తెలిపాడన్నారు. అందుకే నాకు నా కుమారుడిపై నమ్మకం ఉందన్నారు. దీంతో నేను ధైర్యంగా ఉన్నా, జిల్లా ప్రజలు, నాయకులు నాకు ధైర్యం చెబుతూ భరోసా ఇవ్వడం పట్ల నాకు గర్వంగా ఉందన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చి 32 సంవత్సరాలని, సుబ్బ రామరెడ్డి నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన తర్వాత, ఎటువంటి తప్పుడు రాజకీయాల్లో కూడా చేయకుండా సజావుగా సాగిపోతున్న కుటుంబం మాగుంట కుటుంబమన్నారు. త్వరతగతిన ఈ సమస్యలన్నీ తీరిపోయేలా భగవంతుడ్ని ప్రార్థించాలని మాగుంట జిల్లా ప్రజలను కోరారు.

**మాగుంట కుటుంబానికి అండగా నిలుస్తాం: మాజీమంత్రి బాలినేని స్పష్టీకరణ**



రాజకీయ కారణాలతోనే మాగుంట రాఘవరెడ్డి కేసులు ఎదుర్కొంటున్నాడని భావిస్తున్నామని, మాగుంట కుటుంబానికి ప్రజల పక్షాన అండగా నిలుస్తామని శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుబ్బరామన్న ఆదర్శాలతో మాగుంట కుటుంబం ప్రజా సేవకు అంకితమైందని, కరోనా కష్టకాలంలో రాఘవరెడ్డి ముందుండి నిలిచి ప్రజలను ఆదుకున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు మాగుంట కుటుంబాన్ని అభిమానిస్తారని, ప్రజల దీవెనతో రాఘవరెడ్డి కేసు నుండి బయట పడతాడని విశ్వసిస్తున్నామన్నారు. రాజకీయ కారణాలతో పెట్టిన కేసులను ముఖ్యమంత్రి ఎదుర్కొన్న తీరు కళ్ళారా చూశామని, అదే రీతిన రాఘవరెడ్డికి న్యాయం జరిగి ఉజ్వల రాజకీయ భవిష్యత్ ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# పంట మార్పిడి ద్వారా అనేక ఉపయోగాలు

## హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బివి.సుబ్బారావు

**శింగనమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శింగనమల శ్రీరంగరాయల చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు పంట మార్పిడి ద్వారా అనేక ఉపయోగాలు పొంద వచ్చని హార్టికల్చర్ డిడి బివి.సుబ్బారావుపేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చెరువు ఆయకట్టు కింద ఉన్న గ్రామాల రైతులకు ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీటి పథకం బృందం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథులుగా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బివి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యానశాఖ ద్వారా అందుతున్న పథకాల గురించి, సూక్ష్మసేద్యం ఆవస్యకత గురించి వివరించారు.


**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

**'E' Procurement Notice No.58/VMC/CDB/2022-23, Dt: 24-02-2023**

1 Housing GGMP Works (31 works) **Est. Rs.510.81 Lakhs (3 Days)**
2 Roads, repairs, steps, hall, silt, wall, Greenery, Art installation (53 works) **Est.1033.79 Lakhs (7 Days)**
3 Art installation, G1, Greenery (17 works), **Est. Rs.970.71 Lakhs (7 Days)**
4 Roads, Building, drain, repairs, steps, culverts, water supply, UGD, Wall, water canon misting system (60 works) **Est. Rs.1360.76 Lakhs (14 Days)**

| | |
|---|---|
| Download/Receipt of tenders for S.L.No.1 | 25.02.2023 to 28.02.2023 |
| Download/Receipt of tenders for S.L.No.2 | 28.02.2023 to 07.03.2023 |
| Download/Receipt of tenders for S.L.No.3 | 01.03.2023 to 09.03.2023 |
| Download/Receipt of tenders for S.L.No.4 | 01.03.2023 to 15.03.2023 |

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
**Sd/- For COMMISSIONER**

వార్త

మనసు నిశ్చలంగా ఉన్నవానికి విరోధులే ఉండరు.

-కబీర్

# విషసంస్కృతుల వలయంలో యువజనం!


ఆటపాటల్లో వైద్యవిద్యతోపాటు సాంకేతికంగా అన్నిరంగాల్లోనూ దేశయువత ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించి దేశాన్ని అగ్రస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం అవు తున్నది. ఇటీవల కాలంలో దేశంలో వివిధరాష్ట్రాల్లో బయటపడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, వ్యభిచార రాకెట్‌లు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయి. అందులోనూ ఈ అనైతిక కార్యక్రమాల్లో విద్యావంతులైన యువతీయువకులు పాలుపంచుకోవడం ఆందోళనకరంగా ఉంది. మాదకద్రవ్యాలు రవాణా చేస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడుతున్న సంఘటనలు కలవరపరుస్తున్నాయి. వ్యభిచారం కంటే తీవ్రమైన మాదకద్రవ్యాల వ్యాపారం దేశంలో అనేక రాష్ట్రాల్లో చాపకిందనీరులా విస్తరిస్తున్నది. ఐదేళ్లక్రితం వరకు 270 జిల్లాలకే పరిమి తమైన ఈ మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పుడు 450 జిల్లాలకుపైగా చేరుకున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఇకపోతే గంజాయిసాగు తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. మొత్తం దేశానికేకాక ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నట్టు సమాచారం. గతంలో కొకైన్, బ్రౌన్ షుగర్ వంటి మాదకద్రవ్యాల వినియోగం పరిమితంగా ఉండేది. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వినియోగించేవారు కానీ పోలీసులంటే హడలెత్తి పోయేవారు. పట్టుబడితే జైళ్లల్లోనే మగ్గిపోవాల్సిందిగా భయపడేవారు. రానురాను పోలీసులంటే భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించు కోవడం సులభమనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకొని వ్యాపారాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. ఇక మాదకద్రవ్యాల విషయంలో కనీసం నియంత్రించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కన్పించినా మద్యాన్ని మాత్రం పెంచిపోషిస్తున్నారు. సమాజం ఏమైనా, ప్రజల ఆరోగ్యం ఏమైనా తనకేమిటన్నట్లు ఆదాయమే లక్ష్యంగా దిగజారి పోయారు. మద్యంవ్యాపారుల మధ్యపోటీపెట్టి రుసుం పెంచుకుంటున్నారు. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదా యమే ప్రధానవనరుగా ఎదిగిపోయింది. కొందరు మద్యం వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులు అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు ఫామ్‌హౌస్‌ల పేరుతో రకరకాల అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఢిల్లీ, ముంబయి తదితర నగరాల నుండేకాక రష్యా, ఉజ్బికిస్థాన్ తదితర దేశాల నుండి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్థనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువతీయువకులు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. గతవారంలో కూడా ఫామ్‌హౌస్ మీద దాడిచేసి పోలీసులు కొందరు యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. కొందరు మధ్యతరగతికి చెందిన యువకులు ఈ పబ్‌లకు మత్తులకు అలవాటుపడి డబ్బులేక దొంగతనాలవైపు కూడా మొగ్గుచూపుతున్నారు. ఇంజినీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ చదువుకున్న కొందరు విద్యార్థులు దొంగతనాల్లో పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పబ్‌లకు వెళ్లడం నక్షత్ర హోటళ్లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండగలకు, పబ్బాలకు ప్రత్యేక కార్యక్రమాల పేరుతో క్లబ్బుల్లో, పబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టల విష సంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఈ ఆనందకేళిలో విహరిస్తూ వాహనాలు నడుపుతూప్రాణాలు తీసిన సంఘటనలేకాదు తమ ప్రాణాలుపోగొట్టుకుంటున్న సందర్భాలు కూడాఉన్నాయి. అదే మన గొప్ప సంస్కృతిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలు దాటుకొని జిల్లా, మండల కేంద్రాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణీ విస్తరిస్తున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ బెల్ట్‌షాపుల ఆవిర్భావంతో ప్రవేశించిన పాశ్చాత్య నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. ఒకనాడు మనం చేసుకునే ప్రతి పండగల్లోనూ, అడుగులోనూ మన సంస్కృతినాగరికత విశిష్టతా పరిమళాలు గుబాళిస్తుండేవి. మన కదలికలోనూ, మాటల్లోనూ సభ్యతాసంస్కారాలు వినయగౌరవభావాలు తొణికిసలాడుతుండేవి. వాటి స్థానంలో ఇప్పుడు డిస్కో, కేబరీ, క్లబ్ డ్యాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకోవడంతో యువత బలైపోతున్నది. ఈ క్లబ్‌లను, పబ్‌లను పాలకులే పెంచిపోషిస్తున్నారని చెప్పొచ్చు. ఆదాయం పెరుగుతుండవచ్చునేమోకానీ జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. సమాజంపై విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతికి చరమగీతం పాడేందుకు రాజకీయాలకు అతీతంగా పాలకులే నడుం బిగించాలి. క్లబ్బుల్లో అంగాంగప్రదర్శనలు, ఈ మత్తు వినియోగం తదితర అనైతిక వ్యాపారాలపై ఉక్కుపాదం మోపాలి. మాదకద్రవ్యాల వ్యాపారంలో భాగస్వాములైన వారిలో పాత్రధారులనేకాకుండా వెనుక ఉన్న సూత్రధారులను కూడా బయటపెట్టాలి. ఎంతటి పెద్దవారు ఇందులో భాగస్వాములైనా తిరుగులేని సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి శిక్షలు వేయిస్తేనే ఈ విషసంస్కృతులకు కొంతమేరకైనా అడ్డుకట్టవేయగలుగుతాం.

ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులతో ప్రేమ జనించదు.



రహీమ్ ఖాన్

# అదుపు తప్పిన ర్యాగింగ్.. అడ్రసు లేని చట్టం

తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణ ప్రత్యక్ష సాక్షులుఉండే అవకాశంలేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందుకే కోర్టులో రుజువుకాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు.

దామెర్ల సాయిబాబ

ర్యాగింగ్‌ని నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని పాలక పెద్దలు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం, జంకు పోగొట్టేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీ అడుగుపెట్టే విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్ధాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు ఈసంస్కృతిని మరింత రెచ్చగొడుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ర్యాగింగ్ అనండి, లేక వేధింపులు అనండి సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. తాజాగా వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్, వేధింపులతో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థి ప్రీతి ఆత్మహత్యకు ప్రయత్నించడం చర్చకు తెరలేపింది. తన సీనియర్ వేధింపులకు గురి చేస్తున్నాడని బుధవారం ఉదయం ఒక ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సీనియర్ విద్యార్థి వేధింపులే కారణమని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై నలుగురు సభ్యులతో కమిటీని వేసినట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి వెల్లడించారు. ఆ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని, అయితే ర్యాగింగ్ జరగలేదని ఆయన అంటున్నారు. ఆరోపణలకు గురైన సీనియర్ విద్యార్థిని శుక్రవారం అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ చెప్పారు. అవమానకరంగా మాట్లాడడం కూడా ర్యాగింగ్ కిందకు వస్తుందని వాట్సాప్‌లో చాటింగ్‌లు అన్నీ చూసిన తర్వాత నిర్ధారణకు వచ్చామని సిపి వెల్లడించారు. ర్యాగింగా, వేధింపులా ఏదైనా అంత ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతి ప్రాణాలు తీసుకునే స్థాయికి చేరిందంటే పరిస్థితులను అర్థం చేసుకోవాలి. సాధారణంగా పీజీ స్థాయిలో ర్యాగింగ్ చేసే సంప్రదాయం లేదనే వాదన వాస్తవమే కావచ్చు. పీజీలో ర్యాగింగ్ లేక పోయినా వేధింపులకు మాత్రం కొరత ఉండదు. గతంలో కూడా ప్రధానంగా వైద్యవిద్యలో ఉన్నత స్థాయిలో వేధింపుల విషయంలో ఎన్నోసార్లు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుత సంఘటనలో బాధితురాలు తన సీనియర్ వేధిస్తున్నాడని తన తండ్రికి ఎప్పటికప్పుడు చెప్పుకొంటూనే ఉంది. ఒక దశలో తట్టుకోలేక ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసింది. ఇద్దరిని పిలిపించి కౌన్సిలింగ్ చేసి, వేరు వేరు చోట డ్యూటీ వేసి ప్రిన్సిపాల్ పంపారట. ఆమెకు టెన్షన్ మరింతగా పెరిగిపోయిందని సమాచారం. ఆమె భవిష్యత్తుపై భయాందోళనకు గురైనట్టు చెప్తున్నారు. ప్రస్తుతం ఆమె నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. గతంలో వరంగల్‌లో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్‌కు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్ గాంధీ వైద్యశాలలో మరొక విద్యార్థి ఆత్మహత్య కూడా ఈ కోవకు చెందిందే. ర్యాగింగ్‌కు, వేధింపులకు వెరసికొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెబుతున్నారు. అప్పట్లోనే దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే ఉజ్వలభవిష్యత్ ఉన్న మరిన్ని ప్రాణాలుబలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్రం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్రప్రభుత్వాలను, దేశంలోని విశ్వవిద్యాలయాలకు, ప్రొఫెషనల్ విద్యా సంస్థలకు లేఖలురాసింది. అప్పట్లోనే ఆరురాష్ట్రాలు ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకుచట్టాన్ని తీసుకువచ్చాయి. 1997 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. శిక్షలు కూడా కఠినంగానే ఉన్నాయి. అయినా ఇది ఆగడంలేదు. ర్యాగింగ్ పేరుతో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తమతోటి విద్యార్థినిపై తొమ్మిది మంది సీనియర్లు పైశాచికంగా ప్రవర్తించిన తీరు ఇప్పటికీ విద్యార్థిలోకం మరిచిపోలేకపోతున్నది. ఉత్తర భారతదేశంలో కూడా ఈ రాక్షసక్రీడ అనేక ప్రొఫెషనల్ కాలేజీల్లో కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు కళాశాలల ఆవరణలుదాటి బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లలో తదితర పబ్లిక్ ప్రదేశాల్లో కూడా ప్రవేశిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహ్యం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. ఇది ఎంతవరకు వెళ్లిందంటే తమ కాలేజీకి చెందిన జూనియర్ కాకపోయినా, ఏ కాలేజీలో చదువుతున్నా తమకు ర్యాగింగ్ చేసే హక్కు ఉన్నట్లుగా కొందరు యువకులు వ్యవహరిస్తున్నారు. గతంలో ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కాలేజీకి వెళ్లివస్తుండగా ఇబ్రహీం బాగ్ వద్ద మరొక కాలే జీకి చెందిన విద్యార్థులు ఆపి ర్యాగింగ్ చేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుల్లో నలుగురిని పోలీసులు అరెస్టు చేసికేసులు పెట్టారు. ర్యాగింగ్ రోడ్ల మీదకు వచ్చిందన దానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇక ఈ జాడ్యం కొన్ని ప్రాం తాల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థుల్లో కూడా ప్రవేశించింది. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో ఇంటర్మీడియేట్ విద్యార్థిని ఈ ర్యాగింగ్ వేధింపులను భరించలేక, బయటకు చెప్పుకోలేక పురుగు మందులు తాగి ఆత్మహత్యాయత్నం చేస్తే ఆగమేఘాలపై ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఇలా ఎన్ని ఆదేశాలు ఇచ్చినా, ఎంతటి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నా ఇది ఆగడం లేదు. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న కొందరి వింతపశువుల వికృత చేష్టలకు బలైపోతే ఆ గర్భశోకం వర్ణనాతీతం. రకరకాల మనస్తత్వంగల మనుషులుంటారు. కొందరు ఒంటరిగా ఉండడా నికి ఇష్టపడతారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలను కుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు. కానీ సున్నిత హృదయులు ఏ చిన్న అవమా నాన్ని తట్టుకోలేరు. తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాల తోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి కూడా ఉంటుంది. కొందరు సీనియర్ల వికృత చేష్టలకు విభిన్న రకాల్లో స్పందన ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని అదేపద్ధతిలో మరో కరిపై కూడా ర్యాగింగ్ ప్రయోగం చేయడంతో స్వాభిమానంతో ఆత్మహత్యలులాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ఏదిఏమైనా యుక్తవయసులో ఉన్నసున్నిత మనస్తత్వంగల కొందరు యువతీ యువకులు ఈ రాక్షసక్రీడను భరించలేకపోతున్నారనేది వాస్తవం. గతంలో తమిళ నాడులోని రాజముత్తయ్య మెడికల్ కాలేజీలో జరిగిన సంఘట నపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంత ఫలితాలను ఇచ్చాయనే చెప్పొచ్చు. మద్రాస్ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్స లర్ కుమారుడినే ర్యాగింగ్ చేస్తూ సీనియర్ విద్యార్థి ఏకంగా హత్యచేశాడు. ఈ కేసు పరిశీలిస్తే చిన్నవిషయమైనా పట్టుదలకు పోతే ఎలాంటి విపత్కర పరిణామాలకు దారి తీస్తుందో అవగత మవుతుంది. 1996 నవంబరు ఆరో తేదీన జాన్ డేవిడ్ అనే విద్యార్థి తన జూనియర్ అయిన వైస్‌ఛాన్సలర్ కుమారుడిని తన రూమ్‌కు తీసుకువెళ్లి ర్యాగింగ్‌లో భాగంగా తన రికార్డుబుక్ రాయమని ఆదేశించాడు. తాను వైస్‌ఛాన్సలర్ కుమారుడిని అయినందున తనను ఏమీచేయలేడనే ధైర్యంతో రికార్డు బుక్ రాసేందుకు నిరాకరించాడు. దీంతో తానుసీనియర్‌గా చెప్తున్నా ఆదేశాలను పాటించలేదనే పట్టుదల, అహం డేవిడ్‌లోపెరిగిఆగ్రహం అవధులు దాటి హత్యకు దారితీసింది. తిరుగులేని సాక్ష్యాలతో అక్కడిపోలీసు యంత్రాగం నిందితుడిని న్యాయస్థానం ముందు నిలబెట్టింది. గొప్ప వైద్యుడై పేరుప్రతిష్ఠలు సంపాదించి పెడతాడని ఆశలుపెంచుకున్న తల్లిదండ్రులను దృష్టిలోఉంచుకొని మరణశిక్షను వేయడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిస్తూ 28 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు. ఇది ఆనాడు తమిళనాడులో సంచలనం కలిగించడంతోపాటు విద్యార్థిలోకంలో భయాన్ని సృష్టించింది. ర్యాగింగులు తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణప్రత్యక్ష సాక్షులుండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందుకే కోర్టులో రుజువు కాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకో గలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు. ●

## ఒక్క మాట

# పోలీసు, ఉద్యోగ వ్యవస్థలు మారితేనే అసలైన ప్రజాస్వామ్యం

తిరుమలశెట్టి సాంబశివరావు

మనకు స్వాతంత్య్రం లభించి 75 సంవత్సరాలు గడిచినా ప్రజాస్వామ్యంలో అవసరమైన స్వతంత్ర భావాలు మన సమాజంలో ఇంకా ఏర్పడలేదు. ప్రజలేమో నాయకుడు తమ వాడైతే ఎన్ని తప్పుడు పనులు చేసినా గుడ్డిగా సమర్థించడం, ప్రజలు పూర్తి మెజార్టీ ఇచ్చారు గనుక ఏ పని చేయడానికి అయినా లైసెన్స్ ఇచ్చినట్లు అధికార పక్షం విర్రవీగటం, అధికారులేమో పాలక పార్టీకి వత్తాసు పలకడం, వారికి తెలియని సమాచారం కూడా అందించడం ఎక్కువైంది. ముఖ్యంగా సమాజంలో శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసుశాఖ నిర్వీర్యమైపోతుంది. తాజాగా గన్నవరంలో పోలీసులపై విధ్వంసకారుల దాడి. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలు ఆడిందన్న సామెతలా అక్కడ పోలీసులే నేరస్తులను బతిమాలటం, వారి చేతిలో రాళ్లదెబ్బలు తినే దుస్థితి ఎందుకు వచ్చింది? గన్నవరంలో ఆ రోజు ఉదయం నుండే పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్న స్థితిలో టిడిపి ఆఫీసుపై దాడి సమాచారంతో, తగిన సిబ్బందితో వెళ్లి విధ్వంసాలు, దాడికి పాల్పడుతున్నవారు ఏ పార్టీ అయినా టియర్‌గ్యాస్, లాఠీచార్జ్ వంటి కఠిన చర్యలు తీసుకొని వుంటే ఇలా బరితెగించే సాహసం చేయరు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్తులని ఫ్రెండ్స్‌లా బుజ్జగించడం కాదు, బాధితులకి, నిర్దోషులకి ఫ్రెండ్స్‌గా నిలవడం. వీడియో సాక్షిగా కనిపిస్తున్నా దోషులను అరెస్ట్ చేయకుండా బాధితులపైనే కేసులు పెట్టడం మరో జోకు. అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు పైవారి ఒత్తిడితో ప్రతిపక్ష నేతలు, అమాయకుల మీద



లాఠీలు ఝుళిపించడం కాదు. అసలు నేరస్తులపై చూపాలి. ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత విద్యలతో ప్రజలకి మార్గదర్శకంగా ఉండవలసిన వారు కులపిచ్చితోనో, ప్రమోషన్లకోసమో, మరో కారణంతోనో పదవిపోతే ఎందుకూ చెల్లని, ఏ అర్హతలేని పాలక పెద్దల అక్రమ చర్యలని సమర్థిస్తున్నందువల్లే. సైనికుల వలె, పోలీసులూ నిత్యం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నా ప్రజల్లో తగిన గుర్తింపు లేదు. ఈ రాజకీయ నేతల వైభోగం ఐదు సంవత్సరాలే. అక్రమాలకి పాల్పడే వారి జాతకాలు ప్రభుత్వ యంత్రాంగం చేతిలోనే ఉంటాయి. పైగా పాలక పెద్దలు ఏదైనా అక్రమ చర్యలకు పాల్పడితే కట్టడి చేయడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. మహా అయితే బదలీ చేస్తారు. పాముకి పాలు పోసినట్లు, రౌడీలు, నేరస్తులకు ఇలా ఊతమిస్తే భస్మాసుర హస్తంలా భవిష్యత్తులో సమాజానికి, వారికి వారి కుటుంబాల భద్రతకూ ముప్పేనని గ్రహించాలి. కనుక ఉద్యోగ సంఘాలు జీతభత్యాలే గాక, ఇటువంటి సమస్యలపై చర్చించుకొని ప్రభుత్వ పెద్దల అక్రమాలకు తమ పరిధిలో తోడ్పడకుంటే చాలు. అమెరికా, బ్రిటన్, యూరప్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వ యంత్రాంగం స్వతంత్రంగా, ఎంతో బాధ్యతగా చట్టప్రకారం నడుచుకుంటుంది. అమెరికా అధ్యక్షుడికి ప్రపంచ పోలీసు అని పిలిచేటంత సర్వాధికారాలున్నాయి. అటువంటి అధ్యక్షుని కూతురికి కూడా ఒకసారి రోడ్డు రూల్స్ పాటించలేదని పోలీసులు జరిమానా విధించారట. అక్కడచట్టం ముందు అందరూ సమానమే. (రూల్ ఈజ్ ఫర్ ఆల్. ఇక్కడేమో రూల్స్ ఆర్ ఫర్ ఫూల్స్ అంటారు) కనుక ఇకనైనా ఉద్యోగ, పోలీసు వ్యవస్థలు చట్టప్రకారంగా, సక్రమంగా వ్యవహరిస్తేనే మనది నిజమైన ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుంది. ●

## ప్రజావాక్కు



### పెరుగుతున్న అసమానతలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023లో విడుదల చేసిన సర్వైవల్ ఆఫ్ ఆది రిచెస్ట్ ది ఇండియా సప్లిమెంట్ అనబడే నివేదికలో మనదేశంలో నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై పలు ఆసక్తికర, ఆశ్చర్యకర విషయాలువెల్లడయ్యాయి. అత్యంత సంపన్నులు, కడుపేదలమధ్య పెరుగుతున్న అగాధాలతో ప్రపంచ జనాభాలో అధికశాతం ఆకలి చావుల అంచున నిలబడ్డారని తేల్చింది. 2021ఆర్థికసంవత్సరం అంతానికి భారతదేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద 40.5 శాతం సంపద మూలుగుతుండగా, 50 శాతం పేదల వద్ద మూడు శాతం సంపద మాత్రమే ఉందని తెలుస్తున్నది. దేశంలోని 10 శాతం అత్యధిక ధనవంతుల నుంచి జిఎస్టీ పన్ను కేవలం మూడు శాతం వసూలవుతుండగా, 50శాతం దిగువ వర్గాల బడుగుల నుంచి 64శాతం వసూలుఅవుతున్నట్లు సదరు నివేదిక వెల్లడించింది. దేశంలోఉన్న బిలియనీర్ల నుంచి 20 శాతం పన్నులు వసూలు చేయగలిగితే ఆ డబ్బుతో 50లక్షల పాఠశాల ఉపాధ్యాయులకు ఒక యేడాది వేతనాలు ఇవ్వవచ్చని అంచనా వేశారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూ సర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమి రికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యుల మధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది. పోలీసుస్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో ఆర్జీలుభూమిసమస్యలకు సంబంధించినవేకావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహకశక్తులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి సమగ్ర సర్వే జరుపుతామని శాసనసభలో, బయటఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

### పశువులతో ప్రమాదం

కుక్కల దాడిలో పసిబాలుడు ప్రాణం కోల్పోవడంతో రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అదే తరహాలో రాష్ట్రంలో పందులు గ్రామాలలో అపరిశుభ్రతను సృష్టిస్తున్నాయి. కోతులు కూడా రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను స్థానికంగా అధికారులు వెంటనే పరిష్కరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఎడతెగని యుద్ధానికి యేడాది పూర్తి

ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్యగా మొదలైన తగాదా పూర్తిస్థాయి యుద్ధంగా రూపు సంతరించుకొని నేటికి అంటే మార్చి 24కి యేడాది పూర్తి చేసుకుంది. కనుచూపు మేరలో ఆగే సూచనలు కాదు కదా తగ్గే సూచనలు కూడా లేవు. ప్రపంచ ఆర్థిక స్థితికి అపారనష్టం కొనసాగుతోంది. ఉక్రెయిన్‌వెనుక అమెరికా, నాటో దేశాలు బహిరంగంగానే నిలుచున్నాయి. ఉక్రెయిన్ యుద్ధభూమిలోకి సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడే ప్రత్యక్షమై రష్యాకు వ్యతిరేకంగా తన పూర్తి మద్దతు తెలియచేశాడు. రష్యా ఒంటరిగా కనబడుతున్నా దాని వెనుకచైనా, ఇరాన్, ఉత్తర కొరియా తాము న్నామంటూ స్పష్టంగానే తెలియచేస్తున్నాయి. అటుతిరిగీ, ఇటు తిరిగీదెబ్బ మాత్రంప్రపంచ దేశాలన్నింటికీ గట్టిగానేతగులుతోంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధనం రూపంలో కొరత ననుభవిస్తున్నాయి. రష్యా చుట్టుపక్కలదేశాల్లో వ్యాపిస్తూ నాటో కూటమి ఆ దేశాన్ని అభద్రాభావంలోకి నెట్టింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### బయో ఏషియా చక్కని వేదిక

ఫార్మా, లైఫ్‌సైన్స్ రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రపంచదేశాలకు చాటేందుకు, ఔషధ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు బయో ఏషియా సదస్సు చక్కటి వేదిక కానుంది. హైదరాబాద్ వేదికగా మూడు రోజులపాటు సాగనున్న ఈ సదస్సులో 50దేశాలనుంచి మూడువేల మందికిపైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. కరోనా తర్వాతప్రపంచ దేశాలన్నీ ఫార్మా లైఫ్ సైన్సెస్ రంగాల్లో భారత ప్రాముఖ్యతను గుర్తించాయి. ప్రపంచ టీకా రంగానికి హైదరాబాద్ ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. ఇక్కడ పెట్టుబడులను పెట్టేందుకు ఔషధ సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నాయి. ఈ సదస్సుతో ఔషధ రంగం కొత్త ఊపుతో మరింత బలోపేతం కానుంది. ఔషధ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున ఎందరో విద్యార్థులు ఫార్మా విద్య అభ్యసించేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్రప్రభుత్వం పెట్టినషరతులతోరాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకుమీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకువెళ్తూనేఉంది. ఈప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తవుతుందని, ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుది.

-కె.నారాయణ, విజయవాడ

# చిన్నారుల బతుకులు కుక్కలు చింపిన విస్తరేనా?



పూసాల సత్యనారాయణ

ఇందు గలడు అందు లేడని సందేహం వలదు ఎందెందు వెతికినా అందందే గలడు' సుమీ' జర భద్రం బిడ్డో! అన్న చందంగా ఉంది భాగ్యనగరంలో రోడ్లపై విచ్చలవిడిగా విహరించే వీధి కుక్కలు మూకుమ్మడిగా విజృంభించి చిన్నారులపై పడి విచక్షణారహితంగా పిక్కలు తీస్తుంటే వారు చేసే ఆర్తనాదాలు అరణ్యరోదనలే అయ్యాయి. హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం అందరికీ ఆందోళన కలిగించింది. విశాఖ పట్నంలో ఒకఇంటి ముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి ముఖం నుండి కాలి గోటి వరకు దాదాపు రెండు వందల యాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరడంతో చిన్నారి పొట్ట నుంచి పేగులు కూడా బయట పడ్డాయి. ఇలా పసి ప్రాణాలను బలి తీసుకుంటున్న వీధి కుక్కల నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు ఉంటే ఒట్టు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎవరు ఏమిచ్చినా ఓదార్పు మాటలు చెప్పినా ప్రాణాలు తిరిగి రావు కదా! తల్లిదండ్రుల గర్భశోకాన్ని కూడా తీర్చలేవు. వైద్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో గత యేడాది జనవరి నుండి నవంబరు వరకు 1,68,367 మంది కుక్కకాటుకు గురయ్యారని తెలుస్తుంది. కేవలం హైదరాబాద్ నగరంలో 6.5 లక్షల కుక్కలు ఉన్నాయి. అవి రోజుకు సుమారు 400 మందిని కాటు వేస్తున్నాట్లు తెలుస్తుంది. అలాంటి బాధితులు యాంటీ రేబిస్ సూదిమందు కోసం వస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గమనించాలి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) గణాంకాల ద్వారా తెలుస్తుంది. మొత్తం మీద అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే 17,361 నమోదు కాగా, వాటిలో పెంపుడు కుక్కల కాటు కారణంగా 29 శాతం మంది గాయపడుతున్నారు. ఇంతలా జరుగుతుంటే మునిసిపాలిటీ సంబంధిత సిబ్బంది, అధికారులు తమాషా చూస్తున్నారా? గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కల నుండి రక్షణ కల్పించిన చర్యలు మచ్చుకైనా కానరావు. 71 శాతం మంది వీధికుక్కల కాటుతో బాధపడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉంటున్నారు? పరిపాలన యంత్రాంగం అవినీతి మత్తులో తేలి



యాడుతూ ఉందా! ఎందుకు చలనం లేదు? పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడా? ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు కుక్కలను పట్టుకున్నవాళ్లు జంతుప్రియులు ఇచ్చిన డబ్బులకు ఆశపడి పక్కగల్లీలో ఒదిలిపెడుతున్నట్లు వార్తలు మార్మోగుతున్నాయి. ఇది సిబ్బంది చేసేనిర్వాకం. జంతువులను ప్రేమించే వారు తోటి మానవుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటే మానవత్వం పరిమళించదా! అదే ప్రేమ అనాథలపై చూపితే మానవీయ విలువలు చిగురులు తొడుగునా! నడిరోడ్డుపై మనుష లను వెంటాడి నరుకుతుంటే రక్తం వరదలై పారుతుంటే రక్షించే బదులు వీడియో తీస్తారా! ఇది మనుషులు చేసే పనేనా! ఇంకెప్పుడు మారేది మనిషి? వీధి కుక్కల సంఖ్య గణనీయంగా తగ్గిస్తే భారీ ఎత్తున మందులు సమకూర్చే అవసరం ఏముంది? కుక్క కాటుతో వచ్చే రేబిస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతంగా భారత దేశంలోనే ఉన్నాయని పాలకులకు తెలియదా! ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులోకి తెచ్చారా? అదీ లేదు. తెలంగాణలోనే 25 లక్షల వరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే ఐదు లక్షల 75వేల వరకు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు చెప్పడమే సరిపోయింది. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డులు చెప్తున్నా అదివాస్తవానికి ఎంతోదూరం. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియకు కళ్లెం వేయడానికి స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినప్పటికినీ బూడిదలో పోసిన పన్నీరే ఎందుకు అయింది! మందుల కొనుగోలులో అవినీతి చోటు చేసుకొని బాధితులకు అందుబాటులోకి రావడం లేదు. ప్రసార మాధ్యమాలలో కుక్కల బెడద సంచలనం సృష్టించినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి హంగామా చేస్తారు. ఆ తర్వాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. ఇదీ మన సర్కారీ తీరు. మున్సిపాలిటీలు పంచాయతీలు త్రికరణశుద్ధిగా పనిచేస్తే వీధి కుక్కల బెడద ఉండేనా! అవినీతి, లంచగొండితనం, స్వార్థం, దురాశ ప్రభుత్వ ఉద్యోగులలో కరడుగట్టి ఉన్నది అది సోషల్ మీడియా ద్వారా ప్రజలందరూ వీక్షించుతూనే ఉన్నారు. అంకితభావం నిజాయితీ పాలకుల మాటల్లో తప్ప ప్రభుత్వ చేతల్లో మాత్రం అగుపడదు. ఎన్ని చట్టాలు ఉన్నా అమలు చేయకుంటే అన్నీ సున్నా. ఒక దిక్కు ప్రభుత్వసంక్షేమ పథకాలు పత్తాలేకుండాపోతుంటే సందట్లో సడేమియాలా ఈవీధి కుక్కల బౌబౌలు ఒకటి. మనుషుల పుట్టుక కన్న మా సంఖ్యనే ఎక్కువని రోడ్లపై సైనికుల్లా పరేడ్ చేస్తూ రుజువు చేస్తున్నాయి. కరోనాను తరిమి కొట్టిన ప్రభుత్వం కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించలేదా? పాలకులు ఈ సమస్యపై దృష్టి పెట్టి ఛాలెంజ్‌గా తీసుకొని కుక్కలు చేసే ఆగడాల నుండి ప్రజలకు రక్షణ కల్పిస్తారని ఆశిద్దాం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాక్ అఫ్ఘాన్ తోర్ఖామ్ సరిహద్దుమూసివేత
## వందలాదిగా నిలిచిపోయిన రవాణా ట్రక్కులు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** పాకిస్థాన్ అప్ఘనిస్తాన్ దేశాలమధ్య పరిహద్దుగా ఉన్న తోర్ఖామ్ చెక్‌పోస్టును గడచిన ఐదు రోజులుగా మూసివేయడంతో ఎగుమతిదారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సరిహద్దు వివాదాల ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ గడచిన ఐదురోజులుగా ఈ చెక్‌పోస్టును మూసివేసింది. దీనితో సుమారు ఏడువేలకుపైగా ట్రక్కులు అప్ఘన్‌సరిహద్దు మీదుగా వెళ్లలేక నిలిచిపోయాయి. ఫలితంగా కోడిగుడ్లు, ఇతర పౌల్ట్రీ ఉత్పత్తులతోపాటు పండ్ల రసాలు, కూరగాయలు, పండ్లు వంటివి మొత్తం ట్రక్కుల్లోనే నిలిచిపోవడంతో ఇవన్నీ కూడా చెడిపోయే ప్రమాదం ఉందని ఎగుమతిదారుల సమాఖ్య ఆరోపిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం సరిహద్దు క్రాస్‌పాయింట్‌ను మూసివేయడంవల్లనే ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని వాణిజ్య వర్తకసంఘాలు ఆరోపించాయి. ఒకపక్క ఆప్ఘన్ వైపున ఉన్న సరిహద్దు పాయింట్‌ను ప్రారంభించినా పాకిస్థాన్ అధికారులు మాత్రం తమవైపు క్రాస్‌పాయింట్‌ను ప్రారంభిం చలేదని వర్తకలు ఆరోపిస్తున్నారు. రెండుదేశాలమధ్య ఒకపర్యాయం చర్చలు జరిగిన తర్వాతమాత్రమే ప్రారం భించ నున్నట్లు అదికారులు చెపుతు న్నారు. ఇస్షాద్ మమండ్ మాట్లా డుతూ అప్ఘన్‌వైపునుంచి మాకు ఎలాంటి సమాచారం లేదని, వారివైపు సరిహద్దును ఎందుకు మూసివేసారన్నది చెప్పడంలేదని అన్నారు. ఆదివారం మూసివేసిన చెక్‌పోస్టు మళ్లీ ఎందుకు తిరిగి తెరిచారు వీటివెనుక కారణాలను కూడా తెలియేయాల్సి ఉంద న్నారు. సరిహద్దుప్రోటోకాల్ ప్రకారం రెండువైపులా సమావేశం జరిగిన తర్వాత మాత్రమే ఎలాంటి చర్యలయినా చేపట్టాల్సి ఉంది. అయితే ఏకపక్షంగా ఆప్ఘన్ తమ సరిహద్దుమూసివేసి మళ్లీ తెరుస్తున్నారని పాక్ ఆరోపిస్తోంది. భవిష్యత్తులోకూడా పరస్పరం ఆమో దయోగ్యమైన ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తోర్ఖాం సరిహద్దును ప్రారంబి స్తున్నారన్న సమాచారంతో వందలాదిమంది అప్ఘన్ జాతీయులు మహిళలు చిన్నపిల్లలతో భారీ సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కానీ తీరా తెరవడం లేదని తెలిసి ఎంతో నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం అప్ఘనిస్తాన్‌లో ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. గోదాముల్లోనే తాత్కాలిక వసతులు ఏర్పాటుచేసుకుంటున్నారు. బ్రిటిష్ కాలం నాటి రైల్వే సొరంగాల్లో మరికొందరు తలదాచుకుంటున్నారు. ఎలాంటి వసతులు లేవు. స్థానిక స్వచ్ఛంద సంస్థ వారికి ఆహారం, దుస్తులు, మందులు ఇస్తోంది. ఇలాంటి వాతావరణంలో మహిళలు పూర్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘ కాలంపాటు అత్యంత రద్దీ అయిన ఈ సరిహద్దును మూసివేయడంవల్ల ద్వైపాక్షిక వాణిజ్యానికి గండిపడుతోంది. వందలాదిగా లోడ్ అయిన ట్రక్కులు రెండువైపులా నిలిచిపోయాయి. చికెన్; చేపల డీలర్లు మాట్లాడుతూ తమ లారీలను తాము వెనక్కి పెషావర్‌కు తీసుకుపోయామని, ఈ జాప్యం వల్ల అవిచెడిపోయేప్రమాదం ఉందన్నారు. కూరగాయలు, తాజా పండ్లు, బియ్యం, చక్కెర ఇతర ఉత్పత్తులు ఉన్న ట్రక్కులు రోడ్ పక్కనే నిలిపివేసారు. షాగాయ్ సరిహద్దు పాయింట్‌నుంచి 20 కిలోమీటర్లమేర ట్రక్కులునిలిచిపోయాయని చెపుతున్నారు. ఆప్ఘన్ రాజధాని కాబూల్‌కు డెలివరీ చేయాల్సిన ఉత్పత్తులు రవాణా ఆటంకంతో విపరీత జాప్యం జరిగిన తమకు ఎంతో నష్టం వాటిల్లుతున్నదని ట్రక్కు యజమానులు చెపుతున్నారు. కొందరయితే ట్రక్కుల్లోని ఉత్పత్తులను దోపిడీచేసుకుని తరలించుకు పోతున్నారని, తామేమీ చేయలేకపోతున్నట్లు వాపోయారు. గడచిన ఐదురోజులుగా నిలిచిపోవడంవల్ల, సరిహద్దును మూసివేయడంవల్ల రెండువైపులా వ్యాపారులకు సుమారు ఐదొందల కోట్లు నష్టం వచ్చి ఉంటుందని కస్టమ్స్ ఏజెంట్, కోల్ డీలర్ ఇబ్లాన్ ఆలీ చెప్పారు. ఇలాంటి సమస్యలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దెబ్బ తీస్తాయని ఆయన అన్నారు.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా భారతీయుడు



## మాస్టర్‌కార్డ్ అజయ్‌బంగా నియామకం
## నామినేట్ చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:**భారతీయుల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. ప్రపంచంలోనే మేటి సంస్థలకు పలువురు భారతీయులు సారథ్యం వహిస్తున్నారు. తాజాగా, మరో భారతీయుడు ప్రతిష్టాత్మక పదవికి అడుగు దూరంలో ఉన్నాడు. భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త అజయ్ బంగాను ప్రపంచబ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. బంగా నామినేషన్‌కు ప్రపంచ బ్యాంకు డైరెక్టర్లబోర్డు ఆమోద ముద్ర వేయడం తరువాయి. అన్నీ అనుకున్నట్లు సాగితే ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవిని చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా సిక్కు అమెరికన్‌గా బంగా చరిత్ర సృష్టిస్తారు. 63 ఏళ్ల బంగా ప్రస్తుతం జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. గతంలో మాస్టర్‌కార్డ్ అధ్యక్షుడిగా, సిఇఒగా విధులు నిర్వర్తించారు. 2016లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.
అత్యంత కీలకమైన ప్రస్తుత తరుణంలో ప్రపంచ బ్యాంకును ముందుండి నడిపించగల సామర్థ్యం బంగాకు ఉందని బైడెన్ విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. మూడు దశాబ్దాల పాటు పలు అంతర్జాతీయ సంస్థలను విజయవంతంగా నడిపించిన అనుభవం ఆయన సొంతమని అమెరికా అధ్యక్షుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ మార్పుల అంశం సహా ప్రపంచం ముందున్న ప్రస్తుత అన్ని సవాళ్లను బంగా సమర్థంగా ఎదుర్కోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో ఆయన గతంలో సన్నిహితంగా పనిచేశారు. తాను పదవి నుంచి త్వరలోనే తప్పుకుంటానని ప్రపంచ బ్యాంకు ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మాల్పస్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి 2024 చివరకు ఆయన పదవీకాలం ఉండగా దాదాపు రెండేళ్ల ముందు తప్పుకుంటున్నారు. దీంతో కొత్త అధ్యక్షుడి ఎంపిక అనివార్యమయింది. అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ మార్చి 29 వరకు కొనసాగుతోంది. అనంతరం బోర్డులోని డైరెక్టర్లు ఎవరివైపు మొగ్గుచూపితే వారే అధ్యక్షుడవుతారు.
సాధారణంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అమెరికన్, ఐఎంఎఫ్‌చీఫ్‌గా యూరోపియన్లే కొనసాగుతారు. అయితే మొదటిసారి అమెరికాయేతర వ్యక్తి నామినేట్ కావడం విశేషం. ప్రపంచ బ్యాంకులో అమెరికా అధిక వాటాలను కలిగి ఉంది. బైడెన్ యంత్రాంగంలోని ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ మాస్టర్ కార్డు, జనరల్ అట్లాంటిక్ సంస్థలో వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, హరిత పరివర్తననుశక్తివంతం చేయడంలో సహకరించేలా ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడానికి అజయ్‌ప్రాధాన్యతనిచ్చాడు. ఇవి ప్రపంచ బ్యాంకులో రాబోయే సంవత్సరాల్లో అతని సామర్థ్యాన్ని నడిపించే అనుభవాలు, ప్రాధాన్యతలు అని వ్యాఖ్యానించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
## 11 మంది మృతి
## 10 మందికిపైగా గాయాలు

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** ఛత్తీస్‌గఢ్ బలోదా బజార్ జిల్లా ఖమారియా గ్రామం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ఘటనలో 11 మంది చనిపోయారు. మరో 10 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. స్థానికుల సాయంతో వీరిని ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వైద్యుల సిఫార్సు మేరకు క్షతగాత్రుల్లో కొందరిని రాయ్‌పూర్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇది భటపరా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి లారీ, పికప్ వాహనం ఢీకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పికప్ వాహనంలో ఉన్నవాంతా ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. రెండు వారాల క్రితం కంకేర్ జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను ట్రక్కు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరొక చిన్నారితో పాటు ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి.



## ఈశాన్య భారత్‌ను కాంగ్రెస్ ఏటీఎంలా వాడుకొంది
## ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ఈశాన్య భారత్‌లోని రాష్ట్రాలను కాంగ్రెస్ పార్టీ ఏటిఎంలా వాడుకొందని, అదే బిజెపి మాత్రం అక్కడి 8 రాష్ట్రాలను అష్టలక్ష్మిలా చూస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తాము ఆ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆయన నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతి కోసం బిజెపి చేసిన కృషి ఫలితంగానే ఇప్పుడు రాష్ట్రంలో 1958 ఆర్మ్‌డు ఫోర్సెస్ చట్టాన్ని తొలగించామని వెల్లడించారు. మీ ప్రజలను మీరు నమ్మకపోతే దేశాన్ని పాలించలేరు. వారి సమస్యలను గౌరవించి పరిష్కరించాలి. మొదట్లో ఈశాన్య భారతంలో వేర్పాటు రాజకీయాలు జరిగేవి. మేము వాటిని పాలన ఆధారంగా జరిగేలా నిర్ణయించాం. బిజెపి మతం లేదా ప్రాంతం ఆధారంగా ప్రజలపై వివక్ష చూపదు అని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కేవలం రాజకీయ అస్థిరత్వం మాత్రమే నాగాలాండ్‌లో ఉండేదని ప్రధాని అన్నారు. ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా ఈశాన్య భారత్‌ను పాలించేవారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కేటాయించిన నిధులను కాంగ్రెస్ హయాంలో మళ్లించేవారని విమర్శించారు. ఢిల్లీ నుంచి దిమాపూర్ వరకు వారసత్వ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చేవారని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మాత్రం ఈ రాష్ట్రానికి శాంతి, పురోగతి, శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తోందని మోడీ వెల్లడించారు. సాంకేతికతను వినియోగించుకుని బిజెపి ప్రభుత్వం అవినీతికి కళ్లెం వేసిందన్నారు. దీనిలో భాగంగనే ఢిల్లీ నుంచి వచ్చే సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ అవుతుందన్నారు.

## ఫిలడెల్ఫియా స్కూలువద్ద కాల్పులు
## ఏడుగురికి తీవ్ర గాయాలు

**ఫిలడెల్ఫియా,ఫిబ్రవరి 24:** ఫిలడెల్ఫియా స్కూలులో జరిగిన కాల్పుల్లో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. మరో ఐదుగురు పిన్నవయస్కులే ఉన్నట్లు తేలింది. సాయంత్రం ఆరుగంటల తర్వాత స్ట్రాబెర్రి మాన్సన్ పరిసరాల్లోనే ఈ కాల్పుల శబ్దం వినిపించిందని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిలో రెండేళ్లచిన్నారిపరిస్థితి స్థిరంగా ఉందని చెపుతున్నారు. ఐదుగురు బాలురు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రిలోచేర్చారు. 31 ఏళ్ల మహిళ కూడా వీరిలో ఉందని పోలీసులు తెలిపారు. కాల్పులుజరపడానికి గల కారణాలు మాత్రం తెలియడంలేదు. ఫిలడెల్ఫియా స్కూలుబోర్డు అధ్యక్షుడు రెగినాల్డ్ స్ట్రీటర్ మాట్లాడుతూ స్కూలు బయట కాల్పులుజరిగాయని, ఎలిమెంటరీ స్కూలు సమీపంలో ఈసంఘటన జరిగిందని స్కూలు పూర్తయిన తర్వాతనే కాల్పులుజరిగాయని ఆయన వివరణ ఇచ్చారు.

# ఇండోనేసియా రేవులో తొలిసారి సబ్‌మెరైన్ నిలిపిన భారత్!



**జకర్తా, ఫిబ్రవరి 24:** దక్షిణ చైనా సముద్రంపై పెత్తనం కోసం ప్రపంచ దేశాలతో చైనా వివాదం ముదురుతున్న సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఆసియా దేశాలతో సంబంధాలను భారత్ బలోపేతం చేసుకుంటోంది. భారత్‌కు చెందిన ఓ సబ్‌మెరైన్ తొలిసారి ఇండోనేషియాలోని రేవులో లంగరేసింది. దాదాపు 3వేల టన్నుల బరువైన 'ఐఎన్ఎస్ సింధుకేసరి' సుందా జలసంధి మీదుగా జకర్తా చేరుకొంది. భారత యుద్ధ నౌకలు, ఇండోనేషియా, ఇతర ఆసియా దేశాలను తరచూ సందర్శిస్తుంటాయి. కానీ ఒక సబ్‌మెరైన్‌ను భారత జల సరిహద్దులకు దూరంగా మోహరించడం ఇదే మొదటిసారని నౌకాదళ సీనియర్ అధికారులు వెల్లడించారు. భారతన-ఇండోనేషియా యేటా రెండు సార్లు సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తాయి. గతేదాది డిసెంబర్‌లో కూడా వీటిని నిర్వహించాయి. ఇరు దేశాలు వ్యూహాత్మక, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకొంటున్నాయి. ఈ క్రమంలోనే 2018లో రక్షణ సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి. 2018లో ఐఎన్ఎస్ సింధు కేసరికి రూ.1,197 కోట్లు వెచ్చించి రష్యాలో పలు అత్యాధునిక సౌకర్యాలను కల్పించి జీవితకాలం పొడిగించేందుకు చర్యలు తీసుకొన్నారు. దీంతో పాటు మరో నాలుగు సింధుఘోష్ శ్రేణి, హెచ్‌డి డబ్ల్యూ శ్రేణి సబ్‌మెరైన్లలో కూడా ఇటువంటి చర్యలు చేపట్టారు. చైనా వేధింపులకు ప్రధాన బాధిత దేశాల్లో ఫిలిప్పీన్స్ కూడా ఒకటి. ఈ దేశానికి చెందిన 21 మంది సైనిక సిబ్బందికి ఇటీవలే నాగ్‌పూర్‌లో బ్రహ్మోస్ తయారీపై భారత్ శిక్షణ ఇచ్చింది. సముద్ర తీరాల్లో మోహరించే యాంటీషిప్ శ్రేణి బ్రహ్మోస్‌ను త్వరలోనే ఫిలిప్పీన్స్‌కు భారత్ సరఫరా చేయనుంది.

## తొలిమహిళా రాష్ట్రపతి ప్రతిభాసింగ్ భర్త కన్నుమూత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారత తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్‌భర్త దేవీసింగ్ షెకావత్‌కన్నుమైసారు. ఆయన వయసు 89 సంవత్సరాలు, రెండురోజులక్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. దీనితో ఆయనను పూణె లోని కెఇఎం ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలోచికిత్స పొందుతూ ఆయన ఈ ఉదయం 9.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ రోజు సాయంత్రం ఆరు గంటలకు పూణెలో ఆయన అంత్యక్రియలను నిర్వహించ నున్నారు.



దేవీసింగ్ షెకావత్ ఎమ్మెల్యేగా కూడా చేసారు. అమ్రావతి నియోజకవర్గంనుంచి 1985లో ఎమల్యేగా గెలిచారు. ఆయన గొప్ప విద్యావేత్తకూడా. 1972లో ముంబయి యూనివర్శిటీనుంచి ఆయన పిహెచ్‌డిచేసారు. అమ్రావతి తొలిమేయర్‌గాకూడా ఆయన పనిచేసారు. భారత దేశ తొలి జెంటిల్మన్(మహిళా రాష్ట్రపతి భర్త)గా ఆయన రికార్డుల్లోకి వచ్చారు. ఆయన మృతిపట్ల రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

# జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** కేరళ కేంద్రంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అదికారులు దాడులునిర్వహించారు. పశ్చిమాసియా దేశాలు, భారత్‌లలో అనేక బంగారు ఆభరణాల షోరూమ్‌లను నిర్వహిస్తున్న ఈ సంస్థ ఇటీవలే జారీచేసిన 2300 కోట్ల ఐపిఒనును ఉపసంహరించుకుంటున్నట్లుప్రకటించింది. కేరళ త్రిశూర్‌కేంద్రంగా ఉన్న ఈ చైన్‌షోరూమ్‌లలో అనేక చోట్ల సోదాలునిర్వమించింది. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం ఉల్లంఘనకు పాల్పడిందన్న ఆరోపణలపైనే ఈ దాడులుజరిగాయి. అంతేకాకుండా దుబాయికి హవాలా సాయంతో నిధులు బదలీచేసిందని అభియోగాలున్నాయి. ఈ జ్యూయెలరీ మార్ట్ ఉన్న ఐదు ప్రాంతాల్లో దాడులునిర్వహించింది. వాటిలో కంపెనీ సిఎండి 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో శోభా సిటీలో ఉన్న నివాసాన్ని కూడా సోదాచేసారు. మొత్తం 300 కోట్లకుపైబడిన హవాలా లావాదేవీలను గుర్తించినట్లు తేలింది. ఇందుకుసంబంధించి 305 కోట్ల విలువైన ఆస్తులు ఇతరపత్రాలను జప్తు చేసింది. డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ ఫరికరాలు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా సేకరించిన ఆధారాలను ఇంటరాగేషన్‌కు ముందు పరిశీలనచేసినట్లు తేలింది. ఈవారంలోనే జోయాలుక్కాస్ తన 2300 కోట్ల ఐపిఒను విత్‌డ్రాచేసుకుంది. సెబీ వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన వివరాలుకూడా వచ్చాయి. తన ఆర్థికఫలితాలను ప్రకటించేముందు కొన్ని సవరణలు, మార్పులు, పునఃపరిశీనలలుచేయాల్సి ఉందని స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్‌కు ముందు సమగ్రపరిశీలన అవసరమని జోయాలుక్కాస్ సిఇఒ బేబీజార్జ్ చెప్పారు. ఐపిఒకు మళ్లీ దరఖాస్తుచేయాలనే ముందు ఉపసంహరించామని తెలిపారు. మార్కెట్ స్థితిగతులకు అనుగుణంగా ముందుకుపోతామని సిఇఒ చెప్పారు. 2022లో కంపెనీ తన డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసింది. పబ్లిక్ ఇష్యూద్వారా నిధులుసేకరించనున్నట్లు వాటిలో పొందుపరిచింది. 2022 మార్చి ముసాయిదా వివరాలప్రకారం కంపెనీ ఐపిఒ కొన్ని రుణాలను చెల్లించడంతోపాటు కొత్తస్టోర్లను తెరిచేందుకు వినియోగిస్తారు. దేశంలో మొత్తం 68 నగరాల్లో 85 షోరూంలు నిర్వహిస్తున్న ఇపుడు ఇడి నజర్‌పడింది.

# గుజరాత్ అమృత్‌కాల్ బడ్జెట్
## 916.87 కోట్ల మిగులుతో రాష్ట్ర బడ్జెట్

**గాంధీనగర్,ఫిబ్రవరి 24:** గుజరాత్‌ప్రభుత్వం 3.01 లక్షలకోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికి సంబంధించి కొత్త కొత్త ప్రాజెక్టులు కూడా బడ్జెట్‌లోప్రకటించింది. 2022 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగానే బిజెపి ప్రభుత్వం తమ బడ్జెట్‌ను రూపొందించినట్లుప్రకటించింది. గుజరాత్ ఆర్థిక మంత్రి కనుదేశాయి రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్‌నుప్రవేవపెట్టారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఆధ్వర్యంలో మొట్టమొదటి బిజెపి ప్రభుత్వ బడ్జెట్‌గా ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరులోనే వెల్లువలాంటి అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాషాయదళంనుంచి భూపేంద్రపటేల్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య పథకం కింద బీమా కవరేజిని ఐదునుంచి పదిలక్షలకు పెంచింది. అంతేకాకుండా ఉజ్వల స్కీం లబ్దిదారులకు ఏడాదికి రెండు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. 916.87 కోట్ల మిగులుతో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టారు. వచ్చే 25 ఏళ్ల వరకూ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని ఈ అమృత్‌కాల్ బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,01,021 కోట్లుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్‌కేటాయింపులు ముందు సంవత్సరం కంటే 23.38 శాతం అదనపు కేటాయింపులు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర స్థూలు తృత్తిని 42 లక్షలకోట్ల వరకూ పెరుగుతుందని ప్రభుత్వం అంచనావేసింది. ఎలాంటి కొత్త పన్నులను బడ్జెట్‌లోప్రతిపాదించలేదు. కరోనా మహమ్మారికాలంలోసమాంలోని వివిధ వర్గాలకు వెయ్యికోట్లవరకూ పన్నులు తగ్గించడంద్వారా అనేక ప్రయోజనాలు కల్పించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లకు మౌలికవనరుల వృద్ధికోసం ఐదు లక్షలకోట్లవరకూ వ్యయం చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఐదు రాష్ట్ర హైవేలను 1500 కోట్లతో హైస్పీడ్



కారిడార్లుగా అభివృద్ధిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలోను క్రీడా కాంప్లెక్స్‌లు ఏర్పాటుచేస్తామని, తాలూకా, రాష్ట్రస్థాయిలో కూడా వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. 1066 కోట్లతో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద వచ్చే ఏడాది పక్కాగృహాలునిర్మించనున్నట్లు తెలిపారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా మరణాలు
## 68 లక్షలకు చేరువగా వైరస్ మృతులు
## 67.93 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

జెనీవా,ఫిబ్రవరి 24: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈకొత్తకేసులతో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.93 కోట్లమందికికరోనాసోకి 67.96 లక్షలమంది చనిపోయారు. మరో 40,447 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.21కోట్లవరకూ రికవరీలుంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6492 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా 23.88 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్కోలనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.96కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.41 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.87కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు.మరో 10,196 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 4.02 లక్షలమంది ఇప్పటికీ ప్రాణాలపై ఆశతో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.279 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,57,754మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,.076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,34,831 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## ఉక్రెయిన్, రష్యా వార్
## భారత్, చైనా ఓటింగ్‌కు గైర్హాజర్

**మాస్కో, ఫిబ్రవరి 24:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ తన వైఖరిని మరోసారి చాటుకుంది. శాంతికి దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గమని పేర్కొంది. ఉక్రెయిన్‌లో శత్రుత్వానికి ముగింపు పలకాలని, తన బలగాలను ఉపసంహరించుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ)లో తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మాన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. కాగా చారిత్రక ఓటింగ్‌లో, తీర్మానానికి అనుకూలంగా 141 మంది ఓటు వేశారు. భారత్, చైనా సహా 32 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఏడు దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశాయి. ఉక్రెయిన్‌లో సమగ్రమైన, న్యాయమైన, శాశ్వతమైన శాంతిని చేరుకోవాలని అసెంబ్లీ మాస్కోను కోరింది. 193 మంది సభ్యుల జనరలన అసెంబ్లీ ఉక్రెయిన్, దాని మద్దతు దేశాలు ఈ ముసాయిదా తీర్మానాన్ని తీసుకొచ్చాయి. భారత్ బహుపాక్షికతకు స్థిరంగా కట్టుబడి ఉంది. యుఎన్ చార్టర్ యొక్క సూత్రాలను సమర్థిస్తుంది. మేము ఎల్లప్పుడూ చర్చలు, దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గంగా భావిస్తాం. ఈ రోజు తీర్మానం పేర్కొన్న లక్ష్యాన్ని మేము గమనించాము. అయితే మన లక్ష్యాన్ని చేరుకోవడంలో దాని స్వాభావిక పరిమితులను పరిగణనలోకి తీసుకుంటాము. శాశ్వత శాంతిని సాధించాలనే లక్ష్యంతో మేము దూరంగా ఉండవలసి ఉంటుంది అని భారత ప్రతినిధి కాంబోజ్ చెప్పారు. 'మానవుల ప్రాణాలను పణంగా పెట్టి ఎటువంటి పరిష్కారమూ రాదని మేము నిరంతరం వాదిస్తున్నాము. ఈ నేపథ్యంలో ఇది యుద్ధ యుగం కాదన్న మన ప్రధాని ప్రకటన పునరుద్ఘాటిస్తుంది. శత్రుత్వం, హింసను పెంచడం ఎవరికీ ప్రయోజనం కలిగించదు' అని చెప్పారు. సాయుధ పోరాటాల పరిస్థితులలో పౌరులు, పౌర మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఉండకుండా చూసేందుకు అంతర్జాతీయ సూత్రాలు, న్యాయశాస్త్రం సంఘర్షణలో పక్షాలపై బాధ్యత వహిస్తుందని కాంబోజ్ తెలిపారు. ఉక్రెయిన్ వివాదానికి సంబంధించి భారతదేశం అనుసరిస్తున్న విధానం ప్రజల కేంద్రంగా కొనసాగుతుందని ఆమె అన్నారు. భారతదేశం ఉక్రెయిన్‌కు మానవతా సహాయం, గ్లోబల్ సౌత్‌లోని పొరుగువారిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొందరికి ఆర్థిక సహాయం రెండింటినీ అందిస్తోందన్నారు. ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కి అధ్యక్ష కార్యాలయ అధిపతి ఆండ్రీ యెర్మాక్, భారతదేశ జాతీయ భద్రతా సలహాదారుతో ఐక్యరాజ్యసమితి తీర్మానం గురించి మాట్లాడారు. తమ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కానీ భారత్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ ఓటింగ్‌కు దూరంగా ఉంది. భారత్, రష్యాకు ఎప్పటి నుంచి మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 169, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,619

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి24:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 169 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,619కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,839 మంది కోలుకోగా 2016 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,485కి చేరగా,79,88,933 మంది వరకు కోలుకున్నారు.

# పుణ్యక్షేత్రం..తొండమనాడు పెరుమాళ్‌స్వామి

**శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సుమారు 8కిలో మీటర్ల దూరంలోని శ్రీకాళహస్తి మండలం తొండమనాడు అనే తొండమాన్‌పురం గ్రామంలో తొండమాన్ చక్రవర్తి నిర్మించిన ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాలకు తిరుమల వెళ్లలేని వారికి ఈ ఆలయం ఎంతో ఉపయోగంగా ఉంది. బ్రహ్మోత్సవాల సమయంలోనూ, దసరా ఉత్సవాల సందర్భంగానూ వలవురు తిరుమలవేలని సన్నిధిలో వెళ్లి నిరీక్షించలేక తొండమాన్ పురంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ఈ ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలను తిలకించాల్సిందే! పశంతంగా కూర్చున్న వెంకటేశ్వరస్వామి: శ్రీకాళహస్తికి 8కి.మీ దూరంలో వెలసియున్న శ్రీపెరుమాళ్‌స్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. తొండమనాడు గ్రామం వద్ద ఉన్న ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామి ప్రశాంతముగా కూర్చుని ఉండటం గమనించదగ్గ విశేషం. స్థల పురాణ చరిత్రను గమనిస్తే పాండవ సంతతికి చెందిన కడపటి రాజనదాముడు, నాగమాంబ దంపతులకు కాశి రాజు అనే కుమారుడు జన్మించాడు. సదాముడు ఓసారి అడవికి వేటకు వెళ్లి అక్కడ కొలనులో జలకాలాడే నాగరాజు కుమార్తె సౌందర్యానికి ముగ్ధుడై వివాహమాడాలనుకున్నాడు. ఆమె కూడా అందుకు అంగీకరించడంతో గాంధర్వ వివాహం చేసుకొని ఆ అడవిలోనే ఓ పర్ణశాలను నిర్మించి చల్లదనం కోసం దానిపై దొండతీగలను అల్లించి కాపురముంటారు. కొంత కాలానికి వీరికి ఓ మగ సంతానం కలుగుతుంది. నాగరాజు కుమార్తె ఆ బిడ్డను నాగలోకానికి తీసుకెళ్ళి పెంచి పెద్దవాణ్ణి చేసి మీ వద్దకు పంపుతానని మీరు వెళ్ళి రాజ్యపాలనకెళ్ళమని సుదామునితో చెబుతుంది. సుదాముడు తన రాజ్యానికి తిరిగి వెళ్ళి రాజ్యపాలన చేస్తాడు. నాగరాజు కుమార్తె బిడ్డకు తండ్రి వద్ద విద్యాబుద్ధులు నేర్పిస్తుంది. అస్త్రిరంగాల్లో ప్రావీణ్యంపొందిన తన బిడ్డను సుదాముని వద్దకు పంపాలనుకుంటుంది. సుదాముడు తమ కుమారున్ని గుర్తించడానికి వీలుగా అడవిలో పర్ణశాలపై పెంచిన దొండ తీగలను కుమారుని నడుముకి చుట్టి తండ్రి వద్దకు పంపుతుంది. నడుముకున్న దొండ తీగలను చూసి సుదామ చక్రవర్తి తన కొడుకుగా గుర్తిస్తాడు. దాంతో దొండమానడు అనే పేరు వచ్చింది. ఆ దొండమానుడే కాల క్రమేణా తొండమాన్ చక్రవర్తిగా ప్రసిద్ధి చెందాడు. సుదామ చక్రవర్తి మరణానంతరం తండ్రి ఆజ్ఞ ప్రకారం కాశిరాజు, తొంమాన్ చక్రవర్తులు రాజ్యాన్ని రెండు విభాగాలు విభజించి పాలించారు. కాశిరాజు తన తల్లినాగమాంబదేవి పేరుతో రాజ్యాన్ని పాలించాడు. తొండమాన్ చక్రవర్తి తాను పరిపాలించిన ప్రాంతానికి తొండమనాడు అను పేరుపెట్టాడు. అప్పట్లో దీని పరిధిలో గల 40 గ్రామాలను తొండమండలంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. తొండమాన్ చక్రవర్తి శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడు. తన అన్న కాశీరాజు కుమార్తె పద్మావతి దేవిని శ్రీవారు పెండ్లాడటంతో తొండమాన్ చక్రవర్తి వారి కళ్యాణం కోళహాపూర్‌లో వైభవంగా జరిపించినట్లు వెంకటేశ్వర పురాణకధ చెబుతుంది. తిరుమలలోని శ్రీవారి ఆలయాన్ని తొండమాన్ చక్రవర్తి నిర్మించాడు. ఆయన ప్రతి రోజూ తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకోవడానికి స్వరంగ మార్గం ఏర్పాటు చేశాడు. కొంత ఆకానికి తొంమాన్ చక్రవర్తి వయస్సు మీదపడడంతో స్వామివారిని దర్శించటం కష్టమని స్వామికి తెలిపి ప్రతి రోజూ స్వామి దర్శించుకునేందుకు వీలుగా తన కోటలో వెలసేటట్లుచూ మాట తీసుకున్నాడు. అయితే స్వామి వారికి తిరుమలలోని ఆకాశగంగలో జరిపే అభిషేకం ప్రతీత కావడంతో అందుకు



తొండమనాడు సువిశాలమైన చెరువును తవ్వించి తిరుమలలోని ఆకాశగంగ, కపిలతీర్థం, ఇసుక కాలువల ద్వారా చెరువులోనికి చేరేటట్లు ఏర్పాటు చేశారు. చెరువు నుంచి కోట సమీపం వరకు ఒక ప్రత్యేక కాలువను త్రవ్వించి ఆకాశగంగతో స్వామి వారిని అభిషేకం ఏర్పాటు చేసేవారు. నేటికి స్వామివారికి అదే జలంతో అభిషేకం జరగడం ఆనవాయితీగా మారింది. తొండమాన్ చక్రవర్తి చేసిన ఏర్పాటుకు శ్రీవారు సంతోషించి ఇచ్చిన మాట ప్రకారం ఇద్దరు భార్యలు శ్రీదేవి, భూదేవిల సమేతంగా తొండమానుని కోటలో వెలిశారు. అప్పట్లో తొండమండలం తమిళ బాషా ప్రాబల్యం గల ప్రాంతం కావడంతో చక్రవర్తి ఇంట్లో వెలసిన స్వామి వారిని వీటిల్ ఇరుందరూయ్ పెరుమాళ్ళు స్వామిగా మారింది. ఇక్కడ ఆసీనుడైన ఇంత ఎత్తైన స్వామి వారి విగ్రహం దేశంలో ఎక్కడా లేకపోవడం విశేషం.

## వేసవి సీజన్‌లో ప్రత్యేక రైళ్ల గడువు పెంపు

### కొన్నిరైళ్లు ఏప్రిల్ - మరికొన్నిరైళ్ల గడువు జూన్ ఆఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కొన్నింటిని ఏప్రిల్ వరకు, మరికొన్నింటిని జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి రామనాథపురం ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07695 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 01 నుంచి జూన్ 28 వరకు రామనాథపురం నుంచి సికింద్రాబాద్ ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07696 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 03 నుంచి జూన్ 30 వరకు, నాందేడ్ నుంచి ముంబై ఎల్‌టిటికు ప్రతి సోమవారంబయల్దేరే నెంబర్ 07426 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 6 నుంచి జూన్ 26 వరకు ముంబై ఎల్‌టిటి నుంచి నాందేడ్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07427 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 07 నుంచి జూన్ 27 వరకు, నాందేడ్ నుంచి ముంబైకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07428 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 07 నుంచి జూన్ 27 వరకు ముంబై నుంచి నాందేడ్‌కు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్07429 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 02 నుంచి జూన్ 29 వరకు పొడిగించారు. అలాగే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 08579 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 01 నుంచి ఏప్రిల్ 26 వరకు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 08580 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 02 నుంచి ఏప్రిల్ 27 వరకు, విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 08585 మార్చి 07 నుంచి ఏప్రిల్ 25 వరకు మహబూబ్ నగర్ నుంచి విశాఖపట్నంకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 08586 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 08 నుంచి ఏప్రిల్ 26 వరకు, విశాఖపట్నం నుంచి తిరుపతికు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 08583 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 06 నుంచి ఏప్రిల్ 24 వరకు, తిరుపతి నుంచి విశాఖపట్నంకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 08584 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 07 నుంచి ఏప్రిల్ 25 వరకు, భువనేశ్వర్ నుంచి తిరుపతికు ప్రతి శనివారం బయల్దేరే నెంబర్02809 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 04 నుంచి ఏప్రిల్ 29 వరకు, తిరుపతి నుంచి భువనేశ్వర్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 02810 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 05 నుంచి ఏప్రిల్ 30 వరకు విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08543 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 05 నుంచి ఏప్రిల్ 30 వరకు, బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నంకు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్08544 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 06 నుంచి మే 01 వరకు పొడిగించారు.

# ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ విద్యార్థి బలవన్మరణంపై ఇద్దరు అరెస్ట్

**కావలి(నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి తేలపూల ప్రదీప్ బలవన్మరణానికి కారకులైన ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసినట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. ఇటీవల కావలి రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు వైద్యశాలకు తరలిరావడం తన బిడ్డ మృతికి కారకులైన వారిని అరెస్ట్ చేసేదాకా శవాన్ని కళాశాల ముందు పెడతామని గగ్గోలు పెట్టి తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటనలో వివరాలు వెల్లడించారు. ప్రదీప్ బలవన్మరణానికి కారకులైన బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన శెట్టిపల్లి సన్ని, ఇదే మండలం బేతనీయపేటకు చెందిన ప్రేమల దిలీప్‌లను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. బోగోలు మండలం పాతబిట్రగుంట గ్రామానికి చెందిన కొర్సిపాటి ప్రసన్నకుమార్‌రెడ్డి పరారులో వున్నట్లు తెలిపారు. ఇతనిని ఎ1 ముద్దాయిగా గుర్తించామన్నారు. పాత బిట్రగుంట గ్రామానికి చెందిన ఈ ముగ్గురు వ్యక్తులు మంచి స్నేహితులు అని తెలిపారు. పరారులో వున్న ప్రసన్నకుమార్‌రెడ్డిపై బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్‌గా వుందని తెలిపారు. ప్రసన్నకుమార్‌రెడ్డి, సన్నిలు ఇద్దరు ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పక్కన వున్న పాత హాస్టల్స్ గ్రౌండ్‌లో మద్యం సేవిస్తూ వుంటారన్నారు. అప్పుడప్పుడు గ్రామానికి దగ్గర హైవే అండర్‌పాస్ వద్ద పానీపూరి బండి దగ్గర వుంటారన్నారు. ఈ సమయంలో ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పానీ పూరి బండి దగ్గరకు వస్తూపోతుంటారన్నారు. ఈ నేపథ్యంలో కళాశాలలో చదువుతున్న దేశిరెడ్డి నరసింహారెడ్డి అలియాస్ సైదా, తొట్టెంపూడి వాసు వీరికి పరిచయమయ్యారన్నారు. రెండు నెలల క్రితం నరసింహారెడ్డి, వాసులు వాళ్ళ కళాశాలలో చదువుతున్న జూనియర్స్ నవీన్, ఓబుల్‌రెడ్డి, లక్ష్మినరసింహారెడ్డి, మృతుడు ప్రదీప్‌లను వారికి పరిచయం చేశారన్నారు. అప్పటి నుండి వీరందరిని భయపెట్టి దౌర్జన్యం చేస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేసి మందు, బిర్యానీ తెప్పించుకొని ఆర్‌ఎస్‌ఆర్ హాస్టల్ గ్రౌండ్‌లో తాగుతుండేవారన్నారు. ఈ నెల 12వ తేది పానీపూరి బండి దగ్గర ఈ జూనియర్ విద్యార్థుల్ని బెదిరించి డబ్బులు అడగడం వారు లేవని చెప్పడం జరిగిందన్నారు. దీంతో రెచ్చిపోయిన ముద్దాయిలు దాడికి పాల్పడటం జూనియర్స్ అక్కడి నుంచి హాస్టల్స్‌కు వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈ నెల 14వ తేది మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి,



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

సన్నిలు ఆర్‌ఎస్‌ఆర్ కళాశాల పక్కనే వున్న పాత హాస్టల్‌కు నరసింహారెడ్డిని పిలిపించి కర్రతో దాడి చేసి బెదిరించారన్నారు. మందుకు డబ్బులు ఇవ్వమని బెదిరించడం, లేవని ఆ విద్యార్థి చెప్పడం జరిగిందన్నారు. అయితే మీ ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి ఫోన్‌పే ద్వారా డబ్బులు వేయించమని దాడి చేసి బెదిరించారన్నారు. భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దీంతో లక్ష్మినరసారెడ్డి,నవీన్, మృతుడు ప్రదీప్ వారందరూ అక్కడికి రావడం జరిగిందన్నారు. వారిని కూడా డబ్బులు అడిగారన్నారు. ఈ జూనియర్లను 200 మీటర్లుపై వున్న గ్రౌండ్ చుట్టూ పరిగెత్తించి గుంజిలు పెట్టించారన్నారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి బీర్ బాటిల్ పగులగొట్టి భయకంపితులు చేశారన్నారు. ఈ ముద్దాయిల టార్చర్ భరించలేక ప్రదీప్ ఈ నెల 18వ తేది కావలి రైల్వే ట్రాక్ మీద చనిపోయాడన్నారు. ఈ సంఘటనలో ఈ ముద్దాయి ఇద్దరిని విచారించగా ఈ వివరాలు వెల్లడించారన్నారు. ముద్దాయిల్ని తన పర్యవేక్షణలో రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, బిట్రగుంట ఎస్ఐ, పోలీస్ ముద్దాయిలను అరెస్ట్ చేశారన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన మేరిగ మురళీధర్

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి24, ప్రభాతవార్త** నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవమైయ్యే సూచనలు కనపడుతున్నాయి. శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరిగిన అనంతరం ఆ పార్టీ అభ్యర్థి మేరుగ మురళీధర్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రమైననెల్లూరు కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కూర్మనాథ్ నిర్విహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి తిరుపతి ఎంపి గురుమూర్తితో కలిసి ఆయన పాల్గొన్నారు. పరిశీలన ప్రక్రియ అనంతరం కేవలం మేరుగ మురళీధర్ నామినేషన్ పత్రాలు ఒక్కటే ఉంది. అన్నీ విధాలా సరిగా ఉండటంతో సోమవారం జరిగే నామినేషన్ పత్రాలఉపసంహారణ కార్యక్రమం అనంతరం అధికారకంగా ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. అదేరోజు ధృవీకరణ పత్రాన్ని కూడా అందజేస్తారు. నెల్లూరులో మురళీధర్ పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇప్పటివరకూ ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా 18ఎమ్మెల్సీ స్థానాలకు గాను 14స్థానాలను బడుగు, బలహీన వర్గాల వారికి కేటాయించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నవయుగ అంబేద్కర్ అని కొనియాడారు.

ఈ సమావేశంలో సూళ్లూరుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ దబ్బుల శ్రీమంత్‌రెడ్డి, చిట్టిమూరు వైయస్సార్ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నల్లపురెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, పేటరాజు రామిరెడ్డి, గొట్టికాటి రవీంధర్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, బొక్కిసం రమేష్, న్యాయవాది తెనాలి శ్రీనివాసులు, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేదు: సజ్జల

## - వివేకానంద రెడ్డి హత్యకు కథ,స్క్రీన్‌ప్లే,డైరెక్షన్ చంద్రబాబే!



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయనకు సంబంధం ఉన్నట్లుగా ఆధారాలు లేవన్నారు. ఈ కేసుతో టెక్ రవీంద్ర, ఆదినారాయణరెడ్డికి సంబంధాలున్నట్లు ఆధారాలున్నా, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎందుకు విచారణ జరుపలేదన్నారు, ఎన్నికల ముందు వివేకా హత్య కేసు ద్వారా తమ నాయకుడిని నైతికంగా దెబ్బతీసేందుకు ప్రయత్నించారన్నారు. బీటెక్ రవి, ఆదినారాయణరెడ్డికి సంబంధాలున్నట్లు అన్ని ఆధారాలున్నాయన్నారు. ఈ కేసులో వివేకానంద హత్య తరువాత ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఆయన బావమరిది, కుటుంబసభ్యులు ముందుకు ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. గురువారం వివేకానందరెడ్డి హత్యలో సీబీఐ విచారణంశానికి సంబంధించి సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ సిబిఐ విచారణ జరుగుతున్న తీరు, ఆ విచారణను ప్రభావితం చేసే దిశలో చంద్రబాబు మాట్లాడుతున్న తీరు, ఆయన అనుకూల మాధ్యమాలు ప్రచారంలో పెట్టాలని ప్రయత్నిస్తున్న కథనాలను పరిశీలిస్తున్నా మన్నారు. వీటిని బట్టి వారు తమ నాయకునిపై గురి పెట్టారని అర్థమవుతుందన్నారు. ఈ కట్టు కథనాలను జనం నమ్మరన్నారు. ఎన్నికల్లో గెలవలేని దిక్కులేని స్థితిలో చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్‌చేయడం ద్వారా లాభం పొందాలని నానా పాట్లు పడుతున్నాడన్నారు. వివేకాను కొల్పోవడ వైకాంగ్రెస్‌పార్టీకి, వ్యక్తిగతంగా సీఎం జగన్‌కు ఇబ్బందేనన్నారు. వివేకా తిరిగి పార్టీలోకి వస్తానంటే ఆహ్వానించింది జగనేనన్నారు. ఆయన హత్య కేసు విచారణ నిష్పక్షపాతంగా జరగడంలేదన్నారు. కొందరిని టార్గెట్ చేస్తూ విచారణ చేస్తున్నారన్నారు. వివేకానంద బావ మరిది శివప్రకాశ్‌రెడ్డి ఫోన్ చేస్తేనే అవినాష్ రెడ్డి వెళ్ళారన్నారు. శివప్రకాశ్‌రెడ్డి ఫోన్ చేపి వివేకా నం దర గుం డె పోటు తో చని పో యా రని తనకు చెప్పినట్లు ఆదినారాయణరెడ్డే ఫోన్‌లోని రికార్డులను ఎందుకు డిలీట్ చేసారని? అని సజ్జల ప్రశ్నించారు. వివేకా హత్యకు, రెండో పెళ్ళికి సంబంధం ఉందని అప్పట్లో చంద్రబాబు అనుకూల మీడియా రాసిందన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి వివేకానందరెడ్డి చెక్‌ఫవర్ లేకుండా తీసేసారని ఆ మీడియా చెప్పిందన్నారు. చంద్రబాబు హయంలోనే వివేకా హత్య జరిగిందన్నారు. బీటెక్ రవి, ఆది నారాయణరెడ్డి, వివేకా అల్లుడు రాజశేఖరరెడ్డిఫోన్ రికార్డులు ఎందుకు చూడలేదన్నారు. శివశంకర్‌రెడ్డి మా పార్టీ నాయకుడు, వైఎస్ వివేకానందతో కలిసి పనిచేసారన్నారు. శివశంకర్‌రెడ్డి తప్పుచేయలేదని మేము భావిస్తున్నామన్నారు. వివేకా హత్య కేసులో స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ మొత్తం చంద్రబాబు దేనన్నారు. సీబీఐ వెనుక కచ్చితంగా రాజకీయ ప్రమేయం ఉందన్నారు. బిజేపీలో తన కోవర్టుల ద్వారా సీబీఐ విచారణను ప్రభావితం చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు వైఎస్ రాజశేఖరరెడ్డిపై ఫ్యాక్షనిస్టు ముద్రవేసి కుట్రలు చేసారన్నారు. ఇప్పుడు వైఎస్ జగన్‌పై కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు పకడ్బందీగా కథనం తయారు చేస్తారు.,

ఆ కథనాన్ని అనుకూల మీడియా ద్వారా ప్రజలకు వంటబట్టించాలని చూస్తారన్నారు. టీడీపీ నాయకులు పదే, పదే ఈ కథనాలనే ప్రచారం చేస్తారన్నారు. ఎన్ని చేసినా జగన్‌ను చంద్రబాబు ఏమీ చేయలేడన్నారు.

వివేకా హత్య కేసులో తమ ప్రభుత్వం ఆయన కుటుంబ సభ్యులు అడిగినట్లే విచారణకు అవకాశం కల్పించామన్నారు. సీబీఐని రాష్ట్రానికి రావొద్దని చంద్రబాబు అడ్డుకున్న విషయం గమనిం చాలన్నారు.

# నా సహకారం సదా ఆలయాభివృద్ధికే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

### - నూతన కార్యాలయంలోకి ఆలయ చైర్మన్

### - స్వామి అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 24, ప్రభాతువార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శుక్రవారం ఉదయం ఆలయ పాలక మండలి చైర్మన్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపి ఫైబర్ నెట్ చైర్మన్ డా.పి.గౌతమ్‌రెడ్డి, ఏపిఐఐసి చైర్మన్ బండి పుణ్యశీల, ఉమ మేయర్లు, బెల్లం దుర్గ, అవుతు శైలజ, కార్పోరేటర్లు, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బుద్దా రాంబాబు, చింతా సింహాచలం, చింకా శ్రీనివాసులు, ఆలయాధికారులుతదితరులు పాల్గొని ఆలయ రికార్డు ఫైల్స్‌లో ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు సంతకం చేసిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఆలయాభివృద్ధి, భక్తుల వసతి, సౌకర్యాలకు మొదటి ప్రాదాన్యత ఇస్తానని, సమస్యలు మరియు సలహాలు ఏవైనా ఉంటే ముందుగా చైర్మన్‌ను గాని, ఆలయ ఈవోను గాని సంప్రదించి, తదనంతరం వార్తలు ప్రచురించవలసినదిగా కోరారు. తదుపరి ఇంద్రకీలాద్రి దిగువన బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి కార్యాలయములో ఆలయ పాలక మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఏపి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకముగా కలిశారు. ఆయన చైర్మన్, మరియు పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపి ఆలయాభివృద్ధికి విశిష్ట కృషిలో నా పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఆ క్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు కేటాయించిన పర్యవేక్షణ విధులు తెలియచేయడమైనది. ఆలయ పాలక మండలిలో చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులలో కేసరి నాగమణి'కి మెయిన్ టెంపుల్, దుర్గా ఘాట్ నుండి కనకదుర్గానగర్ మీదుగా షాపులు, టోల్‌ఫ్రీ ఆఫీసు నుండి లిఫ్ట్, కట్టా సతీష్'కి - విఐపి'లు రాక, పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులు, ఆలయ టికెట్ దర్శన కౌంటర్స్, ప్రసాదాల విక్రయ కౌంటర్స్, బుద్దా రాంబాబుకు భక్తుల ఫిర్యాదులు, సౌకర్యములు, ఇంజనీరింగు అభివృద్ధి పనులు, దేవిశెట్టి బాలకృష్ణకు దాతలు, కేశఖండనశాల, టోల్ రుసుము, పార్కింగ్ తదితరములు, చింతా సింహాచలం'కు 4వ అంతస్తులోని దేవస్థాన కార్యాలయ పనులు, ఆలయ భూములు, లీజులు వ్యవహారములు, బచ్చు మాధవి'కి చీరలు గోడౌన్ మరియు చీరలు రశీదు పొందు కౌంటర్, చీరల కాంట్రాక్ట్ టెండర్, సేల్స్ పర్యవేక్షణ, అనుమోలు ఉదయలక్ష్మి'కి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నుండి శ్రీ నటరాజ స్వామి ఆలయం అన్ని పూజలు, కొబ్బరికాయలు కొట్టు ప్రదేశము, నిడమానూరి కళ్యాణి'కి సాంస్కృతిక కార్యక్రమాలు, ఉచిత వైద్యం, హోమియో, సిసి టీవి, సెక్యూరిటీ విధులు, కనకదుర్గప్రభ పత్రిక, చింకా శ్రీనివాసు'కు ప్రసాదాల తయారీ, దాతలు, కొలుకులూరి రామసీత'కు ప్రొవిజన్ స్టోర్స్, ఇంజనీరింగ్ స్టోర్సు వగైరా, మారం వెంకటేశ్వరావుకు నిత్య అన్నదానము, పబ్లిక్ రిలేషన్స్, అల్లూరి కృష్ణవేణి'కి యాత్రికుల వసతి సౌకర్యములు, శానిటేషన్, తొత్తడి వేదకుమారి'కి ఉచిత వైద్యశాల,ఆలయ వేదపాఠశాల, గోశాల, శానిటేషన్ పర్యవేక్షణ విధులు కేటాయించడమైనదని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు తెలియచేశారు. శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్ధ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి రాగా, వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.


## రూ.14 కోట్లతో జగ్గయ్యపేట - చిల్లకల్లు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి క్రమంలో భాగంగా రూ.14 కోట్ల నిధులతో చేపట్టిన ఐదు కిలోమీటర్ల జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డును విశాలమైన ఫోర్‌లైన్ రహదారిగా నిర్మాణం జరుగుతోందని, మరో నెలలో రోడ్డు పనులు పూర్తి అవుతాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం వైఎస్‌ఆర్‌సిపి నాయకులతో కలిసి ఆయన రోడ్డు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక వాడగా రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో జగ్గయ్యపేట పట్టణవాసుల సౌకర్యార్థం ఇరుకుగావున్న రహదారిని ఫోర్‌లైన్‌గా నిర్మిస్తున్నామని తద్వారా ఈమార్గంలో గతంలోలా ప్రమాదాలు జరిగే అవకాశాలు తగ్గుతాయని, అలాగే సుందరీకరణలో భాగంగా రోడ్డు మధ్యలోవున్న డివైడర్లపై జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీధి దీపాలు ఏర్పాటుచేయటం జరుగుతుందని వివరించారు. రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు భారీ గేట్లు, గ్యాలరీలు, బందోబస్తు సామినేని వెంకట మల్లిఖార్జున ప్రసాదు మెమోరియల్ చేపట్టిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు భారీ గేట్లు, గ్యాలరీలు, బందోబస్తు ఏర్పాట్లలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, ప్రభుత్వ అధికారులు నిమగ్న మయ్యారు. జగ్గయ్యపేట ఎస్‌జిఎల్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 27వ తేదీన ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి టి వనిత చేతుల మీదుగా ప్రారంభించే ఈపోటీల్లో 13 జిల్లాల నుండి 13 జట్లు తలబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సందర్శకులు పెద్దసంఖ్యలో విచ్చేయనుండగా వారి కోసం ప్రత్యేక గ్యాలరీ, గేట్లు ఏర్పాటుచేశారు. సిఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

# చంద్రబాబుకు రాజధానిపై ప్రేమ కాదు రియల్‌ఎస్టేట్ కోసమే

### రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అమరావతి రాజధానిపై ప్రేమ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమో అని అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం దూసరపాము, అమీనాబాద్ గ్రామాల్లో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అద్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో నూతనంగా వైసిపి పార్టీ ఎంపిక చేసి సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులు 613 మందితో సమీక్షా సమావేశం జరిగింది. దూసరపాములో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ ఈప్రభుత్వ పాలనను ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూసి ఓర్వలేక చంద్రబాబును




ముఖ్యమంత్రిని చేయాలనే ఆతృతతో కొన్ని పచ్చ మీడియా ప్రభుత్వంపై విషప్రచారం చేయడాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ధనలక్ష్మి అన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయంతో ఎంపిక చేయడంపై తట్టుకోలేక అల్లర్లను సృష్టించి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ప్రతిపక్ష హోదా కూడా దక్కలేనిస్థితిలో టిడిపి పార్టీ ఉందని ఆరోపించారు. అనంతరం మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు మండల కన్వీనర్‌గా సర్పంచ్ కొంగర మురళీకృష్ణను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ప్రకటించారు. గృహసారధులే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని ఎమ్మెల్యే అన్నారు. ఓపత్రిక ప్రతులను ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు దగ్ధం చేసారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, సర్పంచులు మిరియాల గణి లక్ష్మి, సవిరాల చంద్రుడు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, బూసరి సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకట లక్ష్మి, చీడి శివ, తొంటా ఆదిరాజు, ఆగూరి సుబ్బలక్ష్మి, కె.కాంతం, యంపిటిసిలు కనిగిరి గంగా దుర్గ, సుంద్రులోవలక్ష్మి, కానెంఅచ్చియ్యమ్మ, మండలఇన్‌చార్జిమద్ధాల వీరాజుపార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## గుత్తి - ధర్మవరం మధ్య పూర్తయిన రైల్వేట్రాక్ డబ్లింగ్, విద్యుదీకరణ

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక రైల్వే లింక్‌గా ఉన్న గుత్తి-ధర్మవరం మధ్య 90కిలో మీటర్ల ట్రాక్ డబ్లింగ్, విద్యుదీకరణ పనులు ముగిసాయి. దీంతో దక్షిణ మధ్య రైల్వే దీనిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ ప్రాజెక్టును రూ.636.38కోట్లుతో చేపట్టారు. గతంలో 79కిమీలు పూర్తి చేసారు. మిగిలిన చిగిచెర్ల- ధర్మవరం మధ్య 11 కిమీలు భాగం పూర్తయ్యింది. ఈ మార్గమంతా మొత్తం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడలో విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. దీని వల్ల ఈ ట్రాక్‌లో రైళ్ళ సగటు వేగం పెరుగుతుంది. ప్రయాణికుల సరుకు రవాణా రైళ్ళను పెంచేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# అప్పట్లో పంట కాలువ-ఇప్పుడు మురికి కాలువ...

## అధికారులు.... నా గతి ఇంతేనా.... కాలువలు .....కన్నీళ్లు



పెనుగొండ , ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ లో ఎల్లప్ప కాలువ దుస్థితి.. విజ్జేశ్వరం , నరసాపురం ప్రధాన కాలవ నుండి పెనుగొండ స్థానిక రైతులకు 300 ఎకరాలు పంటకు నీరు అందించే ఎల్లప్ప కాలువ నేడు మురికి కాలువగా దర్శనమిస్తుంది,పంట పొలాలకు నీరు తీసుకువెళ్లే ఎల్లప్ప కాలవ ప్రస్తుతం మురికి కాలువల మారిపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర మహాత్మ జ్యోతిరావు పూలే జనసేవ అధ్యక్షుడు వేంద్ర భక్త రఘునాథ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. 300 ఎకరాలకు సాగునీరు అందించే పెనుగొండ గ్రామ మధ్యలో( గోంగూర తూము) నుంచి ప్రవహించే ఎల్లప్ప కాలవ పరిధిలోని 300 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఈ ఎల్లప్ప కాలువ గ్రామం నడిబొడ్డున నుండి ప్రవహిస్తుండడంతో కాలువకు ఇరుపక్కల ఉన్న గ్రామస్తులు చెత్త చెదారం తో, ఒకపక్క ఇటుపక్క మొక్కలతో అడవిని తలపిస్తోంది అని, అంతేకాకుండా పెనుగొండ, చెరుకువాడ నివాస గృహాలు లోని వాడకం నీరు ఈ ఎల్లప్ప కాలం లోకి వచ్చి చేరుతుందని, ఎల్లప్ప కాలువ మరమ్మత్తుల నిమిత్తం గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు , కానీ కాలువకు ఇరువైపులా కాంక్రీట్ గోడలు కట్టించి, వాటిపై కాంక్రీట్ ప్లేట్లు వేస్తామని, కాంక్రీట్ గోడలు కట్టి, మధ్యలో నే నిర్మాణం ఆపు చేయడం వల్ల పనులు కాస్త ఆగిపోయినాయి. ఆరు సంవత్సరాలుగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయిన ఎల్లప్ప కాలవ ఆధునీకరణ వైపు చూసే వారే కరువయ్యారు. దీంతో ఆయకట్టు రైతులు నానా అవస్థలు పడుతున్నామని, వరి చేలలో మురికి నీరు చేరడంతో సాగు పని చేసుకునే సమయంలో శరీర సంబంధమైన అటువ్యాధులు, ఎలర్జీలు రావడమే కాకుండా ఇతర సమస్యలుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యలో నిలిపివేసిన పనులను మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పట్టించుకుని, రైతులు పడుతున్న ఇబ్బందులను, మధ్యలో ఆగిపోయిన ఎల్లప్ప కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయించాలని రైతుల ఆవేదన చెందుతున్నారని తెలియ చేసారు. ఎల్లప్ప కాలువ లో మురుకు నీరు చేరడం వలన, దోమలు ఎక్కువై అవి కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు సోకుతాయని కాలువకి ఇరుపక్కలా ఉన్న స్థానికులు, గోంగూర తూము వద్ద ఉన్న వ్యాపారస్తులు తమ ఆవేదన తెలుపుతూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ..

# చంద్రబాబు సమీక్షలో భీమవరం టిడిపి శ్రేణులు



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఏలూరు సమీపాన నిర్వహించిన ఉమ్మడి తూర్పు,పశ్చిమగోదావరిజిల్లాల జోన్ -2 సమీక్ష సమావేశమునకు జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం అసెంబ్లీ నియోజకవర్గం వీరవాసరం,భీమవరం మండలాలు భీమవరం పట్టణంలోని క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ ఐటీడీపీ అధ్యక్షుడు కడలి వాసు భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృధ్వీశంకర్ ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డు మోహన్ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నరసిమబేగం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా క్లస్టర్ ఇన్చార్జులు యరకరాజు గోపాలకృష్ణరాజు పాల శ్రీరామదాసు యెద్దు ఎసుపాదం మెంటే గోపి ఎండి నౌషాద్ పామర్తి వెంకటరామయ్య యూనిట్ ఇంచ్చార్జీలు చల్లబోయిన గోవింద్ బొక్క సూరిబాబు పడమట సోమేశ్వరరావు జంపన ధనరాజు గంటా త్రిమూర్తులు మద్దుల రాము కటికల పల్లారావు పంతం వెంకటసతీష్ చిరుకూరి రామకృష్ణచౌదరి కోండ్రు శ్రీనివాస్ గొంతెన శ్రీనివాస్ సతివాడ హరిబాబు బొక్క సూర్యనారాయణ వీరమల్లు సూరిబాబు మల్లువలస రాము బొక్క శ్రీనివాస్ వీరమల్లు వెంకటరమణ గూడూరి సుబ్బారావు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు పచ్చమట్ల సూర్యనారాయణరాజు వేమవరపు శ్రీనివాస్ మరపట్ల శ్యాంబాబు తిప్ప బాలముత్యం తమ్ముడి సుబ్బారావు కొండవీటి శ్రీనివాస్ తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమీక్ష సమావేశంలో పాల్గొని విజయవంతం చేసిన టిడిపి నాయకులందరికి తోట సీతారామలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్జాతీయ చిత్రలేఖన పోటీ విజేతలు

నరసాపురం ప్రభాతవార్త : స్థానిక వై ఎన్ కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులు పీజీ విద్యార్థులు ఉత్తరప్రదేశ్లోని ఘజియాబాద్ లో జరిగిన సాంస్కృతి కే రంగు చిత్రలేఖన పోటీలో విజేతలు అయ్యారు . ఈ పోటీలో అంతర్జాతీయ స్థాయిలో జరిగాయి . ఆర్ జ్యోతిరత్నం ఎన్ బాలమురళీకృష్ణ ప్రసూన కే గణేష్ అనే విద్యార్థులు పథకాలను పొందారు . విజేతలను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చిన్నిమిల్లి సత్యనారాయణ రావు ప్రిన్సిపాల్ అప్పారావు వైస్ ప్రిన్సిపాల్ బి వెంకట రత్నం కల్చరల్ కమిటీ కన్వీనర్ కే వరలక్ష్మి కోఆర్డినేటర్ సాయిబాబా



అకాడమిక్ డీన్ జి ఎస్ రామకృష్ణ ఆర్ వి లక్ష్మీదేవి తదితరులు అభినందించారు

# సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

ఉండి, ఫిబ్రవరి24. ప్రభాతవార్త : మండల పరిధిలోని 19 గ్రామాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టినట్లు ఆకివీడు ఏ. డి. ఏ .,కె. ఎస్. ఎస్. శ్రీనివాసరావు తెలిపారు .దీనిలో భాగంగానే మండల కేంద్రమైన ఉండిలో పొలం గట్లు ,కాలువ గట్లు,పంట , బంజర భూముల్లో తెరిచి ఉన్న ఎలుక బొరియలను శుక్రవారం గుర్తించి వాటిని మట్టితో పూడ్చటం జరిగిందన్నారు .మరుసటి రోజు శనివారం పూడ్చిన ఎలుక బొరియ తెరచి ఉందో దానిని గుర్తించి ,తెరిచి ఉన్న బోరియ లో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసినభో మో డయోలిన్ మందును 10 గ్రాములు పొట్లం గా చేసి తెరచి యున్న ఎలుక బొరియలో పెట్టడం జరుగుతుందన్నారు .మండల వ్యవసాయ అధికారి బి .సంధ్య మాట్లాడుతూ శనివారం మండల పరిధిలో ఉన్న 19 గ్రామాలలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద భోమో డయాలిన్ మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఎలుకల నిర్మూలన పై రైతులకు అవగాహన కల్పించడం ఎలుకలు నిర్మూలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుందన్నారు .రైతులు అందరూఎలుకల నిర్మూలన




అవగాహన కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు . రైతులుఅధిక పంట దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో వి. ఏ. ఏ .లు జె. ఆల్ ఫ్రైడ్ ,స్వప్న ప్రియ ,రైతు సోదరులు పాల్గొన్నారు .

# తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నిరసన...

పెనుగొండ ,ఫిబ్రవరి 24 ప్రభాత వార్త: పెనుగొండ మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్, కేటాయింపు విషయంలో రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మండల సిపిఎం సీనియర్ నాయకులు షేక్ బాదుషా మాట్లాడుతూ కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేదని ఆయన విమర్శించారు,ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కప్పల రత్నం రాజు, గుర్రాల సత్యనారాయణ ,నాగిశెట్టి గంగారం , నాగేశ్వరరావు, యేసు, గెద్దాడ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



# 4678 హెక్టార్లలో పొగాకు పంటకు అనుమతి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని టుబాకో బోర్డు పొగాకు వేలం కేంద్రం -18 పరిధిలో 2022-23వ సంవత్సరానికి ఎన్ఎల్ఎస్ వర్జీనియాపొగాకు పంటను టుబాకో బోర్డు 4678 హెక్టార్లలో పండించడానికి అనుమతినిచ్చిందని వేలం కేంద్రం నిర్వహణాధికారి బమ్మిడి శ్రీహరి తెలిపారు. శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని వేలం కేంద్రంలో ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. ఈ సీజన్కు 2407 మంది రైతులు 2924 పొగాకు బ్యారన్లను కూడా రిజిస్ట్రేషన్ ఏయించుకున్నారని తెలిపారు. ఈస ఈజన్లో 10.2 మిలియన్ కిలోల పొగాకు పండించడానికి టుబాకో బోర్డు అనుమతించగా, 13 మిలియన్ల వరకు పండే అవకాశం కనిపిస్తోందన్నారు. ఈ నెల 28వ తేది వరకు రూ.వెయ్యి అపరాధ రుసుముతో బ్యారన్లురిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం బోర్డు కల్పించిందన్నారు. ఈ ఏడాది 4850 హెక్టార్లలో పొగాకు పంట వేసినట్లుగా గుర్తించామన్నారు. గత ఏడాది మార్చి 28న పొగాకు వేలం ప్రారంభించగా, 99 రోజులు వేలం జరిగిందన్నారు. పొగాకు వేలం కేంద్రం-18 పరిధిలో బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాల్లోని 74 గ్రామాలు ఈ కేంద్రం పరిధిలో ఉన్నాయన్నారు. కేంద్రం పరిధిని ఏడు క్లస్టర్లుగా విభజించినట్లు తెలిపారు. ఈ సీజన్లో పొగాకు వేలంను వచ్చే మార్చి 23న ప్రారంభించనున్నామన్నారు. గత సీజన్లో 9.8 మిలియన్ కిలోలు పొగాకు అమ్మకాలు జరిగాయన్నారు. గత సీజన్లో కిలో పొగాకు గరిష్ట ధర రూ.245లు, కనిష్ట ధర రూ.80లు రాగా సరాసరికి రూ.191.44లు వచ్చిందన్నారు. పొగాకు పంట రక్షణకు, నాణ్యమైన పొగాకు అధిక దిగుబడి నిమిత్తం సబ్సిడీ ద్వారా రైతాంగానికి పురుగు మందులు, పసుపు పచ్చఅట్టలు, పచ్చిరొట్ట విత్తనాలు అందించామన్నారు. వివిధ బ్యాంకులు రైతాంగానికి పంట రుణాలు ఇచ్చాయని తెలిపారు. ఈ సీజన్ పొగాకు పంటలో ఎల్వీ-7, ఎ.3, 1350, 1353 వర్జీనియా పొగాకు విధానాల ద్వారా నారుతో పంటలను వేశారన్నారు. టుబాకో బోర్డు ఆధ్వర్యంలో సీటీఆర్ఐ ద్వారా ఉత్తమ యాజమాన్యప ద్ధతులపై రైతాంగానికి అవగాహన సదస్సులు జీలుగుమిల్లి సీటార్ఐ కేంద్రంలో ఈ నెల 27న ఉదయం రైతాంగానికి పొగాకు పంటపై ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతాంగానికి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు రాజమహేంద్రవరం టుబాకో బోర్డు ఆర్ఎం జీఎల్కె.ప్రసాద్ తదితర అధికారులు శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారని ఆక్షన్ సూపరింటెండెంట్ బి.శ్రీహరి తెలిపారు.

## కోపరేటివ్ సొసైటీలు

# అవకతవకలపై కొరడా

### - మార్చిలో సీనియర్ అధికారులతో కోపరేటివ్ సొసైటీలు రికార్డుల తనిఖీలు
### - జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వెల్లడి

ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : జిల్లాలో కోపరేటివ్ సొసైటీలో అమలు అవుతున్న పనులకు సంబంధించి జిల్లాలోని సీనియర్ అధికారులతో మార్చి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు రికార్డుల తనిఖీ లు పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం గోదావరి సమావేశ మందిరంలో జిల్లాలోని సొసైటీ సీఈవోలు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ పరపతి సంఘాల కార్యదర్శులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో కోపరేటివ్ సొసైటీలు బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కొన్నిచోట్ల సొసైటీలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, వీటిపై విచారణ చేపట్టి నివేదికను సమర్పించాలని విచారణ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంగించి అవకతవకలు జరిగినట్లు విచారణలో రుజువు అవుతే వారిపై చట్ట ప్రకారం, చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సొసైటీల ద్వారా ఇచ్చిన రుణాలను రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా కొన్ని సొసైటీలు, లాభాల బాటలో ఉన్నాయని, సొసైటీలు రైతులకు ఇస్తున్న రుణాల రికవరీలో పాటు సొసైటీ కి లాభం చేకూర్చే వ్యాపారాలు కూడా చేసి సొసైటీ అభివృద్ధిలో తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి టి. ప్రవీణ, డిసిసిబి జనరల్ మేనేజర్ కె. శ్రీనివాస్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రీదేవి, జిల్లా ఆడిట్ అధికారి ఏ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# పూర్తయిన ఎమ్మెల్సీ నామినేషన్ పరిశీలన ప్రక్రియ

**ప్రభాతవార్త-ఏలూరు :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గాల నామినేషన్ పరిశీలన ప్రక్రియ పూర్తి అయింది. శుక్రవారం ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. మొత్తం 8 మంది అభ్యర్థులు 15 నామినేషన్లు దాఖలు చేయగా నామినేషన్ల పరిశీలన అనంతరం 7 గురు నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వైఎస్ఆర్సిపి పార్టీ నుండి కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ ల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించి పరిగణనలోనికి తీసుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణ్ చెప్పారు. వంకా రాజకుమారి, వీరవల్లి చంద్రశేఖర్, దేవరపల్లి ఆదాం, గోరింక దాసు, పసల వెంకటాచలం నామినేషన్లను ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్లుగా గుర్తించి పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నల్లి రాజేష్ నామినేషన్ 3 సెట్లు నిబంధనల మేరకు లేకపోవడం తిరస్కరించినట్లు అరుణ్ బాబు తెలియజేసారు.

# చంద్రబాబు సభకు - ఉత్సాహంగా తెలుగు తమ్ముళ్లు



ప్రభాతవార్త నరసాపురం : ఏలూరులో జరిగిన తెలుగుదేశం పార్టీ జూన్ మీటింగు కు మాజీ ముఖ్యమంత్రి ఆ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పాల్గొనడంతో తీర ప్రాంతం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు ఏలూరు వెళ్లారు. రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ అనుసరిస్తున్న విధానాలకు ప్రతి ఒక్కరిలోనూ తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అయిందని సభ్యుడు ఎంఏ షరీఫ్ అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్కడ సభ జరిగిన పెద్ద ఎత్తున జయప్రదం కావడానికి ప్రజల్లో జగన్ పట్ల వచ్చిన వ్యతిరేకత కారణమని ఆ పార్టీ నాయకులు కొవ్వలి రామ్మోహన్ రావు నాయు డు అన్నారు. పో త్తూరు రామరాజు జక్కం శ్రీమన్నారాయణ నాగరాజు పెద్దిరాజు శశి దేవి తదితరులు పాల్గొన్నారు



# వ్యసనాలకు బానిస కావొద్దు

భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : భగవంతుడు అందించిన పవిత్రమైన జన్మ మానవజన్మ అని,సంపూర్ణంగా జీవితాన్ని సుసంపన్నం చేసుకుని జీవితాన్ని సార్ధకత చేకూర్చుకోవాలని, అంతేకానీ చెడు వ్యసనాలు జీవితాలను నాశనం చేస్తున్నాయని , ఎస్సీబీ, ఏ ఎస్ పి ఎం రవికుమార్ అన్నారు. సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం పురస్కరించుకొని సెంట్రల్ ఎక్సైజ్ కేంద్రంలో శ్రీవిజ్ఞాన వేదగా ఆధ్వర్యంలో వారోత్సవాల బ్రోచర్లను ఏఎస్పి ఆవిష్కరించి ప్రజలలో మద్యపానం ధూమపానం



డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించడానికి శ్రీ విజ్ఞాన వేదిక లైన్స్ క్లబ్ వారు చేస్తున్న కార్యక్రమాలు కు మా వంతు సహకారం

అందిస్తామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రేపు అనగా శనివారం 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు మత్తు పదార్థాల మద్యపానాలపై వ్యతిరేక ప్రచార సదస్సులు నిర్వహిస్తున్నామని లేదా పోటీలను వివిధ కళాశాలలో పాఠశాలలో నిర్వహిస్తామని 29వ తేదీ ఆన్స్ క్లబ్ ఎక్సైజ్ శాఖ ఆర్థిక సహకారంతో ప్రశంస పత్రాలు బహుమతులు అందిస్తామని అన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందమూరి రాజేష్, న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, నీలాతి పోతయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రముఖులకు పురస్కారాలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : కళ పట్ల తనకున్న ఆరాధన ఆచరణలో చూపడం ద్వారా జ ంగారెడ్డిగూడెం చైతన్య కళావేదిక వ్యవస్థాపకులు జొన్నకూటి వెంకటేశ్వరరావు కళా రంగంలో ప్రత్యేక స్థానం పొందారని ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు అన్నారు. చైతన్య కళావేదిక వ్యవస్థాపకులు జొన్నకూటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్గీయ చీమకుర్తి నాగేశ్వరరావు, బండారు రవికుమార్ 17వ వర్ధంతి సభ, విశిష్ట పురస్కారాల ప్రదానోత్సవం స్థానిక ఎంబీ సోషల్ క్లబ్లో జరిగింది. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పంతగాని వెంకన్న అధ్యక్షతన సాహితీవేత్త తిప్పాభొట్ల రామకృష్ణ నిర్వహణలో సామాజికవేత్త కేఎల్ఎన్.ధనకుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వర్గీయ చీమకుర్తి నాగేశ్వరరావు స్మారక పురస్కారాన్ని చందమామ ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఎండి.మౌలాలి, బండారు రవికుమార్ స్మారక పురస్కారాన్ని రోటరీ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ గణిత ఆనందప్రసాద్కు, మాతంగి విజయరాజు స్మారక పురస్కారాన్ని ప్రతిభ స్కూలు ప్రిన్సిపల్ కాసర లక్ష్మీ సరోజారెడ్డికి, గుమ్మడి జయరాజు పురస్కారాన్ని జవ్వాజి ఉమావెంకటేష్కు, అరిగెల జేమ్స్ పురస్కారాన్ని అంబిక హోటల్స్ అధినేత ఉక్కుర్తి సీతారాంకు, కనుపర్తి లక్ష్మీవీరరాజు పురస్కారం సీనియర్ న్యాయవాది కనుప్తి వెంకటసింహాద్రిలకు అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాది సీతారామారావు



(ఎంఎస్ఆర్), కాసర నర్సిరెడ్డి, చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్), ఎల్ఆర్.కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు ఆర్టీసీ డిపోను అభివృద్ధి చేయాలి

### ఆర్టీసీ ఎండికి వినతి పత్రం అందజేసిన సిపిఎం



నిడదవోలు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : నిడదవోలు ఆర్టీసీ డిపో ఏర్పడి సుమారు 60 సంవత్సరాలు కావస్తున్న అనేక ప్రభుత్వాలు మారిన డిపో అభివృద్ధి చెందకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే డిపోను అభివృద్ధి చేసి దూర ప్రాంతాలకు ఎక్స్ప్రెస్ సర్వీసులు నడపాలని కోరుతూ నిడదవోలు డిపోను సందర్శించిన ఆర్టిసి ఎండి ద్వారకాతిరుమలరావుకు సిపిఎం పట్టణ కమిటీ తరపున జువ్వాలా రాంబాబు వినతిపత్రం అందజేశారు. డిపో పునరుద్ధరించినప్పటినుండి కాలం చెల్లిన బస్సులతో నడుపుతున్నారని ఇక్కడ నుండి గతంలో ఉన్న ఎక్స్ప్రెస్ సర్వీస్ లను పునరుద్ధరించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. ఏజెన్సీకి ముఖద్వారంగా ఉన్న నిడదవోలు నుండి పోలవరం ముంపు గ్రామాలకు బస్ సర్వీసులను నడపాలని విజయవాడ తిరుపతి కాకినాడ అమలాపురం సర్వీసులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏమాత్రం వర్షం కురిసిన డిపో మొత్తం ముంపుకు గురి అవుతున్నదని వెంటనే పక్కా భవనాలు నిర్మించి ప్రయాణికులకు ఉద్యోగులకు సౌకర్యాలు మెరుగుపరచాలని ఆయన కోరారు. స్పందించిన ఎండి ద్వారక తిరుమలరావు అభివృద్ధికి సంబంధించిన అన్యాయంశాలను పరిశీలించి చర్యలు చేపడతామని అన్నారు. ఆయన వెంట డి పి టి ఓ షర్మిల అస్వర్ధన్ బియ్యం శ్రీరాంకుమార్ పాల్గొన్నారు.కార్యక్రమంలో గారపాటి ప్రసన్న కృష్ణ ,డొంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో విజయం తెలుగుదేశం పార్టీదే

### ఉప్పొంగిన ఉత్సాహంతో ఏలూరు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



నిడదవోలు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఆది నాయకుడి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నిడదవోలు నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు నాయకత్వంలో ఉప్పొంగిన ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏలూరులో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న జోన్ 2 సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు మరియు యూనిట్ ఇన్చార్జిలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ శ్రేణుల్ని క్షేత్రస్థాయి నుంచి సంసిద్ధం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జోన్ 2 ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల లోని 35 నియోజకవర్గాల నుంచి పాల్గొనే నాయకత్వం సమక్షంలో సమీక్ష నిర్వహించనున్నారని ఆయన అన్నారు .రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల్ని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా క్షేత్రస్థాయి నుండి కార్యకర్తలను సంసిద్ధం చేసేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు సైకో పాలకు చమర గీతం పాడేందుకు కార్యకర్తలు ప్రజలు సంసిద్ధంగా ఉండాలని కోరారు.

## మా కులం చెప్పండి అయ్యా....



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 24: లింగపాలెం మండలం బోగోలు గ్రామపంచాయతీలో, సుమారుగా 20 సంవత్సరాల క్రితం భిక్షాటన చేస్తూ గ్రామంలో వచ్చి ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకున్న, రాజ కొయ లు మా కులం చెప్పండి అంటూ గ్రామ సర్పంచ్ తాడేపల్లి శాంతారావు సహకారంతో నూజివీడు సబ్ కలెక్టర్ రాజేంద్రును కలిసి మా పూర్వీకులైన వారికి చింతలపూడి మండలం, మరియు టీ .నరసాపురం మండలాలలో రాజకోయ ఎస్టి కులం గా సర్టిఫికెట్ జారీ చేసి ఉన్నారు కావునమాకు కూడాఎస్టీ కుల సర్టిఫికెట్ ఇప్పించవలె సిందిగా వేడుకొనడం జరిగింది . సబ్ కలెక్టర రాజేంద్ర సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



మొగల్తూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మండలంలోని మొగల్తూరు టు గ్రామ సచివాలయం మరిది గొల్లగూడెం గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జయ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం రైతులకు నిర్వహించారు ఎలుకలను పూర్తిగా నిర్మూలన రైతులందరూ కలసి ఒకేసారి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నరసాపురం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్ మొగల్తూరు మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎం సుజాత వ్యవసాయ శాఖ విఐలు వి,హెచ్ఈలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## దోమల వృద్ధిని అరికట్టండి . .

అత్తిలి – ప్రభాత వార్త :దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రతీ ఇంటిని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అత్తిలి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ప్రతినిధి జె .ఎస్ .గనిరాజు అన్నారు .అత్తిలి 1 వ సచివాలయం పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు .దోమలవల్ల వచ్చే మలేరియా , డెంగ్యూ వ్యాధుల గురించి వివరించారు . ఆరోగ్య సిబ్బంది సీహెచ్ భాను , ఎం .సుధారాణి తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మార్పీఎస్ పాదయాత్ర విజయవంతం చేయాలి



పోడూరు, (ఆచంట ), ఫిబ్రవరి 24, ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా నుండి రాజధాని అమరావతి వరకు ఎమ్మార్పీఎస్ పాదయాత్ర కొనసాగుతుందని ఎం.ఆర్.పి.యస్ జిల్లా కన్వీనర్ కనపాల పెద్దిరాజు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ లో భాగంగా ఆచంట మండలం కొరుగోరిమిల్లి గ్రామంలో శుక్రవారం ఎం.యస్.పి, ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచంట నియోజవర్గ ఇన్చార్జి దిగమర్తి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోరుతూ తూర్పుగోదావరి జిల్లా నుండి రాజధాని అమరావతి వరకు ఎమ్మార్పీఎస్ పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బాదంపూడి గ్రామం నుండి ఈ నెల 27 తేదీన చేరుకుని, ఉదయం 9 గంటల నుండి పాదయాత్ర కొనసాగుతుందని పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నియోజకవర్గ జిల్లా మండల స్థాయి నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీనియర్ నాయకులు చదలవాడ మనోహర్ మాదిగ గారు ఖండవిల్లి మాణిక్యాల రావు గారు ఖండవిల్లి చిన్నయ్య మాదిగ చదలవాడ బాబూజీ మాదిగ ఖండవిల్లి మందులు మాదిగ మురళీ మాదిగ ఏసు మాదిగ ఐజాక్ మాదిగ చదవడం మోసి మాదిగ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పునరుద్ధరించాలని అందోళన



గోపాలపురం ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) : అధ్వాన్నంగా మారిన సంజీవపురం, జగన్నాధపురం ఆర్అండ్బీ రోడ్డును పునరుద్దరించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేసారు. ఈ మేరకు రాష్ట్ర అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, పసుమర్తి గోపాలకృష్ణల ఆధ్వర్యంలో క్వారీ వద్ద ప్రజలు బైటాయించి అందోళనకు దిగారు. పలు డిమాండ్లతో కూడిన నినాదాలు చేసారు. పది టన్నుల సామర్థ్యం మాత్రమే కలిగిన ఈ రోడ్డుపై 50 టన్నుల మెటల్ లోడు కలిగన టిప్పర్లు గ్రీ ఫీల్డ్ హైవే నిర్మాణానికి నిత్యం తిరుగుతూనే ఉంటున్నాయని చెప్పారు. వాటి వలన రోడ్డు గోతులు పడి అధ్వాన్నంగా మారడంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అంతేకాకుండా క్వారి రాళ్లను పేల్చేందుకు బాంబులను పేల్చడంతో పరిసర గ్రామల్లోని ఇళ్ళు కంపించి బీటలువారుతున్నాయని అందోళన వ్యక్తం చేసారు. ఈ సమస్యల మీద స్పష్టమైన సమాధానం తమకు చెప్పాలని పట్టుబట్టి ప్రజలు కూర్చోవడంతో స్పందించిన సంస్థ ప్రతినిధి రమేష్.. తమ యాజమాన్యం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళతానని హామీ ఇచ్చారు. రోడ్డుపై గోతులు పూడ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పారు. బాంబు బ్లాస్టింగ్ రాత్రి సమయాల్లో కాకుండా పగలే తక్కవ మోతాధులో పేల్చుతామని చెప్పారు. దింతో ప్రజలు అందోళన విరమించారు.

## హెల్మెట్లను ధరించి ప్రాణాలను కాపాడుకోండి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, సిబ్బంది ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఈనాడు పత్రికను దహనం చేసిన వైసీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ఈనాడు పత్రిక ప్రచురించిన అసత్యకథనాలకు వ్యతిరేకంగా శుక్రవారం చింతలపూడిలో వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనాడు దినపత్రిక అసత్యకథనాలను దగ్ధం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు నిరసనగా సిపిఎం ధర్నా



పెనుమంట్ర, ఫిబ్రవరి–24, ప్రభాతవార్త: ఆహార సూచికలో 121 దేశాల్లో మన దేశం 107 వ స్థానంలో ఉన్న, మోడీ మాత్రం దేశం వెలుగుతోందని , అభివృద్ధిలో దూసుకుపోతుందని అమృత కాలమని అపహాస్యంగా మాట్లాడటం సిగ్గుగా లేదని సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు ఎద్దేవా చేశారు. శుక్రవారం బ్రాహ్మణ చెరువు చిన్న వంతుల వద్ద పార్టీ ఆధ్వర్యంలో బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా కోతలు ప్రజలకు తలపెట్టి , కార్పొరేట్లకు దోచిపెట్టి , రాష్ట్రానికి జిల్లాకు తీరని అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్ నిరసనగా ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ మోడీ ప్రజల బాగోగులు కోతలు పెట్టి , రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం చేసిన ముఖ్యమంత్రి , అధికార వైసిపి గొంతు విప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాన ప్రతిపక్షం టిడిపి , జనసేనలు విమర్శించలేదు కదా బలపరచడం సిగ్గుచేటు అన్నారు. భారాలు, కోతలు , వాతల కేంద్ర బడ్జెట్ ను ప్రజలు, మేధావులు , అన్ని పార్టీలు నిర్వహించాలని కోరుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ఇందుకూరి వెంకట్రాజు , తేనేటి ఆంజనేయులు , మాదాసు లక్ష్మణరావు , చదలవాడ చిన్నబ్బులు , కముజు రామకృష్ణ , వేజర్ల సూర్యనారాయణ , తానేటి నాగేశ్వరరావు , దంపనబోయిని ఏరియా , చింతపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## డి.గోపవరం ఆర్బీకేను పరిశీలించిన ఎంపీడీవో



నిడమర్రు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : నిడమర్రు మండలం డి.గోపవరం రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణాన్ని శుక్రవారం ఎంపీడీవో పీవీవీ.ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## తపాలా ఖాతాలు రద్దు కాకుండా చూసుకోండి

అత్తిలి – ప్రభాత వార్త :వరుసగా మూడు సంవత్సరాలు లావాదేవీలు నిర్వహించని తపాలా ఖాతాలు నిలుపుదల చేస్తారని అత్తిలి పోస్ట్ మాస్టర్ సిహెచ్.వి .సుబ్బారావు తెలిపారు .రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం మూడు సంవత్సరాలు కార్యకలాపాలు నిర్వహించని వారు వెంటనే తమ ఖాతాలను పునరుద్ధరించుకోవాలని కోరారు .మార్చి నెలాఖరులోగా ఖాతాదారులు పునరుద్ధరించుకోవాలని అన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా మహిళలకు సూక్ష్మ భీమా సదుపాయం కల్పించినట్లు సుబ్బారావు తెలిపారు .నెలకు కనీసం 36 రూపాయలనుండి 375 రూపాయల వరకు పొదుపు చేయవచ్చని తెలిపారు .భీమా సొమ్ముతోపాటు అదనంగా 20 వేలు రూపాయలు బోనస్ గా అందచేస్తారని చెప్పారు .20 వేలు వరకు భీమా సదుపాయం ఉంటుందన్నారు .

## డ్రైన్‌లలో చెత్త వేయవద్దు

తణుకు – ప్రభాత వార్త :తణుకు మునిసిపాలిటీ పరిధిలోని వెంకటరాయపురం వార్డ్ సచివాలయం పరిధిలోని నాగేంద్రనగర్ ఏరియాలలో ను , ఎ.పి. హెచ్.బి.కాలనీ వార్డ్ సచివాలయం పరిధిలోని స్లమ్ ఏరియాలోని ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైన్ లలో విచక్షణా రహితంగా వేస్తున్న చెత్త వలన మురుగునీరు పారుదలకు ఆటంకం కలిగి, డ్రైన్ లు అన్నీ దోమల ఉత్పత్తి స్థావరాలు గా మారుచున్నాయని అన్నారు. స్థభ్ధత గా ఉన్న నీరు అంటే నిలిచిపోయిన నీటి మీద మాత్రమే దోమలు గుడ్లు పెడతాయాని,పారుతున్న నీటిపై గుడ్లు పెట్టలేవని,ఈ గుడ్లు అన్నీ 8 వ రోజు నాటికి దోమలుగా మారతాయని,అందువలన డ్రైన్ లలో చెత్త వేసి దోమల ఉత్పత్తిని పెంచ వద్దని,డ్రైన్ డస్ట్ బిన్ కాదని,డ్రైన్ మురుగు నీరు పారుదలకు ఉద్దేశించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సమిష్టి గా దోమల నివారణకు కృషి చేయాలని, ఫ్రైడే డ్రై డే ను ప్రామాణికంగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రెటరీ డి.మంజుల,సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, తాతాజీ, ఆశా కార్యకర్తలు శ్రీమౌనిక,నాగలక్ష్మి, వాలంటీర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు నిరసన

.తణుకు– ప్రభాత వార్త: బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెడుతూ, ప్రజలు పై భారాలు వేసేదిగా ఉన్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ. ప్రతాప్ విమర్శించారు. స్థానిక నరేంద్ర సెంటర్ లో మోడీ ప్రభుత్వం బడ్జెట్ నిరసిస్తూధర్నా, నమూనా ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టిన చివరి బడ్జెట్ లో కూడా ఏపీ కి ఏలాంటి న్యాయం దక్కలేదని విమర్శించారు. ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలమైనదని, ప్రజలకు వ్యతిరేకమైందని పేర్కొన్నారు. సంక్షేమ రంగానికి నిధులు భారీగా తగ్గించారని , దీనివలన ప్రజలు పై భారాలు పెరుగుతాయి అని అన్నారు. గడిచిన 8సంవత్సరాల కాలంలో కార్పొరేట్లకు రాయితీలు,ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు భారాలు వేసిన ఘనత మోడీకే దక్కుతుందని అన్నారు. మోడీ దూకుడికి వచ్చే ఎన్నికలలో ప్రజలు కళ్లెం వేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఏ. అజయ కుమారి, కామన మునిస్వామి, గార రంగారావు, పి యల్. నర్సింహారావు, యన్. ఆదినారాయణ బాబు, కేశవ, గోవింద రాజు, అంబటి బ్రాహ్మజీ, రమేష్,ఫణిబాబు, శ్రీనివాస్,యన్. చిన్నారావు, టీ. వెంకటేశ్వర రావు,టీ. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంకను అభినందించిన వైసీపీ నాయకులు



అత్తిలి – ప్రభాత వార్త :శాసనమండలికి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేట్ అయిన ప్రముఖ పారిశ్రామిక వేత్త రాష్ట్ర యంయస్ యంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వంక రవీంద్ర నాథ్ ను వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ బుడితి సుజన్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు .వారితో పాటు మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు తమ్మాబత్తుల రాము, పార్టీ నాయకులు సబ్బితి రాజేష్, యడ్లపల్లి దుర్గారావు,పాలపర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలి



తణుకు– ప్రభాత వార్త :ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం పిలుమేరకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశాలవారీ పోరాటంలో భాగంగా శుక్రవారం సాయంత్రం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తణుకు తాసిల్దార్ పి.ఎన్.డి. ప్రసాద్ కు సమర్పించారు. ఏ.పి.టీ.ఎఫ్. సంఘ రాష్ట్ర పూర్వ కార్యదర్శి అయినపర్తి రాజ గోపాల్, ప.గో.జిల్లా శాఖ పూర్వ అధ్యక్షులు పి. ఎన్. వి. ప్రసాదరావు లు మాట్లాడుతూ సి.పి.ఎస్. ను రద్దు చేయాలనీ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేయాలనీ, పి.ఎఫ్.,ఏ.పి.జి.ఎల్.ఐ., జి.ఐ.ఎస్. తుది చెల్లింపులు,ఋణములు తక్షణం చెల్లించాలానీ కోరారు. కె.రాంబాబు, కోట రామ ప్రసాద్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఏ.పి.టీ.ఎఫ్. ప.గో.జిల్లా ఉపాధ్యక్షులు అల్లం వీరభద్రరావు, కె.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్ సి.హెచ్.సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా నుండి రాష్ట్ర కౌన్సిలర్ కోట రామ ప్రసాద్, .జిల్లా కార్యదర్శులు పి.జనార్ధనస్వామి, వి.రామ్ మోహన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.ఎస్. జాన్సన్, పెనుగొండ మండల శాఖ అధ్యక్షులు సి.హెచ్. నరేంద్ర, పెనుగొండ మండల శాఖ అధ్యక్షులు పి.వి.రాఘవులు, ప్రధాన కార్యదర్శి పి.పోతురాజు, ఆచంట మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఈ. ఎస్. ఎస్. వి. పి. శేషుబాబు, రిటైర్డ్ హైస్కూల్ హెచ్.ఎమ్. పి.వెంకటరెడ్డి, తణుకు మండల శాఖ నాయకులు కె.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## చిన్నారులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలి



నిడమర్రు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం చిన్నారులకు పౌష్ఠికాహారం అందించాలని ఎంపీడీవో పీవీవీ.ప్రకాష్ సూచించారు. శుక్రవారం నిడమర్రు మండలం డి.గోపవరం ఎంపీపీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రకాష్ మాట్లాడుతూ చిన్నారుల విద్యకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్ఠికాహారాన్ని అందిస్తుందన్నారు. ఆయా పథకాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బి.బాలామణి, డిజిటల్ అసిస్టెంట్, అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

## జిల్లావ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరణ..




తణుకు ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: తణుకు పట్టణం నందు తణుకు బార్ అసోసియేషన్ సభ్యులు ఈరోజు తమ విధులను నిలిపివేసి ధర్నా నిర్వహించినారు. రంగారెడ్డి జిల్లా ఎల్. బి నగర్ నందు న్యాయవాది నారపాక సురేంద్ర పై ప్రతివాదులు దాడి చేసి, హత్యా ప్రయత్నం చేశారు, న్యాయం కోసం పోరాడే న్యాయవాదిపై కక్ష కట్టి దాడి చేయడాన్ని ఖండిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెన్నపు సుధాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించారని అన్నారు సురేంద్ర పై దాడి చేసిన వారిని శిక్షించాలని ఇలా ఏ న్యాయవాదికి జరగకూడదని న్యాయం కోసం న్యాయవాద వృత్తిని ఎంచుకుని తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా న్యాయం కోసం పోరాడే వారానికి రక్షణ కల్పించాలని వెన్నపు సుధాకర్ అన్నారు, అసోసియేషన్ అధ్యక్షులు వెలగల సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ న్యాయం చేసే న్యాయవాదులపై దాడులను నిరసిస్తూ న్యాయవాదులకే రక్షణ లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి తెలిపారు, న్యాయవాదుల పై దాడులు చేసే వారి కోసం ప్రత్యేక చట్టం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి, గొల్లపల్ల అంబేద్కర్, సుదర్శన శ్రీనివాస్, వేంద్ర రవి, పాలూరి అశోక్ కుమార్, రాజాల జనార్ధన్, పొట్ల విజయకుమార్, కుటుంబరావు, ఏ సువర్ణ, జ్యోతి బాబు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

## న్యాయవాదులు విధులు బహిష్కరణ



నరసాపురం.. ప్రభాతవార్త : ఎల్బీనగర్ కు చెందిన ఎన్ సురేంద్ర పై ప్రతివాదులు దాడి చేసి హత్యా ప్రయత్నం చేయడాని నిరసిస్తూ నరసాపురం బా ర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించారు ఇటువంటి పైశాచిక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలి అన్నారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ నేతృత్వంలో ఆందోళనలు జరిపారు కోర్టు గేటు వద్ద న్యాయవాదులుకలిసి నినాదాలు చేశారు

## అసత్య కథనాలు ప్రచారం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : తప్పుడు రాతలతో ఒక దినపత్రిక (వార్త కాదు) ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. కేవలం అబద్ధపు రాతలతో ఆ పత్రిక ప్రజల్ని తప్పుద్రోవ పట్టిస్తూ చంద్రబాబును అధికార పీఠంపై కూర్చోబెట్టడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. పాత ఫొటోలను ప్రచురిస్తూ పోలీసులు కొట్టకుండా కొట్టినట్లు కల్పిత రాతలు రాసి ప్రజలకు ప్రభుత్వం, పోలీసుల పట్ల గందరగోళానికి గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఇటువంటి బూటకపు పత్రికలను తిప్పికొట్టాలని, బహిష్కరించాలని, ఇటువంటి నీచ రాతలు రాస్తున్న ఆ పత్రిక ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు హితవు పలికారు.

## రహదారి ప్రమాదంలో వివాహిత మృతి

పోడూరు, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త : పాలకొల్లు–మార్టేరు రహదారిపై జిన్నూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఏఎస్సై కేతా నాగేశ్వరరావు తెలిపిన కథనం ప్రకారం.. నరసాపురం మండలం లిఖితపూడికి చెందిన యనమదుర్తి సుబ్బారావు, భార్య మంగతాయారు కలిసి (55) ద్విచక్ర వాహనంపై పెనుగొండ మండలం కొఠాలపర్రు గ్రామం లో వివాహానికి హాజరయ్యారు. తిరిగి ప్రయాణమై లిఖితపూడి వచ్చే క్రమంలో జిన్నూరు కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్దకు వచ్చేసరికి వెనకనుంచి టిప్పర్ లారీ వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో మంగతాయారు తలపై నుంచి లారీ వెళ్లడంతో నుజ్జునుజ్జు అయింది. సుబ్బారావుకు గాయాలు తగలడంతో వెనుక వస్తున్న బంధువులు ఎసహాకారంతో 108లో పాలకొల్లు ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. సుబ్బారావు వైద్యం పొందుతున్నాడు. దీనిపై కుమారుడు హనుమకుమార్ ఫిర్యాదు మేరకు ఏఎస్సై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 26న చిన్నారులకు ఉచిత ఇన్సూలిన్ పంపిణీ



ఉంగుటూరు (నిడమర్రు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఉంగుటూరు పాతూరి కళ్యాణ మండపంలో డాక్టర్ పాతూరి విష్ణుప్రియరావు సౌజన్యంతో ఈ నెల 26వ తేదిన ఉదయం 7 గంటలకు సుగర్ వ్యాధిగ్రస్తులైన 18 ఏళ్ళ లోపు చిన్నారులకు ఇన్సూలిన్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పాతూరి వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వ్యాధిగ్రస్తులకు టెస్టింగ్ కిట్లు, బ్లడ్ సెలైవా శాంపిల్స్, పౌష్టికాహారం అందజేయనున్నామన్నారు. శిబిరానికి వచ్చే వారికి భోజన సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. సుగర్ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రామాలయానికి ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని పురాతన రామాలయంలో ఎటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం లేదని, ధ్వజస్తంభం శిథిలమై ఆరేళ్ళు అయినా పునర్నిర్మించే ప్రక్రియను దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఏలూరు జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు విమర్శించారు. పట్టణ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ధర్మకర్తల మండలి నియామకం జరగలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో పట్టణ ధార్మిక సెల్ అధ్యక్షుడు తుమ్మలపల్లి బ్రహ్మాజీ, 29వ వార్డు ధార్మిక సెల్ కన్వీనర్ సాయిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో న్యాయవాదులు నిరసన



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తెలంగాణాకు చెందిన న్యాయవాది సురేంద్రపై నల్గొండ జిల్లాలో ఆయన వాదిస్తున్న కేసులను ప్రతివాదులు అత్యంత పాశవికంగా దాడి చేసి గాయపర్చడంపై శుక్రవారం జంగారెడ్డిగూడెం న్యాయవాదులు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. విధులను బహిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాశం ప్రతాప్, నాఉలు, ఉద్దండం ఏసుబాబు, అచ్యుత శ్రీనివాసరావు, బలుసు శ్రీనివాస్, భాషా శ్యాంబాబు, జీఎస్ఆర్.మూర్తి, శేఖర్, సొలస ధర్మరాజు, బి.లతాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సిఫార్సు మేరకే ఎరువులు వాడాలి



పోడూరు, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త : ఎరువులు, పురుగు మందులు సిఫార్సు మేరకు మాత్రమే వాడాలని డి. ఆర్. సి. శ్రీను అన్నారు. తూర్పుపాలెం గ్రామంలో శుక్రవారం పొలంబడి మరియు సాముహిత ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంట చివర దపగా యూరియా మరియు పోటాష్ వాడలని రైతులకు తెలియపరిచరు. సేంద్రియ పర్వతులు పాటించి రసాయనిక ఎరువుల వాడకన్ని తగ్గించన్నారు. ఎలుకలు వలన రైతులు సాముహితంగా ఎలుకల మందును పెట్టాలి అన్నారు. ఈ నెల 25వ తేదీన అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఉచితంగా ఎలుకల మందు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఏ.డి.ఏ సరస్వతి ,ఏ. ఓ జి. సత్యనారాయణ , డి.ఆర్. సి. ఎ.ఓ , వి.ఎ.ఎ లు కాళిమత, పి.ప్రభాకర్ , హరిత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఎస్‌డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ఈ నెల 26 నుంచి మార్చి 2వ తేది వరకు రెండు సెషన్స్‌లో పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం పరీక్ష పేపరు ఆన్‌లైన్ విధానంలో సరఫరా చేయబడుతుందని, నాన్ జంబ్లింగ్ విధానం ద్వారా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. 90మంది విద్యార్థుల ఈపరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

## నూకాలమ్మ ఆలయానికి విరాళం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నూకాలమ్మవారి ఆలయానికి శుక్రవారం మైరెడ్డి జగదీష్, లలితా భవానీ దంపతులు రూ.10,110లు విరాళంగా అందజేశారని ఆలయ కమిటి ఎఛైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. ఉదయం కొత్త అమావాస్య, ఉగాది ఉత్సవాల 59వ వార్షిక జాతర కార్యక్రమాలకు శాస్త్రోక్తంగా రాట పాతి అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు మనోజ్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## నిర్మాణం వేగం పెరగాలి



భీమవరం: ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ప్రభుత్వం ఉచితంగా కట్టించే ఆప్షన్-3 పేదల ఇళ్ళ నిర్మాణాల వేగం పెరగాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి ఆప్షన్-3 పేదల ఇళ్ళ నిర్మాణాలపై ఏజెన్సీల ప్రతినిధులు, గృహ నిర్మాణం, మైనింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్-3 ఎంపిక చేసుకున్న లబ్ధిదారులు 37,826 మంది ఉన్నారని, ఇప్పటికి 6,758 గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఏజెన్సీలు సామర్థ్యానికి తగినన్ని గృహాలను మ్యాపింగ్ చేసే నిర్మాణాలకు అప్పగించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. తణుకు, నరసాపురం, పాలకొల్లు లే అవుట్ల లెవెలింగ్ పనులకు అవసరమైన మట్టికి మైన్స్ అధికారులు సోమవారం నాటికి పర్మిషన్లు మంజూరు చేయాలన్నారు. అలాగే పెద్ద లేఔట్లలో బేస్మెంట్ ఫిల్లింగ్ కొరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి పిడి పిచ్చయ్య, డిఈలు, మైనింగ్ శాఖ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బడి మానేసిన పిల్లల పై శ్రద్ధపెట్టాలి




భీమవరం: ఫిబ్రవరి 24. ప్రభాతవార్త : చదువు మానేసి బడి బయట వున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నంబరు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి డ్రాప్ అవుట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 473 మంది పిల్లలు బడి బయట ఉన్నారని, వీరందరిని పాఠశాలలో చేర్చేందుకు చర్యలను వేగవంతం చేయాలన్నారు. అనారోగ్య కారణాలు, మైగ్రేషన్, బాల్య వివాహాలు తదితరాలు డ్రాప్స్ ఔట్స్ కు కారణంగా ఉన్నాయన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న ఆడపిల్లలను పట్టణ వసతి గృహాల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనారోగ్య కారణాలు చూపుతున్న వారి వివరాలను ఫోటోతో సహా సేకరించి ఉంచాలన్నారు. చదువుకునే వయసులో ఉన్న పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో బడిబయట ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఇఓ ఎ.వెంకటరమణ, సమగ్ర శిక్ష ఎపిసి పి.శ్యాంసుందర్, ఎ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ శ్రీమతి జిఎజె దీవెనమ్మ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి, భీమవరం డి ఎల్ డి వో కె.కృష్ణ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## కాసర సరోజారెడ్డికి పురస్కారం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఎంబి.సోషల్ క్లబ్‌లో చైతన్య కళావేదిక నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రతిభ స్కూలు ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డికి స్వర్గీయ మాతంగి విజయరాజు స్మారక అవార్డును బహూకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం పురస్కార గ్రహీత సరోజారెడ్డిని పలువురు అభినందించారు. ఆమె మరిన్ని పురస్కారాలు, అవార్డులు పొందాలని కోరారు.

## సర్రాజు సంతాప సభలో పాల్గొనండి



ఉండి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : ఈనెల 25వ తేదీన కోట్ల ఫంక్షన్ హాల్ లో జరగబోయే దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే , పాత పాటి సర్రాజు సంతాప సభలోవైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ,శ్రేయోభిలాషులు ,బంధుమిత్రులు, అభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కుమారులు వాసు, వర్మ ,పిలుపునిచ్చారు .ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు .సర్రాజు మరణం పార్టీకి తమ కుటుంబానికి తీరని లోటుని ఆవేదన వ్యక్తం చేశారు .సర్రాజు ఆసాయాసాధనకు తమ వంతు కృషి చేస్తామన్నారు .ఆయన ఏ లోకంలో ఉన్న ఆయన ఆశీస్సులు తమపై ఉండాలని ఆకాంక్షించారు .మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సంతాప సభను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు .

## అదానీ కుంభకోణాలపై విచారణ జరిపించాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అదానీ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, బ్యాంకుల నుంచి తీసుకున్న లక్షల కోట్ల రూపాయలు తిరిగి కట్టించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు టి.రామకృష్ణ, ఎ.రవి, టి.దుర్గారావు, నాగమణి, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బడ్జెట్ భారీ కోతకు నిరసన

తణుకు, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త: పశ్చిమగోదావరి తణుకు కేంద్రంలో బడ్జెట్ భారీకోతాకు నిరసనగా ధర్నా మరియూ అధిక ధరలు తగ్గించాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని 2023 -2024 కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి కేటాయింపు నిధులు కోతలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. తణుకు ఎమ్మార్వో ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిన సిఐటియు రాష్ట్ర నాయకులు ప్రతాప్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 45 లక్షల కోట్ల రూపాయలు కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ బడ్జెట్ లో పేదల సబ్సిడీలకు, రైతులకు వ్యవసాయ కార్మికులకు దళితులకు గిరిజనులకు వివిధ రంగాలకు కేటాయింపులు గతం కన్నా భారీగా కోతలు విధించారని వారువిమర్శించారు .ముఖ్యంగా ఉపాధి హామీకి 33 శాతం తక్కువ నిధులు కేటాయించిందని, ఆహార సబ్సిడీ మీద 90 వేల కోట్ల రూపాయలు ఎరువులు, మీద 50 వేల కోట్ల రూపాయలు పెట్రోలియం ఉత్పత్తుల మీద 11 వేల కోట్ల రూపాయలు కేటాయింపులు తగ్గించిందని వారు తెలిపారు. ఒకపక్క ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తుందని ఆయన అన్నారు. వారికి పన్నుల రాయితీలను పెంచారని వారు తెలిపారు. 2014లో బిజెపి ఇచ్చిన హామీలను ఈరోజు వరకు అమలు జరపలేదని ప్రత్యేక హెూదాను ఇవ్వలేదని వారు తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్రంగా ఉందని అందుకు బిజెపి విధానాలే కారణమని వారు అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమగా ఉన్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేసేందుకు చూస్తుందని వారన్నారు. బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన ద్రోహాన్ని అధికార పార్టీ వైసిపి ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం జనసేన పట్టించుకోవడంలేదని రాష్ట్రానికి జరుగుతున్న ద్రోహాన్ని ప్రశ్నించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాడి రంగారావు కామని ముని స్వామి తదితరులు పాల్గొన్నారు..

## కేంద్రం విధానాల వల్లే రాష్ట్రం అధోగతి - సిపిఎం విమర్శ


నరసాపురం ప్రభాతవార్త : రాష్ట్రంలో అమలు చేయాల్సిన రైల్వే ప్రాజెక్టు లు నీటిపారుదల శాఖలకు సంబంధించిన ప్రాజెక్టులు కానీ ఒక్క అడుగు కూడా ముందు కు పడకపోవడానికి కేంద్ర అనుసరిస్తున్న విధానాలే కారణమని సిపిఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014 తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోగా నిరుద్యోగాన్ని తగ్గించేందుకు ఏ విధమైన పరిశ్రమలు గాని ఉపాధి పథకాలు గాని అమలు చేయలేదని ఎద్దేవా చేశారు .కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పోలవరం ప్రాజెక్ట్ పోలవరం నిర్వాసితులకు పునరావాసం తదితర సమస్యలను పక్కన పెట్టారన్నారు .స్థానిక సిపిఎం నాయకులు కార్యకర్తలు తాసిల్దార్ కార్యాలయం గేటు వద్ద గురువారం ధర్నా జరిపారు తాసిల్దార్ ఫాజిల్ కు ఇచ్చారు కేంద్ర బడ్జెట్ పై మూ చ్చర్ల త్రిమూర్తులు కౌరు పెద్దిరాజు పి నారాయణ రావు మంచి లి నీలకంఠ పొన్నాడ



రాము తదితరులు నాయకత్వం వహించారు.

## పంచాయతీ కార్యదర్శులు జవాబుదారి తనంతో ఉండాలి

భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబు దారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ విస్తరణ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు విలువైన సేవలు అందించాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు కూడా జిల్లా స్థాయి స్పందనకు వచ్చి దరఖాస్తు అందించే పరిస్థితికి స్వస్తిపలికేలా కార్యదర్శుల సేవలు ఉండాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం 3.00 గంటల నుండి 5.00 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్పందన దరఖాస్తులను తీసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. భీమవరం డివిజన్ లోని 52 గ్రామాల్లో ఇప్పటికే భూ రీ సర్వే పనులు పూర్తయ్యాయ న్నారు. నరసాపురం డివిజన్లో సోమవారం నుండి భూ రీ సర్వే పనులు ప్రారంబంకానున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమృత సరోవర్ పథకం కింద గ్రామాల్లోని చెరువుల అభివృద్ధికి ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఉన్న చెరువుల పూడికతీయడం, కొత్తచెరువుల నిర్మాణాలు ఎన్ఆర్ఇజీఎస్ కింద చేపట్టాల్సిఉందన్నారు. వీటితోపాటు చెరువు గట్లను పటిష్ట పరచడం, వాకింగ్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం, పంచాయతీ



ఆదాయం ఇచ్చే మొక్కలు నాటడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న జూన్ నెలాఖరులోపు పనులు పూర్తి చేసేందుకు ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రెటరీలు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. పంచాయతీల సహకారం లేకపోతే పనులు పూర్తికావని, ముందుగా చెరువులలోని నీటిని తోడించి, ఆరగట్టి ఎన్ఆర్ఈజీఎస్ పనులకు అప్పగించాల్సి ఉంటుందన్నారు. చెరువుల పూడికతీతతో వచ్చిన మట్టిని చెరువు గట్లు ప్రతిష్ట పరిచేందుకు ఉపయోగించాలన్నారు. అలా కాకుండా మట్టిని వినియోగించాలంటే పంచాయతీలో తీర్మానం చేసి గ్రామంలోని స్మశాన వాటికలు, లోతట్టు ప్రాంతాలకు మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి యద్దటి లేకుండా ముందుగానే తాగునీటి చెరువులను నీటితో నింపుకోని, మళ్లీ నీటి విడుదల వరకు వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.

## దాతల సహకారం తో సుకన్య ఖాతాలు




భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : తపాలా శాఖ సుకన్య యోజన సంక్షేమ పథకానికి 44 అకౌంట్స్ దాతల సహకారంతో చెల్లించిన కార్యక్రమం భీమవరం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించారు. పోస్టల్ సీనియర్ సుపరెంటెండెట్ పి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రధానమంత్రి చిన్నారి బాలికలకు కోసం ప్రవేశపెట్టినటువంటి సుకన్య యోజన సంక్షేమ పథకానికి మంచి స్పందన ఉందని భారత దేశంలో ఈ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని , దానికి తోడు భీమవరంలో సంఘ సేవకులు చెరుకూడా రంగసాయి దాతలు సమీకరించి ఆడపిల్లల కొరకు 250 రూపాయలు చొప్పులు చెల్లించడం గొప్ప విశేషమని ,చాలా అభినందనీయమని అన్నారు. హెడ్ పోస్ట్మాస్టర్ కె అసిబాబు సుకన్య యోజన పథకం వివరాలు తెలుపుతూ 250 రూపాయలు అకౌంట్లో వేసుకుని నెల నెల కొంత మొత్తాన్ని జమ చేయడంతో 14 సంవత్సరాలు కు రెండు లక్షల సుమారు ఆడపిల్ల పెళ్లికి సమయానికి చేతికి అంది వస్తాయని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మ్యాజిక్ స్టార్ బోస్ కు కళా రత్న అవార్డు అందుకున్న సందర్భంలో బోస్ ను సంప్రదించి వారి ఆర్థిక సహకారంతో 250 రూపాయలు చొప్పున 40 మందికి పదివేల రూపాయలు సుకన్య పథకం కి సంబంధించి సూపరిండెంట్ సుబ్రహ్మణ్యం గారికి అందించామని తెలిపారు.

## ధరలు తగ్గించాలి

భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : అధిక ధరలు తగ్గించాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని 2023 -2024 కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి కేటాయింపు నిధులు కోతలకు వ్యతిరేకంగా పెంటపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెంటపాడు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ధర్నా అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిన సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబురావు సిపిఎం పెంటపాడు మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి సిఐటియు జిల్లా నాయకులు సిరిపరపు రంగారావు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 45 లక్షల కోట్ల రూపాయలు కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ బడ్జెట్ లో పేదల సబ్సిడీలకు, రైతులకు వ్యవసాయ కార్మికులకు దళితులకు గిరిజనులకు వివిధ రంగాలకు కేటాయింపులు గతం కన్నా భారీగా కోతలు విధించారని వారువిమర్శించారు . 2014లో బిజెపి ఇచ్చిన హామీలను ఈరోజు వరకు అమలు జరపలేదని ప్రత్యేక హెూదాను ఇవ్వలేదని వారు తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్రంగా ఉందని అందుకు బిజెపి విధానాలే కారణమని వారు అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమగా ఉన్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేసేందుకు చూస్తుందని వారన్నారు. బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన ద్రోహాన్ని అధికార పార్టీ వైసిపి ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం జనసేన పట్టించుకోవడంలేదని రాష్ట్రానికి జరుగుతున్న




ద్రోహాన్ని ప్రశ్నించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బంకూరు నాగేశ్వరరావు, మాదాసు శ్రీను ,వెలగల పల్లారెడ్డి, కరక వెంకట్రావు, సత్తి శ్రీనివాసరెడ్డి ,కొయ్యల శ్రీను , కొయ్యనచంటి. వేపకాయల సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## కోపరేటివ్ సొసైటీలు బలోపేతానికి కృషి చేపట్టాలి

### - మార్చిలో సీనియర్ అధికారులతో కోపరేటివ్ సొసైటీలు రికార్డుల తనిఖీలు

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో కోపరేటివ్ సొసైటీలో అమలు అవుతున్న పనులకు సంబంధించి జిల్లాలోని సీనియర్ అధికారులతో మార్చి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు రికార్డుల తనిఖీ లు పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం గోదావరి సమావేశ మందిరంలో జిల్లాలోని సొసైటీ సీఈవోలు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ పరపతి సంఘాల కార్యదర్శులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో కోపరేటివ్ సొసైటీలు బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కొన్నిచోట్ల సొసైటీలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి



వచ్చిందని, వీటిపై విచారణ చేపట్టి నివేదికను సమర్పించాలని విచారణ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంగించి అవకతవకలు జరిగినట్లు విచారణలో రుజువు అవుతే వారిపై చట్ట ప్రకారం, చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సొసైటీల ద్వారా ఇచ్చిన రుణాలను రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా కొన్ని సొసైటీలు, లాభాల బాటలో ఉన్నాయని, సొసైటీలు రైతులకు ఇస్తున్న రుణాల రికవరీలో పాటు సొసైటీ కి లాభం చేకూర్చే వ్యాపారాలు కూడా చేసి సొసైటీ అభివృద్ధిలో తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి టి.ప్రవీణ, డిసిసిబి జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రీదేవి, జిల్లా ఆడిట్ అధికారి ఏ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## నాజీర్ కామెంట్‌కు హార్మన్‌ప్రీత్ కౌంటర్!

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న మహిళా టి20 ప్రపంచకప్‌నుంచి భారత్‌జట్టు గురువారం నిష్క్ర మించింది. కేప్‌టౌన్‌లో జరిగిన సెమీఫైనల్ మొదటిమ్యాచ్‌లో ఐదుపరుగులతేడాతో ఓటమి చవిచూసిన భారత్‌జట్టు రెండోసారి ఫైనల్‌కి చేరే అవకాశం చేజార్చుకుంది. జట్టు విజయానికి 33 బంతుల్లో 41పరుగులుచేయాల్సిన స్థితిలో హార్మన్ ప్రీత్ రనౌట్‌కాగానే అక్కడినుంచి టీమ్ ఒత్తిడికి గురయింది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజీర్ హుస్సేన్‌మాత్రం హార్మన్‌రనౌట్‌ను స్కూలు పిల్లల తప్పిదంగా వర్ణించాడు. నిర్లక్ష్యంగాపరుగెత్తి బ్యాట్‌ని సరిగా క్రీజులో పెట్టలేక పోయిందని వ్యాఖ్యలు చేసాడు. నాజిర్ హుస్సేన్ వ్యాఖ్యలకి హార్మన్‌ప్రీత్ కౌంటర్ ఇచ్చింది. క్రికెట్‌లో బ్యాటర్లు అలా రనౌటవడం చాలాసార్లు నేను చూసాను. కొన్ని సార్లు క్రీజుదగ్గర బ్యాట్‌స్టక్ అవుతుంటుంది. సెమీస్‌లో నాకు స్టక్ అవడం మా దురదృష్టం. నేను అది స్కూల్‌గర్ల్ తప్పిదంగా భావించడంలేదు. మేం ఇంటర్నేషనల్‌స్థాయిలో మ్యాచ్ ఆడుతున్నాం. ఓవరాల్‌గా ఆరనౌట్ బ్యాట్‌లక్ అంతే అని హార్మన్ ప్రీత్‌చెప్పింది.

## ఆరుకోట్లతో ఆవాస్ ప్రాజెక్టులో కోహ్లీ ఇల్లు కొనుగోలు

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్‌విరాట్‌కోహ్లీ భారీ ఖర్చుతో ఒక కొత్త ఇల్లుకొన్నాడు. ముంబయి లోని ఆలీబాగ్‌లో ఈ ఇంటిని కొన్నట్లు తెలుస్తోంది. ఇక్కడచేపట్టిన లగ్జరీ బంగ్లాప్రాజెక్టు ఆవాస్ విలేజ్‌లో ఒక ఇంటిని కొన్నాడు. మొత్తం రెండువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఇంటిని ఆరుకోట్లకు కోహ్లీ కొనుగోలుచేసినట్లు సమాచారం. ఈ ఇళ్లకు సెలబ్రిటీల్లో మంచి డిమాండ్ ఉన్నట్లు ప్రాజెక్టునిర్వాహకులు చెపుతున్నారు. ఆవాస్ ప్రాజెక్టుకు కేవలం ఐదునిమిషా ల్లోనే మాండ్వాజెట్టికి వెళ్లవచ్చు. ఇక్కడినుంచి స్పీడ్ బోట్లపైముంబయి వెళ్లడానికి కేవలం 15 నిమిషాలు పడుతుందని ఆవాస్ లివింగ్‌ప్రాజెక్టు లీగల్ కన్సల్టెంట్ మహేష్ మాత్రే త ఎలిపారు. ప్రస్తుతం ఆసీస్ టూర్‌వల్ల కోహ్లీ బిజీగా ఉన్నాడని, ఆతని సోదరుడు వికాస కోహ్లీ ఈ ఇంటి రిజిస్ట్రేషన్‌ప్రక్రియ పూర్తిచేసాడని మాత్రే వివరించాడు. స్టాంప్‌డ్యూటీకింద రూ.36 లక్షలు చెల్లించారు.

# సెమీస్ ఓటమిపై హార్మన్‌ప్రీత్ భావోద్వేగం



**కేప్‌టౌన్:** ప్రపంచకప్‌ట్రోఫీని ముద్దాడాలన్న లక్ష్యంతో ధీటుగా ఆడినప్పటికీ సెమీస్ మ్యాచ్ ఓటమి పాలవడంపై భారత మహిళా కెప్టెన్ హార్మన్‌ప్రీత్ తీవ్ర భావోద్వేగానికి లోనయింది. గత ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచిన భారత్ ఈసారి సెమీస్‌లోనే ఇంటిబాటపట్టింది. ఈక్రమంలోనే హార్మన్ కన్నీటిపర్యంతం అయింది. అక్కడే ఉన్న భారత మాజీ సారథి అంజుమ్‌చోప్రా హార్మన్‌ను అక్కున చేర్చుకుని ఓదార్చింది. ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని హార్మన్‌కు ఓదార్పుమాటలు చెప్పింది. ఇందుకుసంబంధించిన దృశ్యాలు ఇపుడు వైరల్ అయ్యాయి.

మ్యాచ్‌ప్రెజెంటేషన్‌సమయంలో సన్‌గ్లాసెస్‌ధరించిన హార్మన్ తన కన్నీటిని మాతృదేశం చూడకూడదన్న లక్ష్యంతోనే వాటిని ధరించినట్లు చెప్పింది. దక్షిణాఫ్రికాలో అండర్19 టీమ్ ప్రపంచకప్ సాధించి ఐసిసి టైటిల్‌గెలిచారు. అదేజోష్‌తో అదేగడ్డపై ట్రోఫీని ముద్దాడాలన్న హార్మన్‌ప్రీత్‌సేన కల కలగానే మిగిలిపోయింది. ఈటోర్నీలో సెమీస్‌కు దూసుకువెళ్లినా పరాజయం తప్పలేదు. కీలక మ్యాచ్‌ముందు కెప్టెన్ కౌర్ అస్వస్థతకు గురయిందన్న వార్త కలవరపెట్టింది. అయినా ఆస్ట్రేలియాను ఎదుర్కొనే క్రమంలో బరిలోకి దిగిన హార్మన్ అద్భుత ఇన్నింగ్స్ 34 బంతుల్లో 52 పరుగులు చేసింది. 173 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా జెమీమారోడ్రిగ్స్ 24 బంతుల్లో 43పరుగులతో చెలరేగింది. హార్మన్ అర్ధశతకంతో మెరిసింది. ఆమె రనౌట్ కావడంతో టీమిండియా అవకాశాలు దెబ్బతిన్నాయి.

# గాయంతో వెళ్లడం ఎంతోబాధగా ఉంది



## ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆస్ట్రేలియా టీమ్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వివిధ కారణాలవల్ల ఇప్పటికే ఆరుగురు ఆటగాళ్ల స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. టీమిండియాతో వరుసగా రెండు టెస్టుల్లో ఓడిన ఆసీస్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో అయినా రాణించాలని ఉవ్విళ్లూరుతున్నవేళ వ్యక్తిగత కారణాలు,గాయాల బెడద వల్ల వీరుజట్టుకు దూరం అయ్యాడు. మిచెల్ స్వెప్సన్ తన తొలి సంతానం చూసుకునేందుకు స్వదేశం వెళ్లిపోగా జోష్‌హేజిల్‌వుడ్ మడమనొప్పి, వార్నర్‌మోచేతిగాయం, మ్యాట్‌రెన్షా మోకాలి గాయంతో ఆసీస్‌కువెళ్లిపోయారు. ఇక తొలిరెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం రాని ఆస్టన్ ఆగర్ దేశవాళీక్రికెట్‌పై ఫోకస్‌పెట్టి వెళ్లాడు. ఫ్యాట్‌కమిన్స్ తన కుటుంబంకోసం సొంతదేశానికి చేరుకున్నాడు.

తన తల్లి ఆరోగ్యం మెరుగుపడని కారణంగా కెప్టెన్ కమిన్స్ మూడో టెస్టుకు దూరం అవుతుండగా స్టీవ్‌స్మిత్ పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో టీమిండియాతో తొలిరెండు టెస్టులో విఫలమై జట్టుకు దూరం అయిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్‌పోస్టుతో అభిమానుల ముందుకువచ్చాడు. గాయం కారణంగా జట్టును వీడటం ఎంతోబాధగా ఉంది. ఇలాంటి చేదుజ్ఞాపకాలను కోరుకోలేదని, నాకు మద్దతిచ్చిన ప్రతి ఒక్క ఫాన్‌కు ధన్యవాదాలని, ఢిల్లీమ్యాచ్‌మేం అనుకున్నటున లసాగలేదని,మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో జట్టు పుంజుకుని మెరుగైన ప్రదర్శన చూపుతుందని ఆశిస్తున్నా అంటూ వార్నర్ ఉద్వేగానికి లోనయ్యాడు. టీమిండియాతో నాగ్‌పూర్ టెస్టులో 11 పరుగులుచేసిన వార్నర్, రెండో టెస్టులో 15పరుగులుమాత్రమేచేసాడు. ఢిల్లీ టెస్టుమధ్యలోనే మ్యాచ్‌నుంచి నిష్క్రమించాడు. తర్వాత భార్యాపిల్లలతోకలిసి హుమాయూన్‌సమాధి దర్శించిన వార్నర్ తిరిగి వెళ్లిపోయాడు. ఇన్‌స్టాలో తనఫోటోలు పంచుకుంటూ తనకు అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞ తలుతెలిపాడు.

ఆట



## ఆసీస్ ఆల్‌రౌండర్ రీఎంట్రీ

**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడో టెస్టు ఆడనున్న పర్యాటక ఆస్ట్రేలియా జట్టులోకి స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఇస్తున్నాడు. గాయాలపాలయిన ఆతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాడు. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలో మార్చి ఒకటినుంచి మూడోటెస్టుమ్యాచ్‌ప్రారంబం కానుంది. ఇప్పటికే నాగ్‌పూర్,ఢిల్లీ వేదికగాజరిగిన రెండు టెస్టుమ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడిపోయిన ఆస్ట్రేలియా టీమ్ నాలుగు టెస్టుల సిరీస్‌లో 0:2తో వెనకబడింది. మూడో టెస్టుకి కెప్టెన్ పాట్‌కమిన్స్, సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్,ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్,స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ తదితరులు దూరమయ్యారు. వారు స్వదేశానికి వెళ్లిపోయారు ఈక్రమంలో కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఆస్ట్రేలియా టీమ్‌కి గొప్ప ఊరటగా నిలిచింది. భారత్‌ఆసీస్‌మధ్య జరుగుతున్న ఈ బోర్డర్ గావాస్కర్‌ట్రోఫీలో కామెరూన్ గ్రీన్ ఇంకా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. ట్రోఫీ ఆరంభానికిముందే చేతివేలి గాయం కారణంగా ఆతడు మొదట నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. తర్వాత ఢిల్లీ టెస్టులో ఆడేలా కనిపించినా మ్యాచ్ టైమ్‌కి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. దాంతో పక్కనపెట్టారు. ఆల్‌రౌండర్ ఇపుడు తాను పూర్తిస్థాయిలోఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించాడు. రెండేళ్లనుంచి ఆసీస్ జట్టులో ఆడుతున్న కామెరూన్‌గ్రీన్ ఇప్పటివరకూ 18 టెస్టులు ఆడి 806 పరుగులుచేసాడు. వీటిలో ఆరు అర్ధశతకాలున్నాయి. అలాగే 23 వికెట్లుకూడా ఉన్నాయి. బౌలింగ్‌లో ఆతని అత్యుతమ ప్రదర్శన 5/27కావడం విశేషం.

## హాసన్‌ఆలీని కొట్టబోయిన బాబర్ ఆజమ్!



**కరాచి:** పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఓ సరదా సన్నివేశం జరిగింది. ఈ టోర్నీలో పెషావర్‌టీమ్‌కి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ ఆడుతుండగా ఇస్లామాబాద్ యునైటెడ్ టీమ్‌కి ఫాస్ట్‌బౌలర్ హాసన్ ఆలీ ఆడుతున్నాడు. తాజాగా ఈ రెండుజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో హాసన్ ఆలీని కొట్టేందుకు బాబర్ అజామ్ సరదాగా ప్రయత్నించాడు. హాసన్ ఆలీ బౌలింగ్‌లో బంతిని హిట్‌చేసిన బాబర్ అజామ్ సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో పరుగెత్తాడు. అదేసమయంలో అప్పటికే బంతి విసిరిన హాసన్ ఆలీ కాలుజారి పిచ్‌మధ్యలో కూర్చుని కనిపించాడు. దాంతో ఆతని వెనుకవైపు పరుగెత్తుకుంటూ వచ్చిన బాబర్ ఆజమ్ బ్యాట్‌ని పైకెత్తి హాసన్ ఆలీని కొట్టేలాకనిపించాడు. హాసన్‌ఆలీ వేగంగాపైకిలేచి బాబర్ ఆజమ్‌కి అందకుండా పరుగెత్తాడు. దాంతో మైదానంలోని ఆటగాళ్లతోపాటు కామెంట్రీ బాక్స్‌లోని మాజీ క్రికెటర్లుసైతం గట్టిగా నవ్వేసారు. ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పెషావర్‌టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ 58 బంతుల్లో ఏడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 75 పరుగులుచేసాడు. కానీ లక్ష్యాన్ని 14.5 ఓవర్లలోనే ఇస్లామాబాద్ టీమ్‌ఛేదించింది. హాసన్ ఆలీ నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసి 35 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు.

# స్పైస్‌జెట్ నికర లాభం రూ.110 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలోని బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన డిసెంబర్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో కంపెనీ మంచి లాభాలను నమోదు చేసింది. ఏకీకృత నికర లాభంలో 160 శాతం పెరిగి రూ.110 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.42 కోట్లుగా ఉంది. కంపెనీ తన ఫలితాల వివరాలను ప్రకటించడంతో స్పైస్‌జెట్ కంపెనీ షేర్లు 10శాతానికిపైగా లాభపడ్డాయి. ఈ క్రమంలో స్టాక్ 11.72 శాతం మేర పుంజుకొని రూ.39.55 వద్ద ట్రేడవుతోంది. కార్యకలాపాల ద్వారా



కంపెనీఆదాయం రూ.2,316.8కోట్లకు చేరుకుంది. కంపెనీ రెండవ త్రైమాసికంలో రూ.1,954 కోట్ల ఆదాయంపై రూ.833 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. తాము నిర్దేశించుకున్న కార్యాచరణ లక్ష్యాలను అధిగమించామని స్పైస్‌జెట్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. సాటిలేని పనితీరుతో 2022లో ప్రతి ఒక్క నెలలో అత్యధిక లోడ్ ఫ్యాక్టరీతో కొనసాగినట్లు ఆయన వెల్లడించారు. ప్యాసింజర్, కార్గో వ్యాపారాల్లో బలమైన పనితీరు కారణంగా లాభాలను నమోదు చేయగలిగినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## అదానీ సంక్షోభంతో ఎల్ఐసికి నష్టాలు

**ముంబై, ఫిబ్రవరి 24:** అదానీ గ్రూపు సంక్షోభం కారణంగా ఆ కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) పెట్టుబడిగా పెట్టిన ప్రజా ధనం విలువ కోల్పోయింది. దాని ఇన్వెస్ట్‌మెంట్ నెగిటివ్‌గా మారింది. పోర్టుల దగ్గర నుంచి పవర్ వరకు ఆ గ్రూపులో ఇప్పటి వరకు రూ.30,127 కోట్లను ఎల్ఐసి ఇన్వెస్ట్ చేసింది. అయితే దాని విలువ రూ.30 వేల కోట్లకు పడిపోయింది. గతేడాది డిసెంబరు నాటికి ఈ పెట్టుబడి విలువ రూ.62,550 కోట్లు ఉండగా, హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం జనవరి 27 నాటికి రూ.56,142 కోట్లకు పడిపోయింది. అప్పటి నుంచి ఏకధాటిగా పడుతూనే ఉంది. మార్కెట్లో లిస్ట్ కాబడిన 10 అదానీ గ్రూపు సంస్థలు 50 శాతాన్ని మించి నష్టాలు మూటగట్టుకున్నాయి. వికీపీడియా ఆర్టికల్స్‌ని తారుమారు చేశారన్న వార్త రావడంతో మరో రూ.50 వేల కోట్లు కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే ఆ సంస్థలు రూ.11 లక్షల కోట్లకుపైగా నష్టపోగా, పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతోంది. ఎల్ఐసితో పాటు భారతీయ బ్యాంకులు, ఆస్ట్రేలియన్ రిటైర్‌మెంట్ ఫండ్స్‌కు సంబంధించిన ఎక్స్‌పోజర్ ఇప్పుడు మరింత ఆందోళన కలిగిస్తోంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణలను ఎదుర్కోవడానికి అదానీ గ్రూప్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా మార్కెట్ ఫాల్ మీద ఎటువంటి ప్రభావం చూపలేకపోతున్నాయి. ఆయా కంపెనీల రుణ వ్యవహారాలపై సెబి కూడా దర్యాప్తు జరుపుతోంది. ప్రపంచ ధనవంతుల జాబితాలో టాప్ 3 స్థానం నుంచి గౌతమ్ అదానీ 29కి పడిపోయారు. ఈ భారీ కుదుపు కారణంగా ప్రపంచంలోని మొదటి 5 స్థానాల్లో ఉండాల్సిన భారతీయ సూచీలు కూడా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి.





## 300 మంది 'శాప్‌ల్యాబ్స్' ఉద్యోగుల కోత

**బెంగళూరు, ఫిబ్రవరి 24:** శాప్ ల్యాబ్స్ భారతదేశ కేంద్రాలలో పని చేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులను తొలగించింది. గ్లోబల్ డెలివరీ సెంటర్ మూసివేయడం వల్ల ఈ తొలగింపు జరిగిందని సంస్థ తెలిపింది. ఇందులో ఎక్కువ మంది బెంగళూరు, గురుగావ్ కార్యాలయాల్లో పనిచేసేవారు ఉండడం విశేషం. నివేదికల ప్రకారం, కంపెనీ తొలగించిన ఉద్యోగులలో దాదాపు 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల అనుభవం ఉన్నవారు కూడా ఉన్నారు. రిట్రెంచ్‌మెంట్ తర్వాత వీరందరికి కంపెనీ మంచి ప్యాకేజీ, ఇతర ప్రయోజనాలను అందిస్తూ మార్గం చూపుతుంది. ఉద్యోగుల తొలగింపు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన వ్యూహాత్మకపరివర్తన, ఇది ప్రస్తుతం తొలగింపుకి గురైన ఉద్యోగులపైన తీవ్రప్రభావం చూపుతుంది. కొత్త ఉద్యోగుల నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి కంపెనీ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని కొంతమంది చెబుతున్నారు. గతనెలలో శాప్‌ల్యాబ్స్ యొక్క మాతృసంస్థ సాప్ ప్రపంచవ్యాప్తంగా దాని కోర్ బిజినెస్‌పై దృష్టిపెట్టడానికి తొలగింపులను ప్రకటించింది. దీనివల్ల 3వేల మంది ఉద్యోగులను తొలగించింది. డిసెంబరు 2022తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో కంపెనీ తొలగింపులు ప్రకటించింది.





## స్టాక్ సూచీలకు వారం మొత్తం నష్టాలే..

వాణిజ్యం

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరో రోజూ నష్టాలను చవిచూశాయి. శుక్రవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్ల అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ చివరికి 141.87 పాయింట్లు క్షీణించి 59,463.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.45 పాయింట్లు క్షీణించి 17,465.80 పాయింట్ల వద్ద స్థిర పడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. ఎంఅండ్ఎం, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాకోటెక్ డెవలపర్స్ ఇంట్రాడేలో రూ.711 వద్ద యేడాది కనిష్టానికిచేరింది. చివరికి 10.59 శాతం నష్టపోయి రూ.720.50 వద్ద నిలిచింది. డెలివరీలో టైగర్ గ్లోబల్ తన వాటాను 2.55 శాతానికి తగ్గించుకుంది. డెలివరీ షేరు శుక్రవారం ఒక శాతం పుంజుకొని రూ.349.15 వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్‌లో పతనం శుక్రవారం కూడా కొనసాగింది. అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు అత్యధికంగా 5.11 శాతం క్షీణించింది.






## బోయింగ్ డ్రీమ్ లైనర్ల తయారీకి బ్రేక్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** బోయింగ్ సంస్థ 787 డ్రీమ్ లైనర్ విమానాల తయారీని తాత్కాలికంగా నిలిపివేసింది. కీలక పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు అదనపు పరీక్షలు నిర్వహించనుంది. ఈ విషయాన్ని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) వెల్లడించింది. ఎఫ్ఎఎ ఆ పరికరాల పనితీరుతో సంతృప్తి చెందేవరకు డ్రీమ్ లైనర్ల సరఫరాలు జరగవు. ఇటీవల సరఫరా చేసిన విమానాలకు అవసరమైన మార్పులు చేయడం కోసం ఎఫ్ఎఎ బోయింగ్‌తో కలిసి పనిచేస్తోంది అని ఏజెన్సీ వెల్లడించింది. దీనిపై బోయింగ్ కూడా స్పందించింది. మా సరఫరాదారులు పంపిణీ చేసిన బల్క్ హెడ్ సామర్థ్యం విశ్లేషణలో తప్పు జరిగినట్లు గుర్తించాం. దీంతో సరఫరాలను నిలిపివేశాం. అవసరమైన విశ్లేషణలు, డాక్యుమెంటేషన్ పూర్తి చేసిన తర్వాత వీటిని పునరుద్ధరిస్తాం. ప్రస్తుతం సర్వీసులో ఉన్న విమానాల భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదు. కాకపోతే త్వరలో పూర్తి చేయాల్సిన డెలివరీలు ప్రభావితం అవుతాయి. ఈ యేడాది మా సరఫరా లక్ష్యాల్లో ఎటువంటి మార్పులు చేయడం లేదు అని ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది దాదాపు 80 విమానాలను సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రతినెలా ఐదు 787 విమానాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది.



## ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు: గూగుల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** టెక్ దిగ్గజం గూగుల్ పలు ఆఫీసులను మూసేస్తోంది. అమెరికాలోని పలు చోట్ల ఉన్న కంపెనీకార్యాలయాలను మూసేసి, ఉద్యోగులను మరోచోట సర్దుబాటుచేస్తోంది. ఇప్పటికే ఉన్న ఆఫీసులలో డెస్క్ స్పేస్ సర్దుబాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్, కాలిఫోర్నియా తదితర నగరాల్లోని కంపెనీ ఉద్యోగులకు అంతర్గత మెమో జారీచేసినట్లు సమాచారం. ఈ మేరకు సిఎన్‌బిసి ఓ నివేదిక వెల్లడించింది. రోజూ ఆఫీసుకు వచ్చి పనిచేసే ఉద్యోగులు ఇకపై తమ డెస్క్ స్పేస్‌ను మరో ఉద్యోగితో పంచుకోవాలని గూగుల్ సూచించింది. ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు సర్దుకోవాలని ఆదేశించింది. కంపెనీ అనవసరమని భావిస్తున్న పలు ఆఫీసులను మూసేసి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను మరోచోట సర్దుబాటు చేస్తోంది. ఇందుకోసం ఆయా ఉద్యోగులు మెమో జారీచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అద్దె భవనాలలో నడుస్తున్న గూగుల్ కార్యాలయాల్లో కొన్నింటిని ఖాళీ చేయనున్నట్లు గూగుల్ వర్గాలు తెలిపాయి.



## ఒలెక్ట్రా గ్రీన్ టెక్ షేరు రయ్..రయ్..

**ముంబై, ఫిబ్రవరి 24:** యేడాదిలోనే హైడ్రోజన్ బస్సు వాణిజ్యపరంగా ప్రారభించబడుతుందనే వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ ఇచ్చాయి. భవిష్యత్తులో ప్రజా రవాణాకు సమర్థవంతమైన పరిష్కారంగా హైడ్రోజన్ ఆధారిత వాహనాలు వస్తున్నందున కంపెనీ భాగస్వామ్యం వార్తలతో స్టాక్ దాదాపు 18.36 శాతం మేర పెరిగాయి. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.476.15 వద్ద మార్కెట్లో ట్రేడవుతోంది. కేవలం శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.74 వరకు లాభపడింది. కార్బన్ రహిత ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు కోసం కంపెనీ చేస్తున్న ప్రయత్నం భారతదేశ పర్యావరణ లక్ష్యాలకు దోహద పడుతోంది. సాంప్రదాయ ప్రజా రవాణాకు హైడ్రోజన్ బస్సు పూర్తిగా కార్బన్ రహిత ప్రత్యామ్నాయం అని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.